www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 225 శనివారం, ఏప్రిల్ 26, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## అమరావతికి రండి..
## మోడీకి చంద్రబాబు ఆహ్వానం..



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకు నే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటు ందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అన్నారు. శుక్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖు స్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖు స్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నా రు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటు-ను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ- ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు- కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.

# పాక్ పౌరుల జాబితా పంపండి

☛రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం


☛అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శు క్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో

## పాక్ హ్యాకర్ల పన్నాగం

### - ఆర్మీ కాలేజీ వెబ్‌సైట్ హ్యాక్




**న్యూఢిల్లీ,ఏప్రిల్25:**పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే ప్రయత్నంలో భారత ప్రభు త్వం కీలక నిర్ణయా...

వివరాలు 2లో


# శాంతిభద్రతలపై రాజీలేదు

### - డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**కాకినాడ,ఏప్రిల్ 25:** శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా.. పార్టీతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. కూటి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అలాగే సంక్షేమ కార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబు సారథ్యం లో పిఠాపురం నియోజ కవర్గం అభివృద్ధి పథంలో ముందుకువెళ్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వ నాయకుల మంతా

వివరాలు 2లో



## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

☛ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం☛శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

**శ్రీనగర్, ఏప్రిల్ 25:** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవా దాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్

వివరాలు 2లో

# నేటి పాదయాత్ర.. విజయయాత్ర కానుంది



**సిద్దిపేట అర్బన్:** నాడు లంకలో రావణుని అరా చకాలు అరికట్టడానికి రామదండు కదిలితే ..నేడు తెలంగాణలో రేవంత్ సర్కారు అరాచ కాలను ఎదిరించడానికి గులాబీ దండు కదిలిం దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్‌ఎ తన్నీరు హరీశ్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని రంగదాంపల్లి అమరవీరుల స్తూపం నుండి వరంగల్ సభకు వెయ్యి మంది విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర కార్యక్రమానికి బయలుదేరే ముందు అమరవీరులకు నివాళు లర్పించి జెండా ఊపి పాదయాత్రను ఆయన ప్రారంభించారు. అంతకుముందు కాశ్మీర్ పెహల్గంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిం చారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు అభినాభావ సంబంధం ఉందన్నారు. 2001లో బిఆర్ఎస్ ప్రారంభమైన తెలంగాణ ఉద్యమానికి కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్దిపేట ప్రాంతం తెలంగాణకు పేగు బంధంగా

వివరాలు 2లో


●నాడు రామదండు.. నేడు గులాబీ దండు ●రేవంత్ సర్కార్ అరాచకాలను ఎదిరించడానికి గులాబీ దండు కదిలింది

●కాంగ్రెస్ మోసపూరిత, అబద్ధపు హామీలను పాదయాత్రలో ప్రజలకు వివరించాలి ●పదేళ్ల మా పాలనలో అభివృద్ధి, సంక్షేమం దేశానికే ఆదర్శం

●బిఆర్ఎస్ పార్టీ రథోత్సవం కోసం సిద్దిపేట నుండి 1500 మంది పాదయాత్ర

●తెలంగాణ ఉద్యమానికి, సిద్దిపేటకు అభినావభావ సంబంధం ●ఈ పాదయాత్ర కాంగ్రెస్‌కు చెంపపెట్టు కావాలి ●మాజీ మంత్రి, ఎంఎల్‌ఎ తన్నీరు హరీశ్‌రావు

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత



**బెంగళూరు,ఏప్రిల్ 25:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూ రులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదా బాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు.

వివరాలు 2లో



## ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

### - ర్యాలీలో పాల్గొన్న సిఎం తదితరులు

**హైదరాబాద్,ఏప్రిల్25** :పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకో వాలని భారత్ ముక్తకంఠంతో నినది స్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పాక్ పై దౌత్యపరమైన దాడికి తెరలేపింది. దేశం మొత్తం పాక్ కు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది. ముష్కరుల దాడిలో మరణించిన

వివరాలు 2లో



## పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలి

### - ప్రకటన విడుదల చేసిన డిజిపి

వివరాలు 2లో

## శాంతిభద్రతలపై రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయంతో.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయ డానికి పని చేస్తున్నామన్నారు. పిఠాపురంలో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, మహిళలకు కుట్టు-మిషన్లు పంపిణీ చేశారు. పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రికి పునాదిరాయి వేశారు. పవన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలో పిఠాపురం అభివృద్ధికి రూ.100 కోట్లు-మంజూరు చేశామన్నారు. 30 పడకల ఆస్పత్రిని 100 పడకలకు పెంచుతున్నట్లు- చెప్పారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

## పాక్ హ్యాకర్ల పన్నాగం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటోంది. పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. సింధు జలాల సరఫరాను కూడా నిలిపివేసింది. భారత్ తీసుకునే నిర్ణయాలతో పాకిస్తాన్ అతలాకుతలం అవుతోంది. అయితే ఇంత జరుగుతున్నా పాకిస్తాన్‌కు మాత్రం బుద్ధిరావటం లేదు. పాడు పనులు చేస్తూనే ఉంది. పాకిస్తాన్‌కు చెందిన కొందరు హ్యాకర్లు .. ఆర్మీకి చెందిన కాలేజీ వెబ్ సైట్‌ను హ్యాక్ చేశారు. ఆర్మీ వర్గాల సమాచారం ప్రకారం.. ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ-కి చెందిన ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వెబ్ సైట్‌ను పాకిస్తాన్‌కు చెందినట్లు-గా భావిస్తున్న కొందరు హ్యాకర్లు హ్యాక్ చేశారు. అంతేకాదు.. ' యూ ఆర్ హ్యాక్డ్ ' అంటూ వెబ్ సైట్ హోం పేజీలో ఓ మెసేజ్‌ను కూడా వదిలారు. అందులో 'టీ-మ్ ఇంసేన్ పాక్' అని ఉంది. ఆర్మీ వర్గాలు అప్రమ త్తం అయ్యాయి. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీ-ం సాయం తీసుకుంటామని స్పష్టం చేశాయి. గతంలోనూ టీ-మ్ ఇంసేన్ పాక్ గ్రూపు సైబర్ దాడులకు పాల్పడినట్లు- తెలు స్తోంది. భారత ప్రభుత్వ, ఇతర వెబ్ సైట్లను హ్యాక్ చేయడానికి ఈ గ్రూపు ప్రయత్నించింది. 2023 జీ20 సమ్మిట్ సమయం లోనూ ప్రభుత్వ వెబ్ సైట్‌ను టార్గెట్ చేసినట్లు- తెలుస్తోంది. తరచుగా సైబర్ దాడులకు పాల్పడుతూ విఫలం అవుతూ వస్తోంది.

## సెలవులతో యాదగిరిగుట్టలో పెరిగిన రద్దీ

**యాదగిరిగుట్ట,ఏప్రిల్25:** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం లో భక్తుల రద్దీ బాగా పెరిగింది. సెలవుల కారణంగా భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు. దీంతోఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వేసవి సెలవుల దృష్ట్యా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శ నానికి భక్తులు క్యూలైన్లలో బారులుతీరారు. ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండకింద విష్ణు పుష్కరిణి, కారు పార్కింగ్, బస్టాండ్ ప్రాంతాల్లో భక్తుల సందడి నెలకొంది. మరోవైపు జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ముందస్తుగా దేవస్థానం తమ భద్రతా బలగాలను అప్రమత్తం చేసినట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.

## కస్తూరి రంగన్ సేవలు నిరుపమానం

### - నివాళి అర్పించిన సింఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్25:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ చైర్మన్, పద్మ విభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ మృతి పట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. భారతీయ అంతరిక్ష పరిశోధనా రంగంలో కస్తూరి రంగన్ విశేష సేవలు అందించారని ఆయన గుర్తు చేసుకున్నారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో చైర్మన్‌గా, ముఖ్యంగా పిఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ ప్రయోగాల్లో ఆయన పోషించిన పాత్ర దేశం మరిచిపోదని సిఎం పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, జేఎన్యూ వైస్ ఛాన్స్‌లర్‌గా, కేంద్ర ప్రభుత్వ అంతరిక్ష విభాగం కార్యదర్శిగా, ప్రణాళికా సంఘం సభ్యుడిగా అనేక పదవుల్లో విశేష సేవలు అందించిన డాక్టర్ కస్తూరి రంగన్ మృతి దేశానికి లోటని, ఒక గొప్ప ఖగోళ శాస్త్రవేత్తను దేశం కోల్పోయిందని సిఎం రేవంత్ పేర్కొన్నారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని సిఎం రేవంత్ ప్రార్థించారు. వారి కుటు-ంబ సభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతిని తెలియజేశారు.

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం

## పాక్ పౌరుల జాబితా పంపండి

(మొదటి పేజీ తరువాయి)

నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారీ కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శు క్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకు లను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఎంపి ఒవైసీ, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పర్యాటకులపై దాడి చేసి చంపడం తీవ్రమైన ఘటన.. అందరం ఒక్క-టై తీవ్రవాదంపై పోరాడాలి.. భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మద్దతు ఇవ్వాల్సిన సమయం ఇది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలి.. పార్టీలకు అతీతంగా పని చేయాలి.. తీవ్రవాదాన్ని అంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## పాక్ పౌరులు తోణం దేశం విడిచి వెళ్లాలి

### ● ప్రకటన విడుదల చేసిన డిజిపి



**హైదరాబాద్,ఏప్రిల్25:** తెలంగాణలో వీసాలతో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని, లేకుంటే చటంటప్రకారం చర్యలు తప్పవని డిజిపి హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ..తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## మంత్రి పొంగులేటి పిఎల పేరుతో వసూళ్లు

### ● ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,ఏప్రిల్25:** ఈజీమనీకి అలవాటు పడి సైబర్ మోసాలకు పాల్పడే వారు కొందరైతే.. మరికొందరేమో పొలిటికల్ లీడర్స్ ను అడ్డం పెట్టుకుని సంపాదించాలని చూస్తుంటారు. తప్పు చేస్తే ఎప్పటి-కై-నా దొరకాల్సిందే కదా.. ఇదే రీతిలో ఇద్దరు వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డీ పర్సనల్ అసిస్టెంట్స్ మంటూ అమాయకులను మోసం చేస్తున్నారు. చివరికి వీరి బాగోతం బట్టబయలు కావడంతో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను



మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( 34), మచ్చ సురేష్ ( 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పీఏలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుంచి తన పీఏలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 /040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా

## నేటి పాదయాత్ర.. విజయయాత్ర కానుంది

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. ఈ పాదయాత్ర రానున్న రోజుల్లో పార్టీ అధికారంలో రావడానికి విజయ యాత్రగా కాబోతుందని జోస్యం చెప్పారు. 14 ఏళ్ల ఉద్యమం, 10 ఏళ్ల ప్రభుత్వం ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం ఏ పాత్ర అయినా బిఆర్ఎస్ తెలంగాణ పక్షమే నన్నారు. పదేండ్ల తమ పాలనలో అభివృద్ధి, సంక్షేమాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో, తలసరి ఆదాయంలో, జిఎస్‌డిపిలో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపామని అన్నారు. డాక్టర్ల తయారీలో కూడా తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రారంభించిన పథకాలు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిచెప్పిన మోసపూరిత మాటలు, అబద్ధపు హామీలు ప్రజలకు అర్థమవుతున్నాయని అన్నారు. ఓడినా, గెలిచినా ప్రజల పక్షాన, ప్రజల మధ్యలో ఉండి కొట్లాడే పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనన్నారు. ఈ పాదయాత్ర కాంగ్రెస్‌ఉ చెంపపెట్టు కావాలన్నారు. మూడు రోజులపాటు 70 కిలోమీటర్లు పాదయాత్ర చేసి గులాబీ దండు రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి కదిలిందని అన్నారు. ఈ పాదయాత్ర విజయవంతం చేయడానికి అందరూ క్రమశిక్షణతో ట్రాఫిక్ ఇబ్బందులు జరగకుండా నడవాలని, ఎవరికి చిన్న ప్రమాదం కానీ గాయం కానీ జరిగితే తన గుండె బాధపడుతుంది కాబట్టి అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలని కోరుతున్నానని అన్నారు. పాదయాత్రలో ప్రజలకు కాంగ్రెస్ అరాచకాలను వివరించాలని అన్నారు. గ్రామాల వారీగా, మండలాల వారీగా, పట్నాల వారీగా టీములు క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. అన్ని వసతులను ఏర్పాటు చేపి కంటికి రెప్పలా చూసుకునేందుకు పార్టీ సీనియర్ నాయకులు పర్యవేక్షిస్తునే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు, పూజల వేంకటేశ్వర్లు, కొండం సంపత్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, వంగ తిరుమల్ రెడ్డి, మేర్గు మహేష్, రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జువ్వన కనకరాజు, గ్యాధరి రవి, నాగుల ప్రశాంత్, సద్ది నాగరాజు రెడ్డి, బర్ల మల్లికార్జున్, పాల సాయిరాం, గోవిందారం రవి, మరుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై క్యాబినెట్‌లో చర్చిస్తాం: ఉత్తమ్




**హైదరాబాద్, ఏప్రిల్25:** ఎన్‌డీఎస్ఏ నిపుణుల కమిటీ అందజేసిన నివేదికపై మంత్రివర్గంలో చర్చిస్తామని సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. శు క్రవారం ప్రకటన విడుదల చేశారు. నివేదికపై సమగ్రమైన అధ్యయనం చేస్తామని వెల్లడించారు. క్యాబినెట్‌లో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని వివరించారు. అదేవిధంగా ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలకు బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, ఏ ఒకరినీ ఉపేక్షించేది లేదని తెలిపారు.

## వడదెబ్బతో రైతు మృతి

### ● పెద్దపల్లి జిల్లా నర్సింహులపల్లిలో విషాదం

**ధర్మారం, ఏప్రిల్ 25:** కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబెట్టిన అనంతరం ఇంటికి వెళ్తుండగా వడదెబ్బతో ఓ రైతు మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింహులపల్లిలో జరిగింది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు



కుమ్మరికుంట రాజయ్య (69) గ్రామ శివారులో కొనుగోలు కేంద్రంలో పోసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టేందుకు శుక్రవారం మధ్యాహ్నం సైకిల్‌పై వెళ్లాడు. వడ్లను నేర్పిన అనంతరం ఎండలో ఇంటికి తిరుగు వ యం న వ ం య్యా డ ం . మార్గంమధ్యలోనే రాజయ్య తీవ్ర అస్వస్థతకు గురై పడిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స కోసం పెద్దపల్లిలోని ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు రాజయ్య అప్పటికే మృతిచెందినట్టు తెలిపారు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శీలం లక్ష్మణ్ వివరించారు.

# ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది..

**తరుగు పేరుతో రైతును మోసం చేస్తే కఠిన చర్యలు.**
**రేగొండ మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**



**రేగొండ,ఏప్రిల్25(పీపుల్స్ న్యూస్):**యాసంగి ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోళ్లు చేస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం రేగొండ మండలంలోని జూబ్లీనగర్, జగ్గయ్యపేట, రేగొండ, దమ్మన్నపేట, రూపిరెడ్డి పల్లి, దామరాంచ పల్లి, గ్రామాల్లో సహకార వ్యవసాయం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం కొలిచే యంత్రాలు, కాంటాలు, టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగులు, ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వరికోతలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులు పండించి ధాన్యం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నే రైతులు విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోస పోవద్దని రైతులకు సూచించారు. ఎండిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలన్నారు. అదే విధంగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం ఎప్పటికప్పుడు గోదాములకు తరలించేందుకు సరిపడా లారీలను అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు చేసిన వెంటనే అధికారులు ట్యాబ్ లో ఎంట్రీ చేస్తే రెండు నుంచి మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు అందరూ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో ఎంపీడీవో ఎం వెంకటేశ్వర్ రావు, ఏవోలు పెద్ది వాసుదేవ రెడ్డి,సారయ్య వివిధ శాఖ అధికారులతో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య, జిల్లా మార్కెట్ కమిటీ అధ్యక్షులు గుటోజు కిష్టయ్య,పి ఏ సి ఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, సొసైటీ సీఈఓ కోదూరు జగన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పుల్లూరి బాబురావు, మండల మహిళా అధ్యక్షురాలు బూర్గుల ప్రమదాదేవి, మండల యూత్ అధ్యక్షులు కోయిల క్రాంతి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్రావు, పున్నం రవి, బండారి దేవేందర్, బోయిని వినోద్, పోనగంటి వీరబ్రహ్మం, మేకల బిక్షపతి, పత్తి ప్రభాకర్,తోట రఘు, బొట్ల సుదర్శన్, మాజీ సర్పంచ్లు పాత పెల్లి సంతోష్ ,అమ్మల రాజయ్య, బొజ్జం రవి, క్యాతం సదయ్య, ముదుతనపెల్లి శంకర్,ఐలి చంద్రమౌళి గౌడ్, మాజీ ఎంపీటీసీలు పట్టేం శంకర్, దుగ్యాల రాజేశ్వరరావు, ఐలి శ్రీధర్ గౌడ్, చిగురుమామిడి కుమారస్వామి, నడిపెల్లి వెంకట్రావు,బోల్లపల్లి చంద్రమౌళి గౌడ్ ,చుక్క జనార్దన్ గౌడ్ ,మహిళా సమైక్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామ పంచాయతీ ఎన్నిక హర్షనీయం..

**రంగయ్యపల్లి కార్యదర్శి జీవితను సన్మానించిన ఎమ్మెల్యే గండ్ర.**



**రేగొండ,ఏప్రిల్ 25(పీపుల్స్ న్యూస్):**గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధిలో కార్యదర్శుల కృషి ఎంతో కీలకమని అందువల్లే ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నుకోబడు తున్నాయని అందులో రంగయ్య పల్లె గ్రామం ఉత్తమ గ్రామ పంచాయతీ గా ఎన్నిక కావడం హర్షనీయమనీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం రేగొండ మండలం లో పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర, రంగయ్య పల్లి గ్రామంలోని హనుమాన్ విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నరు. ఈ సందర్భంగా ఆలయం ప్రక్కనే గ్రామ పంచాయతీ భవనం ఉండటం అక్కడే పంచాయతీ కార్యదర్శి ఉండటం చూసి ఆమె నీ పిలిచి రంగయ్య పల్లి గ్రామం దేశ ములో ఉత్తమ పంచాయతీగా ఎన్నిక అయ్యింది కదా అని అడిగారు. వెంటనే నాయకులతో శాలువా తెప్పించి పంచాయతీ కార్యదర్శి జీవిత నీ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.,గ్రామ పంచాయతీ కార్యదర్శిల కృషి మరువ లేనిదని ప్రతి కార్యదర్శి తమ సొంత గ్రామంగా భావించి అభివృద్ధి లో పోటీ పడి పనులు చేయాలన్నారు. భూపాలపల్లి జిల్లా కు ఉత్తమ జిల్లా అవార్డు తీసుకురావాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు,రేగొండ మండల మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి రవి,భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య, పిఎసిఎస్ చైర్మన్ రేగొండ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బొజ్జం రవి,నూనె మురళీధర్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ గుర్రాల వెంకటరెడ్డి ,గౌరవ అధ్యక్షులు బండి నిరంజన్ గౌడ్,గుర్రాల శ్రీనివాసరెడ్డి,బండి శ్రీనివాస్ గౌడ్,గంధం శ్రీనివాస్,నూనె రాజ్ కుమార్,బండి శోభన్ బాబు,కాంతాల ఆగ రెడ్డి,బలుగూరు లక్ష్మీ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరలో శాశ్వత పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం

**భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడతాం**
**మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ సురేష్**
**ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలసి మేడారం లో విస్తృత పర్యటన**





**ములుగు ప్రతినిధి ఏప్రిల్25( పీపుల్స్ న్యూస్ ) :** మేడారం వచ్చే మేడారం మహా జాతరలో శాశ్వత పనుల నిర్మాణానికి ప్రణాళిక లు సిద్ధం చేస్తున్నట్లు మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ కే సురేష్ అన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశానుసారం ఆయన శుక్రవారం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి మేడారం పరిసర ప్రాంతాలైన చింతల్ క్రాస్ రోడ్డు, కాల్వపల్లి క్రాస్ రోడ్డు, కన్నెపల్లి, చిలుకల గుట్ట, బ్రిడ్జి సమీపంలో, ఆర్టీసీ ఏరియా, శివరాంసాగర్ ప్రాంతాల్లో పర్యటించి శాశ్వత పనుల నిర్మాణానికి ప్రణాళిక లు సిద్ధం చేశారు. శాశ్వత పనుల నిర్మాణం కోసం గుర్తించిన సదరు ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యార్థం వాటర్ ట్యాంకుల నిర్మాణంతోపాటు భక్తుల సౌకర్యార్థం మూత్రశాలలు, మరుగుదొడ్లను నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు.అట్టి ప్రణాళి కలను త్వరలోనే ప్రభుత్వానికి నివేదించినట్లు ఆయన పేర్కొన్నా రు.మేడారం మహా జాతర కు వచ్చే భక్తులకు జాతరలో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివ రించారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా వచ్చే మేడారం మహా జాతరకు జాతర పరిసర ప్రాంతాల్లో సకల సౌకర్యాలను కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ సురేష్ వెంట ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ మల్లేష్, ఈఈ లు మాణిక్యరావు, రామాం జనేయులు, సుభాష్, డి ఈ లు సునీత, సతీష్, జీవన్ ప్రకాష్, శ్రీనివాస్, మధుకర్, ఏఈ లు నవీన్, ఇక్రమ్, ఉన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన చలో వరంగల్ పాదయాత్ర..

**ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి. పాదయాత్ర ప్రారంభించిన ములుగు మాజీ జెడ్పీ చైర్మన్ ప్రస్తుత నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి...**
**జనం గుండె ల చప్పుడుగా సభ వేదికను విజయవంతం చేయాలని పిలుపు..**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 25 (పీపుల్స్ న్యూస్) :** మండల కేంద్రంలోని హనుమాన్ గుడి ముందు నుండి చలో వరంగల్ . బీ ఆర్ ఎస్ . పార్టీ (25వ. )రజతోత్సవ సభకు పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించిన నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి.అనంతరం వారు మాట్లాడుతూ చరిత్రలో నిలిచేలా రజతోత్సవ సభను గ్రామ గ్రామాన పండగ వాతావరణం .ఇప్పటికే సిద్ధమవుతున్న పల్లెలు పట్టణాలు. దేశంలోనే అతిపెద్ద సభగా రికార్డు సృష్టించే అవకాశం ఉందని ఈ సభను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.27వ తేదీ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి. లో నిర్వహించే రజతోత్సవ సభకు సుమారు 1300 ఎకరాల సువిశాలమైన ప్రదేశంలో భారీ ఎత్తున ఏర్పాట్లు కొనసాగుతున్నాయని అన్నారు. సమైక్య రాష్ట్రంలో పాలకులంతా ఏ పార్టీ అయినా తెలంగాణను అన్ని రంగాల్లో అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేక తనకున్న అన్ని పదవులకు రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2021 ఏర్పాటు చేసిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ ఆ పార్టీ ఆధ్వర్యంలో 14 సంవత్స రాల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 10 సంవత్సరాల తెలంగాణ సుభిక్షం పాలన చేసిన నాయకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో చలో వరంగల్. ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ వరంగల్ జరిగే 25వ సంవత్సరాల రజతోత్సవ సభను విజయవంతం చేయుటకు వెంకటాపూర్ మండల నాయకులు పాదయాత్ర ప్రారంభించడం శుభ పరిణామం అని అన్నారు రజితోత్సవ సభను విజయవంతం చేయుటకు సబ్బండవర్గాలు ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ మాజీ జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్ మాజీ మండల అధ్యక్షుడు అర్జున నాయక్ పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్ మండల కార్మిక శాఖఅధ్యక్షులు మహేందర్ మైనార్టీ అధ్యక్షులు అస్లాం మాజీ కోఆప్షన్ సభ్యులు జహీర్ పట్టణ అధ్యక్షులు నర్రా భద్రయ్య లక్ష్మీదేవి పేట మాజీ సర్పంచ్ గట్టుకుమార్ మాజీ ఎంపిటిసిలు సర్పంచులు ప్రజాప్రతి నిధులు అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు పార్టీ కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు ప్రముఖులు పాల్గొన్నారు.

# నాంచారమ్మ దేవతను అధిక సంఖ్యలో వచ్చి భక్తులు మొక్కులు చెల్లించుకోవాలి

**నాంచారమ్మ జాతర పనులను ప్రారంభించిన ములుగు జిల్లా ఆదివాసి తెలంగాణ ఎరుకల సంఘం**



**వెంకటాపూర్ ,ఏప్రిల్ 25 (పీపుల్స్ న్యూస్):** నాంచారమ్మ దేవతను అధిక సంఖ్యలో వచ్చి భక్తులు మొక్కులు చెల్లించుకోవాలని ములుగు జిల్లా ఆదివాసి తెలంగాణ ఎరుకల సంఘం నాయకులు పిలుపునిచ్చారు.శుక్రవారం వెంకటాపూర్ మండలం లోని రామంజపురం గ్రామ సమీపంలో గల నాంచారమ్మ ఆలయ ప్రాంగణంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ఆదేశాల మేరకు నాంచారమ్మ జాతర జరుపుటకుఏర్పాట్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షులు కేతిరి బిక్షపతి మాట్లాడారు.ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపురంలో 812 సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు నిర్మించిన ఎరుకల నాంచారమ్మ దేవాలయ నిర్మాణం ,జాతర 12 మే 2025 వైశాఖ శుద్ధ పౌర్ణమి సోమవారం రోజున నాంచారమ్మ జాతర రంగ రంగ వైభవంగా డప్పు సప్పులతో తాళ మేలాలతో బోనాలతో శివసత్తులతో ఊరేగింపుగా అమ్మ వారి జాతర జరపబడును అని అన్నారు. నాంచారమ్మ జాతరకు ఆదివాసి ఎరుకల కులస్తులు నాంచారమ్మ భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ, తెలంగాణ ఆదివాసి ఎరుకల యువజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చారు.ఈ జాతర కి రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ , ఐటీడీఏ పివో లను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ భాస్కర్ ,మేడ బంగారయ్య, సాళ్ళ బాబు, ప్రధాన కార్యదర్శి పల్లకొండ ఎల్లస్వామి, కోశాధికారి పాలకుర్తి సురేష్, సహాయ కార్యదర్శులు దేవర్ల పరమేష్, కేతిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చలో ఎల్కతుర్తి రజితఉత్సవ సభకు వారిగా తరలిపోదాం..

**భూపాలపల్లి నియోజకవర్గం సత్తా చాటాలి..**
**రేగొండ టౌన్ అధ్యక్షులు కోలపాక బిక్షపతి..**






**రేగొండ,ఏప్రిల్ 25(పీపుల్స్ న్యూస్):** రేపు 27న ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ రజితోత్సవ మహాసభకు భారీగా తరలి పోదాం.. భూపాలపల్లి నియోజకవర్గం సత్తా చాటుదాం అంటూ రేగొండ టౌన్ అధ్యక్షులు కోలపాక బిక్షపతి ఆధ్వర్యంలో భారీ కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు.రేగొండ మండల కేంద్రంలో శుక్రవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి,భూపాల్ పల్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు రేగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కొలెపాక బిక్షపతి ఆధ్వర్యంలో కార్యకర్తల సలహా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షులు మాట్లాడుతూ ఈనెల 27న బిఆర్ఎస్ తలపెట్టిన రజితోత్సవ భారీ సభ గురించి రేగొండ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రజల తరలింపు కోసం చేపట్టవలసిన జాగ్రత్తలపై దిశ నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో బిక్షపతి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక కార్యక్రమాల గురించి ప్రజలకు కార్యకర్తలకు వివరిస్తూ ఎలుకతుర్తి లో జరిగే కెసిఆర్ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని కోరడం వంటి కార్యక్రమాలు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలను చైతన్యవంతులను చేసి సభకు అధిక సంఖ్యలో తరలించేలా మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రచారాలు కొనసాగించాలని టౌన్ అధ్యక్షులు బిక్షపతి కోరారు. కార్యక్రమం లో పాల్గొన్న పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి మాట్లాడు తూ. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతుబంధు రైతు రుణమాఫీ ఇవ్వకుండా రైతులు నష్టపోయే కార్యక్రమాన్ని చేపడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఏలూకాతుర్తి జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి, గోగుల చంద్రశేఖర్ రెడ్డి,మేకల రమణారెడ్డి,మేకల శంకర్,మేకల రాజు, మాజీ ఉపసర్పంచి దుంపేటి పోషకాలు, రైతు అధ్యక్షులు ఏనుగు లింగ రెడ్డి, రొంటాల ప్రశాంత్,కల్లెం రవి, గూటం బుచ్చిరెడ్డి,చల్లా అశోక్ రెడ్డి, దొడ్ల రాజిరెడ్డి, బండ బుచ్చిరెడ్డి, రొంటాల వెంకటస్వామి,కోలేపాక అంజిత డార్విన్,మైసస్ సృజన్,మైస రాజశేఖర్, మైస వీర్రాజు మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు..

# నెహ్రూ తప్పిదమే కాశ్మీర్‌కు శాపంగా మారిందా..చరిత్ర ఏం చెబుతోంది..?

కాశ్మీర్.. ప్రపంచంలోనే అత్యంత సుందరమైన ప్రదేశాల్లో కచ్చితంగా ఈ ప్రాంతానికి స్థానం ఉంటుంది.ఈ ప్రాంతం చూసేందుకు ఎంత ఆహ్లాదక రంగా ఉంటుందో అక్కడి ప్రజలు కూడా అంతే భయంతో కాలాన్ని వెల్లదీస్తుంటారు. ఎందుకంటే అక్కడ ఉగ్రవాదం కోరలు చాచి ఉంది. ఎటు నుంచి ఎవరు వచ్చి తుపాకులు గురి పెడతారో తెలియని పరిస్థితి. ఎక్కడి నుంచి తూటా గుండెల్లోకి దూసుకెళుతుందో చెప్పలేని పరిస్థితి. ఈ ఉగ్రవాదం ఇప్పటిది కాదు.. కొన్ని దశాబ్దాల కాలం నుంచే కొనసాగు తోంది. ఇది ఎక్కువగా పాక్ ఆక్రమిత భారత్ పీఓకేలో కనిపిస్తుంది. అక్కడి నుంచే ఉగ్రవాదులు భారత్ భూభాగంలోకి అడుగుపెట్టి రక్తపాతాన్ని సృష్టిస్తున్నారు. కేంద్రంలో ఎన్డీయే సర్కార్ వచ్చిన తర్వాత ఉగ్రదాడులు ఒక్కింత తగ్గాయనే చెప్పాలి. అసలు ఈ ఉగ్రవాదం ఎప్పుడు ప్రారంభమైంది.. ప్రత్యేకించి జమ్మూ కాశ్మీర్‌లోనే ఎందుకు పేట్రేగిపోతోం ది..?పచ్చటి మైదానంలో రక్తపాతం 2025 ఏప్రిల్ 22.. మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయం. పహల్గాంలోని బైసరన్ ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణం. ఎటు చూసిన పచ్చదనం. పర్యాటకులతో కిటకిటలాడుతోంది. సూర్యుడు ఆ పచ్చదనాన్ని చెట్ల మధ్యలో నుంచి మెలమెల్లగా ముద్దాడుతున్నట్లుగా ఉంది.గుర్రాలపై సరదా ట్రిప్స్ వేస్తూ చిన్నారుల ఆటపాటలు,పెద్దవారు ముచ్చట్లతో మునిగి తేలిపోయారు, అక్కడ పారుతున్న సెలయేర్లలో పిల్లలు రాళ్లు విసురుతూ అల్లరి చేస్తూ ఆనందంగా గడుపుతున్న ఆ సమయంలో ఒక్కసారిగా హాహాకారాలు మొదలయ్యాయి.తుపాకుల శబ్ధాలు వినిపించాయి.ఏమైందో తెలుసుకునే లోపే తమ వారిలో తూటాలు దిగాయి. అప్పటి వరకు పచ్చదనంతో కళకళలాడిన ఆ ప్రాంతం ఒక్కసారిగా రక్తసిక్తమైంది.కట్ చేస్తే ముస్లిమే తరులే టార్గెట్‌గా ఉగ్రవాదులు రెచ్చిపోయారు.26 మందిని పొట్టనబెటు ్టుకున్నారు.పర్యాటక ప్రాంతంలో భద్రతాదళాలు ఏమయ్యాయి.. ఉగ్రవాదు లు అంత ఈజీగా అక్కడికి తుపాకులతో ఎలా చేరుకోగలిగారు.. అనేది చాలామందిని తొలుస్తున్న ప్రశ్న. ఇక పహల్గాంలాంటి ఘటనలు కొన్ని దశాబ్దాల నుంచే జరుగుతున్నాయి. దీనంతటికి కారణం ఎవరు..? 1947లో ఏం జరిగిందో తెలుసుకోవాలి ఇక ఈ ఉగ్రవాద ఘటనలు గురించి తెలుసుకోవాలంటే మనం ముందుగా 1947 నుంచి ప్రారంభిం చాలి. భారత దేశానికి బ్రిటీషు వారు స్వాతంత్ర్యం ప్రకటించాక, ఇంకా మూడు రాజరికపు రాష్ట్రాలు లేదా ప్రాంతాలు భారత్‌లో విలీనం కాలేదు. ఆ ప్రాంతాలకు మరో పాలనా వ్యవస్థ ఉండేది. ఒకటి జమ్మూ కాశ్మీర్, రెండవది గుజరాత్‌లోని జునాగఢ్ మూడవది హైదరాబాద్ రాష్ట్రం. దేశ విభజన తర్వాత తాము ఏ దేశంలో విలీనం అయ్యేది లేదని తాము స్వతంత్ర్య దేశాలుగానే మిగిలిపోతామని ప్రకటించాయి. ఇందుకు అప్పటి హోంశాఖ మంత్రి సర్దార్ పటేల్ మాత్రం ఒప్పుకోలేదు. ఏది ఏమైన ప్పటికీ భారత్‌లో విలీనం చేయాల్సిందే అని కరాకండిగా చెప్పేశారు. శ్రీనగర్ పై పాక్ మద్దతు గిరిజన దళాలు దాడి నాడు జమ్మూ కాశ్మీర్‌కు మహారాజగా ఉన్న రాజా హరిసింగ్ పాకిస్తాన్ నుంచి ఒక సంక్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొన్నారు. 1947 అక్టోబర్ 22వ తేదీన పాకిస్తాన్ మద్దతు ఇచ్చిన అక్కడి గిరిజన దళాలు కాశ్మీర్ పై విరుచుకుపడ్డాయి. ఆ సమయంలో మహారాజా హరిసింగ్‌కు ఏం చేయాలో పాలుపోలేదు.అతని వద్ద సైనిక బలం లేదు. అప్పటికే పాక్ కొంత వరకు భూభాగం తన అధీనంలోకి తెచ్చుకుంది. దీంతో భారత్ సహాయాన్ని అర్థించారు. భారత్ సహాయం చేసింది అనంతరం రాజా హరిసింగ్ జమ్మూ కాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసేందుకు ఒప్పుకుంటూ 1947 అక్టోబర్ 26వ తేదీన డాక్యుమెంట్లపై సంతకం చేశారు. అలా జమ్మూ కాశ్మీర్ భారత్‌లో విలీనమైంది. పేరుకు కాశ్మీర్ భారత్‌లో విలీనమైంది కానీ.. ఆ ప్రాంతం అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక సమస్యాత్మక ప్రాంతంగానే చరిత్రలో నిలిచిపోయింది.నెహ్రూ తప్పు చేశారా..?నాడు దేశ విభజన సమయంలో ఎవరు ఏ దేశం వైపు వెళ్తారో నిర్ణయించుకునేందుకు స్వేచ్ఛ కల్పించారు. అయితే ఇది ప్రజలు నిర్ణయించలేదు. నాటి పాలకులు డిసైడ్ అయ్యారు. పాకిస్తాన్‌కు వెళ్లాలనుకునేవాళ్లు పాకిస్తాన్‌కు ఓటు వేశారు.. భారత్‌లో ఉండాలనుకునేవాళ్లు భారత్‌లో ఉండిపోయారు. ఇక్కడే అప్పటి దేశ తొలి ప్రధాని నెహ్రూ తప్పు చేసినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

## పోరాడి ఓడిన హైదరాబాద్ బీజేపీ..




**హైదరాబాద్:** హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో బీజేపీ పోరాడి ఓడింది. అదే సమయంలో చాలా వ్యూహా త్మకంగా అడుగులు వేసి.. ముందు నుంచి చాలా భరోసాతో ఉన్న ఎంఐఎం.. సునాయాసంగా విజయం దక్కించుకుంది. అయితే.. బీజేపీకి అనుకూలంగా మొత్తం 28 ఓట్లు పడాల్సి ఉండగా.. కేవలం 25 మాత్రమే పడ్డాయి. అయితే.. వీరిలోనూ.. ముగ్గురు సొంత పార్టీ నాయకుడికి ఓటేయలేదని తెలుస్తోంది.గత బుధవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా.. 112 మంది ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 31 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు.. ఇతర ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. వీరిలోనూ ఒక్క బీజేపీకి చెందిన వారే ఆరుగురు ఉన్నారు. మిగిలిన 22 మంది బీజేపీ కార్పొరేటర్లతో కలుపుకుంటే.. ఆ పార్టీ తరఫున ఎమ్మెల్సీగా బరిలో నిలిచిన గౌతం రావుకు 28 ఓట్లు గ్యారెంటీగా వచ్చి తీరాలి.కానీ.. శుక్రవారం ఉదయం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో గౌతం రావుకు కేవలం 25 ఓట్లు మాత్రమే పడ్డాయి. అంటే.. మరో మూడు ఓట్లు పడలేదు. వీరిలో రాజాసింగ్ ఓటేయలేదని భావిస్తున్నారు. ఇక, మరో ఇద్దరు ఎవరు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇక, ఫలితాల ప్రకారం చూసుకుంటే.. ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ కు మొత్తం 112 ఓట్లలో 63 ఓట్లు ఆయన సొంతమయ్యాయి.అయితే.. బీఆర్ ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు ఏడుగురు కూడా పోలింగ్‌కు దూరంగా ఉన్నారు. మిగిలిన వారిలో కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా.. కొందరు పోలింగ్‌కు హాజరు కాలేదు. ఈ పరిణామాలతో ఓటింగ్ శాతం తగ్గినా.. బీజేపీకి పడాల్సిన ఓట్లు కూడా.. పడకపోగా.. 3 ఓట్లు తగ్గడం.. కమలం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

## పాకిస్థాన్‌కు చెప్పలేక.. భారత్ కు నీతులా




**పాకిస్థాన్:** ఐక్యరాజ్యసమితి(యూఎన్) వ్యవహారంపై ప్రపంచ దేశాలు.. ముఖ్యంగా ఉగ్రవాద వ్యతిరేక దేశాలు మండి పడుతున్నాయి. అప్పుడు ఉక్రెయిన్ రష్యా విషయంలోనూ ఇలానే చేశారు అంటూ.. యూఎన్‌పై నిప్పులు చెరిగారు. 26 మంది ప్రాణాలను బలిగొన్న పహిల్గామ్ ఉగ్రదాడి ఘటనపై పాకిస్థాన్‌ను హెచ్చరించాల్సిందిపోయి.. భారత్‌కు నీతులు చెప్పడం ఏంటని నిలదీస్తున్నారు. ఈ వ్యవహారంపై ఐక్యరాజ్యసమి తి ఏమైనా చేయాలని అనుకుంటే.. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక చేయాలని సూచించారు.తాజాగా జరిగిన ఉగ్రదాడిపై యూఎన్ ప్రధాన కార్యదర్శి గుట్రెరస్ స్పందించారు. భారత్.. పాకిస్థాన్‌పై యుద్ధానికి సన్నద్ధమవుతున్న వస్తున్నవార్తలు విచారకరమని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో భారత్ సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. పాకిస్థాన్‌పై యుద్ధం చేయడం వల్ల ఏమీ ఒరగదని.. ఇరు దేశాలూ కలిసి కూర్చుని శాంతి చర్చలు చేయాలని ఆయన సూచించారు. దీనికి ఐక్యరాజ్యసమితి కూడా.. సహకరిస్తుందన్నారు.అయితే.. ఈ వ్యాఖ్యలపైనే భారత్‌కు మిత్రదేశాలుగా ఉన్న అమెరికా సహా.. పలు దేశాలు.. స్పందించాయి. ఐక్యరాజ్యసమితి ధ్రుతరాష్ట్ర పాత్ర పోషిస్తోందని(బ్లైండ్ రోల్) వ్యాఖ్యానించాయి. ఏదైనా చేయాలని అనుకుంటే.. నిజాయితీగా చేయాలని.. పాకిస్థాన్‌ను వెనుకేసుకు వస్తున్నట్టుగా వ్యాఖ్యానించడం సరికాదని.. స్విట్జర్లాండ్ పేర్కొంది. దాదాపు అమెరికా కూడా.. ఇదే వ్యాఖ్య చేసింది.

## భారత్-పాక్ యుద్ధ భయం 7.5 లక్షల కోట్లు ఆవిరి



**పాకిస్థాన్:** భారత స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. శుక్రవారం ఉదయం ట్రేడింగ్ ప్రారంభం నుంచి కూడా.. మార్కెట్ పతనం దిశగా దూసుకుపోయింది. దీనికి ప్రధాన కారణం.. భారత్-పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం వచ్చే అవకాశం ఉందన్న భయమేనని తెలుస్తోంది. మార్కెట్ వర్గాలు కూడా.. ఇదే విషయాన్ని చెబుతున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి.. యుద్ధానికి దారితీసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పహిల్గామ్ లో ఉగ్రవాదుల దాడి అనంతరం.. పాకిస్థాన్ విషయంలో భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది.ఈ క్రమంలోనే కీలకమైన సింధు నది జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. ఇది పాకిస్థాన్‌కు ప్రాణాధారమైన ప్రాజెక్టు కావడంతో ఆదేశం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అదేవిధంగా వీసాల రద్దు.. పాకిస్థాన్ పౌరులను తక్షణమే భారత్ నుంచి పంపేయడం వంటివి కూడా.. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచా యి. ఈ నేపథ్యానికి తోడు.. బోర్డర్‌లో పాకిస్థాన్ దళాలు.. భారత సైనికులపై కాల్పులు జరిపాయి. ఈ నేపథ్యంలో మార్కెట్లు కుదేలయ్యాయని విశ్లేషకులు చెబుతున్నారు.శుక్రవారంఉదయం ట్రేడింగ్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 950 పాయింట్లు, నిఫ్టీ 24 వేల పాయింట్ల మేరకు నష్టపోయాయి. ఉదయం 11 గంటల వరకు ఈ తిరోగమనం కొనసాగుతూనే ఉంది. దీంతో ఇన్వెస్టర్ల సంపద 7.5 లక్షల కోట్ల రూపాయలు ఆవి రైనట్టు మార్కెట్ వర్గాలు తెలిపాయి. అదే విధంగా కీలక బ్యాంకు లు ఎస్ బీఐ, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ షేర్లు కూడా.. నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఫలితం పెట్టుబడులు పెట్టేవారు.. లేక.. వచ్చిందే చాలన్నట్టుగా.. లాభాలు తీసేసుకోవడంతోనే ఈపరిస్థితి వచ్చినట్టు మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. మరో నాలుగు రోజుల వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంటుందని తెలిపారు.

## హైదరాబాద్‌లో నక్కిన 200 మందికిపైగా పాకిస్థాన్ పౌరులు..



**హైదరాబాద్ :** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ పై భారత ప్రభుత్వం వేట మొదలైంది. ఇప్పటికే పాకిస్థాన్ పౌరులకు సార్క్ వీసాలను రద్దుచేసింది కేంద్ర ప్రభుత్వం. పాకిస్థాన్ పౌరులంతా తక్షణమే దేశం వీడిచి వెళ్లాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు అమిత్ షా కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు తాత్కాలిక వీసాలతో భారత్‌లోకి వచ్చిన వారి వివరాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం పంపింది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరానికి 208 మంది పాక్ పౌరులు తాత్కాలిక వీసాపై వచ్చినట్టు తేలింది. వారి వివరాలపై ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ ఆరా తీస్తోంది. వీలైనంత త్వరగా వారిని గుర్తించి పాకిస్థాన్ కు పంపించాలని ఏర్పాట్లు ముమ్మరం చేస్తోంది.మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు చేసింది. సెలవులపై వెళ్లిన జవాన్లు వెంటనే రిపోర్ట్ చేయాలని ఆదేశాలు కూడా జారీ చేసింది. ఈ మేరకు జమ్మూకాశ్మీర్ పరిస్థితులపై అన్ని సైనిక విభాగాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు అధికారులు.

## దంచికొడుతున్న ఎండలు తెలంగాణలో



**హైదరాబాద్ :** ఎండలు దంచికొడుతున్నాయి. వడగాల్పులు, ఉక్కపోతకు రాష్ట్రంలోని ప్రజలు అల్లాడు తున్నారు. ఎండల బీభత్సానికి ప్రజలు బయ టకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దక్షిణ తెలం గాణతో పోల్చుకుంటే ఉత్తర తెలంగాణలో ఎం డలు తీవ్రంగా ఉన్నాయి. ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో వడగాల్పులు వీచే ప్రమాదం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. దీంతో ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు అధికారులు.మరోవైపు రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలోని 7 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు అధికారులు. ఈ మేరకు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమరం భీమ్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాలలో 44 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, ఉందని సమాచారం.

## ‘కల్మా అంటే ఏమిటో తెలియదన్నాం అంతే నాన్నను కాల్చేశాడు’





**కేరళ :** పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అమాయకులైన టూరిస్టులు 26మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో తన తండ్రిని కోల్పోయిన కేరళకు చెందిన ఆర్తీ మీనన్ ఆ భయానక క్షణాలను గుర్తు చేసుకుంటూ, "మేము చుట్టూ ఉన్నవాళ్లంతా పరుగులు తీస్తుండడం చూశాం. అక్కడంతా గందరగోళంగా ఉంది" అని చెప్పింది. "ఒక వ్యక్తి మా దగ్గరకు వచ్చి ‘కల్మా’ అన్నాడు. దాని అర్థం మాకు తెలియదని చెప్పగానే ఆ వ్యక్తి మా నాన్నను కాల్చేశాడు" అని ఆమె తెలిపింది.పహల్గామ్ ఉగ్రదాడి ఎంత భయంకరంగా జరిగిందో కళ్లారా చూసిన ఒక కేరళ మహిళ ఆ దుర్ఘటనను వివరించింది. తుపాకీ పేలిన శబ్దం వినిపించగానే అందరూ పరుగులు తీశారని.. అక్కడ అప్పటి ఎంతో ప్రశాంతంగా ఉన్న వాతావరణం గందరగోళంగా మారిందని ఆమె చెప్పింది. ఇంతలో ఒక ఉగ్రవాది వారి దగ్గరకు వచ్చి ‘కల్మా’ (ముస్లింల పవిత్ర వచనం) చెప్పమని అడిగాడు. దాని అర్థం వారికి తెలియకపోవడంతో, ఆ ఉగ్రవాది వారి కళ్లముందే ఆమె తండ్రిని కాల్చి చంపేశాడు.ఆ యువతి ఇంకా మాట్లాడుతూ.. "ఒక తుపాకీ శబ్దం వినిపించగానే అది ఏమిటని మా నాన్నను అడిగాను. ఆయనకు కూడా నాకు తెలియదు అన్నారు. తర్వాత మరిన్ని కాల్పుల శబ్దాలు వినిపించడంతో మేం పరిగెత్తడం మొదలుపెట్టాం. చుట్టూ ఉన్నవాళ్లంతా పరుగులు తీస్తుండడం చూశాం. అక్కడంతా గందరగోళంగా ఉంది. అప్పుడు సడన్‌గా ఒక తుపాకీ పట్టుకున్న వ్యక్తి మా వైపు రావడం నేను చూశాను. మా పక్కన రెండు మూడు గుంపుల వాళ్లు ఉన్నారు. ఆ వ్యక్తి వాళ్లను ఏదో అడుగుతున్నాడు. తర్వాత వాళ్లపై కాల్పులు జరుపుతున్నాడు. అది చూసి నేను భయపడిపోయాను. మా నాన్నతో ఆ వ్యక్తి మన వైపు వస్తున్నాడని అన్నాను. మా నాన్న మాత్రం ప్రశాంతంగా ‘చూద్దాం ఏం జరుగుతుందో’ అన్నారు. ఆ వ్యక్తి మా దగ్గరకు వచ్చి ‘కల్మా’ అన్నాడు. దాని అర్థం మాకు తెలియదని చెప్పగానే ఆ వ్యక్తి మా నాన్నను కాల్చేశాడు... కాశ్మీర్ ప్రజలు చాలా మంచివాళ్లు. సెంట్రల్ గవర్నమెంట్, జమ్మూ కాశ్మీర్ గవర్నమెంట్ కూడా మాకు చాలా సహాయం చేశారు" అని కన్నీటి పర్యంతం అయింది.ఈ దాడిలో కేవలం ఆమె తండ్రి మాత్రమే కాదు, పెళ్లయిన కొద్ది రోజులకే తన భార్యతో కలిసి కాశ్మీర్‌కు వెళ్లిన 26 ఏళ్ల నేవీ అధికారి కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో కేరళ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, స్థానిక ప్రజలు కూడా ఉన్నారు. అమాయక టూరిస్టులపై జరిగిన ఈ దారుణమైన కలిగించింది.

## జగన్ పై ఎంపీ కేశినేని చిన్ని సంచలన ఆరోపణలు



**అమరావతి:** గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు గత ముఖ్యమంత్రి జగన్ కుట్ర చేస్తున్నారని విజయవాడ తెదేపా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సంచలన ఆరోపణలు చేశారు.తనపై వస్తున్న ఆరోపణలకు క్లారిటీ ఇచ్చారు. కేశినేని చిన్ని సోదరుడు, మాజీ ఎంపీ కేశినేని నాని మాత్రం అనూహ్యంగా ప్రస్తుత తెదేపా ప్రభుత్వం తీసుకున్న ఓ భూ కేటాయింపుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, దాని వెనుక తన సోదరుడు, ఎంపీ చిన్ని హస్తం ఉందని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో తీవ్ర కలకలం రేపుతోంది.- జగన్‌పై ఎంపీ కేశినేని చిన్ని ఆరోపణలు:వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై ప్రజల దృష్టి మళ్లించేందుకే జగన్ విదేశీ కంపెనీలు, ప్రవాసాంధ్రులపై అసత్య ప్రచారం చేయిస్తున్నారని ఎంపీ కేశినేని చిన్ని మండిపడ్డారు. పెట్టుబడులు పెట్టే ప్రవాసాంధ్రులకు తెదేపా అండగా ఉంటుందని, వారు నిర్భయంగా పెట్టుబడులు పెట్టవచ్చని భరోసా ఇచ్చారు. వారిపై నిరాధార ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రాజధాని అమరావతికి నిధులు రాకుండా జగన్ బ్యాచ్ ప్రయత్నిస్తోందని, రాష్ట్రానికి, నిరుద్యోగ యువతకు నష్టం చేసే పనులను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.- ఇటీవల కేశినేని నాని సంచలన ఆరోపణలువిజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని గత ఎన్నికలకు ముందు తెదేపాకు దూరమై వైసీపీలో చేరి, విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి తన సోదరుడు చిన్ని చేతిలో ఓటమి పాలయ్యారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ, ఇటీవల సీఎం చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, తెదేపా రీఎంట్రీపై ఊహాగానాలకు తావిచ్చారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు సొంత తమ్ముడిపైనే, అది కూడా అధికార తెదేపా హయాంలో జరిగిన ఒక కేటాయింపుపై ఆరోపణలు చేయడం సంచలనం రేపింది.- వైజాగ్ భూ కేటాయింపుపై నాని అభ్యంతరం.. చిన్ని హస్తం ఉందని ఆరోపణ:రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న సంస్థలకు ప్రభుత్వం భూములు కేటాయిస్తున్న ప్రక్రియపై స్పందించిన కేశినేని నాని, టాటా కన్సల్టెన్సీ సర్వీస్ భూమి కేటాయించడాన్ని స్వాగతించారు. ఇది వేలాది ఉద్యోగాల కల్పనకు దోహదపడుతుందని, రాష్ట్ర అభివృద్ధికి అవసరమని ప్రశంసించారు. చంద్రబాబు దార్శనికతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. అయితే, విశాఖపట్నంలో ఉర్సా క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు 60 ఎకరాల భూమిని కేటాయించడంపై మాత్రం మాజీ ఎంపీ నాని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విశాఖ ఐటీ పార్కులో 3.5 ఎకరాలు, కాపులుప్పాడలో 56.36 ఎకరాలు కేటాయించారని పేర్కొంటూ, ఈ వ్యవహారం వెనుక అక్రమాలు ఉన్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఉర్సా క్లస్టర్ సంస్థ ఏర్పాటు అయిన కొన్ని వారాలకే భారీగా భూమి కేటాయించడం, ఆ సంస్థకు ఎలాంటి అనుభవం లేకపోవడం, భారీ ప్రాజెక్టులు అమలు చేయడానికి తగిన నేపథ్యం లేకపోవడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ఐటీ సంస్థ భూ కేటాయింపుల వెనుక తన సోదరుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి ప్రయోజనం ఉందని నాని సంచలన ఆరోపణ చేశారు. ఉర్సా క్లస్టర్ సంస్థ డైరెక్టర్లలో ఒకరైన అబ్బూరి సతీష్ ఎంపీ చిన్నికి అత్యంత సన్నిహితుడని, కాలేజీలో కలిసి చదువుకున్నారని నాని తెలిపారు.గతంలో 21 సెంచరీ ఇన్వెస్ట్ మెంట్ మరియు ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థలో వీరిద్దరూ భాగస్వాములుగా ఉండేవారని, ఆ సంస్థ ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసగించిందని ఆరోపణ లున్నాయని గుర్తు చేశారు.ఉర్సా క్లస్టర్‌కు భూముల కేటాయింపు వెనుక కేశినేని చిన్ని హస్తం ఉందని, ఎంపీగా, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తన పలుకుబడిని ఉపయోగించి ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని నాని ఆరోపించారు. విజయవాడలోనూ ఎన్నో అక్రమాలతో చిన్నికి సంబంధా లున్నాయని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు నేరుగా లేఖ రాసినట్లు, తన ఫేస్బుక్ అధికారిక అకౌంట్లో ఈ సమాచారాన్ని పోస్ట్ చేసినట్లు తెలిపారు.మొత్తంగా, ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు, అందులో ఒకరు ప్రస్తుత తెదేపా ఎంపీగా గత ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుండగా, మరొకరు మాజీ ఎంపీగా ఉంటూ ప్రస్తుత ప్రభుత్వ కేటాయింపులపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, సొంత తమ్ముడి హస్తం ఉందని ఆరోపిస్తూ ఏకంగా పార్టీ అధినేత, సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేయడం తెలుగుదేశం పార్టీలో, రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పుడీ వ్యవహారంలోకి జగన్ ను లాగి టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని మరో సంచలనానికి తెరతీశారు.

## బైసరన్ లోయ తెరిచారని మాకు తెలీదు అఖిలపక్ష భేటీలో కేంద్రం



**పాకిస్థాన్:** పహల్గామ్‌లో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి తర్వాత ప్రతిపక్షాలు కొన్ని అనుమానాలను వ్యక్తం చేస్తున్నాయి. భద్రతా బలగాల వైఫల్యం కూడా ఈ దారుణానికి కారణం కావచ్చని అంటున్నాయి. ఇదే విషయాన్న అఖిలపక్ష సమావేశంలో కూడా లేవనెత్తాయి. దీనికి కేంద్రం స్పందిస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పినట్లు సమాచారం. ఆ దాడి జరిగిన బైసరన్ లోయకు టూరిస్టులను అనుమతిస్తున్న విషయం అక్కడి అధికారులు భద్రతా సిబ్బందికి చెప్పలేదని ప్రభుత్వం వెల్లడించినట్లు తెలుస్తోంది. కొన్ని ఇంగ్లీష్ మీడియా కథనాలు ఈ విషయాన్ని పేర్కొన్నాయి.పహల్గామ్ ఉగ్రదాడి గురించి ఢిల్లీలో గురువారం అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ ఘటన వెనుక భద్రతా లోపం ఉందని.. దాడి జరిగిన వెంటనే ప్రభుత్వం సరిగా స్పందించలేదని ప్రతిపక్షాలు విమర్శించాయి. దాడి జరిగినప్పుడు భద్రతా బలగాలు, సీఆర్పీఎఫ్ ఎక్కడ ఉన్నాయని చాలా మంది నేతలు ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వం తరఫున ఒక కేంద్ర మంత్రి సమాధానం ఇస్తూ.. సాధారణంగా జూన్ నుంచి మొదలయ్యే అమర్‌నాథ్ యాత్ర వరకు ఆ లోయ దగ్గరకు టూరిస్టులు వెళ్లకుండా ఆంక్షలు ఉంటాయి. కానీ ఈసారి భద్రతా ఏజెన్సీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే స్థానిక అధికారులు బైసరన్‌కు టూరిస్టులను అనుమతించారు. అంతేకాకుండా ఎత్తులో ఉండే ఆ ప్రాంతానికి చేరుకోవాలంటే 45 నిమిషాలు నడుచుకుంటూ వెళ్లాలి. అత్యవసర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో దానిపై ఎలాంటి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ కూడా లేదు అని వివరించినట్లు తెలుస్తోంది.ప్రభుత్వం చెప్పిన దానికి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం. వేల మంది టూరిస్టులు అక్కడికి వెళ్తుంటే ప్రభుత్వానికి తెలియక పోవడమేంటని ఆయన ప్రశ్నించారట. పహల్గామ్‌కు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండే ఈ బైసరన్ లోయను ‘మినీ స్విట్జర్లాండ్’ అని పిలుస్తారు. వేసవిలో చాలా మంది టూరిస్టులు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడి అందమైన పచ్చిక బయళ్లు, దట్టమైన చెట్లు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.

## పహల్గామ్ దాడి సూత్రధారిని హతమార్చిన ఇండియన్ ఆర్మీ



**బందిపొరా జిల్లా:** ఇటీవల పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి నేపథ్యంలో భారత భద్రతా బలగాలకు భారీ విజయం లభించింది. జమ్మూ కాశ్మీర్లోని బందిపొరా జిల్లాలో శుక్రవారం జరిగిన ఎదురుకాల్పుల్లో లష్కరే తోయిబా టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. పహల్గామ్ దాడి వెనుక కీలక సూత్రధారిగా భావిస్తున్న లల్లీ హతంతో ఉగ్రవాదులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది.బందిపొరాలోని అల్తాఫ్ లల్లీ స్థావరం గురించి నిర్దిష్ట సమాచారం అందిన వెంటనే, భారత సైన్యం, జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో అల్తాఫ్ లల్లీ హతమయ్యాడు. ఈ ఆపరేషన్లో ఒక ఉగ్రవాది గాయపడినట్లు, అలాగే ఇద్దరు పోలీసు సిబ్బంది కూడా గాయపడ్డారని అధికారులు తెలిపారు. గాయపడిన పోలీసులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఏప్రిల్ 22న పహల్గామ్లో జరిగిన హేయమైన ఉగ్రదాడిలో 25 మంది పర్యాటకులు , ఒక స్థానికుడు సహా మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో పలువురు గాయపడ్డారు. ది రెసిస్టెన్స్ ఫ్రంట్ లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ ఈ దాడికి బాధ్యత వహించింది. ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ప్రకారం లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ కాశ్మీర్లో కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నాడు, ఇందులో విదేశీ ఉగ్రవాదులతో పాటు కొంతమంది స్థానిక మద్దతుదారులు కూడా ఉన్నారు. లాజిస్టికల్ సహాయం, సమాచారం , ఆశ్రయం కల్పించడంలో కొంతమంది స్థానికులు ఈ ఉగ్రవాదులకు సహకరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.పహల్గామ్ దాడి తరువాత, భారత సైన్యం కాశ్మీర్ లోయలో ఉగ్రవాదుల స్థావరాలపై అన్వేషణ , నిర్మూలన ఆపరేషన్లను తీవ్రతరం చేసింది. ఈ విస్తృత ఆపరేషన్లలో భాగంగానే ఈరోజు అల్తాఫ్ లల్లీని మట్టుబెట్టడం భద్రతా బలగాలకు లభించిన ముఖ్యమైన విజయం. ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి అమాయక పౌరుల భద్రతను కట్టుదిట్టం చేయడానికి భద్రతా బలగాలు నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాయి.

## “పందులకు, పాకిస్తానీయులకు నో ఎంట్రీ”ఇండోర్‌లో భగ్గుమన్న ఆగ్రహం




**పాకిస్తాన్:** పహల్గామ్‌లో అంతమంది అమాయకులు చనిపోవడానికి కారణమైన ఉగ్రదాడి తర్వాత దేశం మొత్తం కోపంతో ఊగిపోతుంది. ఆ టైమ్‌లో ఇండోర్‌లోని ఒక ఫుడ్ స్టాల్ ముందు పెట్టిన బోర్డు అందరి దృష్టిని ఆకర్షించింది. దాని మీద “పందులు, పాకిస్తాన్ సిటిజన్లు ఛప్పన్ దుకాన్‌లోకి రావొద్దు” అని పెద్దగా రాసి ఉంది.ఇండోర్ లోని బాగా పేరున్న ఫుడ్ స్ట్రీట్ ఛప్పన్ దుకాన్‌లో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఫోటోను పంది మొహంలా మార్చి పెట్టారు. ఆ పోస్టర్‌తో చాలామంది అక్కడికి వచ్చి సెల్ఫీలు దిగుతున్నారు. అదో పెద్ద నిరసనలా మారింది.ఆ పోస్టర్ ఎందుకు పెట్టారో ఛప్పన్ దుకాన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుంజన్ శర్మ చెబుతూ.. “వాళ్లు (పాకిస్తాన్) మనవాళ్ల విశ్వాసాన్ని టార్గెట్ చేశారు. అందుకే మేం ఇలా నిలబడి న్యాయం అడుగుతున్నాం. మోదీ గారు దీనికి గట్టిగా సమాధానం చెబుతారని ఎదురు చూస్తున్నాం.” అన్నారు.ఆ ఫుడ్ స్ట్రీట్‌లోని వ్యాపారులు, పనిచేసేవాళ్లు కూడా నల్ల బ్యాడ్జీలు కట్టుకుని దాడిలో చనిపోయినవాళ్లకు తమ సంతాపాన్ని తెలిపారు. లోకల్ లాయర్ లోకేష్ మంగల్ ప్రధాని మోదీకి ఒక లెటర్ రాశారు. పహల్గామ్ దాడితో సంబంధం ఉన్న ఏ ఉగ్రవాదినైనా చంపితే, అది సైనికుడైనా సరే, సామాన్యుడైనా సరే, కోటి రూపాయలు రివార్డు ఇస్తామంటూ ప్రకటించారు.వంద మంది ఉగ్రవాదులను చంపితే వంద కోట్లు ఇస్తానని మంగల్ తేల్చి చెప్పారు. “మేం రక్షణ కోసం టాక్స్ కడుతున్నాం కదా. ఆ డబ్బులో కొంచెం మా భద్రత కోసం ఎందుకు వాడకూడదు?” అని ఆయన అడిగారు. తన సవాలు కింద దేశం కోసం పనిచేసే ఎవరికైనా ఫ్రీగా లీగల్ హెల్ప్ కూడా ఇస్తానంటూ ఆయన ప్రామిస్ చేశారు. ఏప్రిల్ 22, 2025న పిరికిపందల్లా చేసిన ఆ ఉగ్రదాడిలో 26 మంది చనిపోయారు.

# సంక్షోభంలో కాళేశ్వరం ప్రాజెక్ట్..

**కాళేశ్వరం:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కేసీఆర్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ముఖ్య మం త్రిగా కేసీఆర్ ఈ ప్రాజెక్టును తన కలల ప్రాజె క్టుగా అభివర్ణించారు, ఇది తనను ఎల్లకాలం అధి ,కారంలో ఉంచుతుందని విశ్వసించారు. వరుసగా మూడోసారి విజయం సాధించి తెలం గాణ రైతాంగం మద్దతు తనకే ఉంటుందని ఆశించారు. అయితే, ఎన్నికలకు కొద్ది రోజుల ముందు కాళేశ్వరం ప్రాజెక్టులోని కీలక నిర్మాణాల్లో పగుళ్లు రావడం బయటపడటంతో కేసీఆర్ ఆశలు ఆడియాసలయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ ఓటమికి ఇది కూడా ఒక ప్రధాన కార ణంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

తాజాగా, కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్



ప్రొటెక్షన్ అథారిటీ సమర్పించిన నివేదిక ప్రాజెక్టు భవిష్యత్తుపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. ఈ నివేదిక ప్రకారం కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ (లక్ష్మీ), అన్నారం (సరస్వతి), సుందిళ్ల (పార్వతి) బ్యారేజీలు ప్రస్తు తం ఉపయోగించడానికి పనికిరావు. వాటిని ఉపయోగించినట్లయితే ఏ క్షణంలోనైనా కూలి పోయే ప్రమాదం ఉందని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. వీటిని యథావిధిగా వినియో గించకూడదని, రీడిజైన్ చేసి తిరిగి నిర్మించడమే సరైన మార్గమని తేల్చిచెప్పింది. ఈ ప్రాజెక్టుల నిర్మాణం , డిజైన్‌లో అనేక లోపాలు ఉన్నాయని నివేదిక హైలైట్ చేసింది. ముఖ్యంగా మేడిగ డ్డలోని బ్లాక్ 7 కు కోలుకోలేని నష్టం జరిగి ందని, దీనిని తిరిగి ఉపయోగి ంచకూడదని, సురక్షితంగా తొలగించడం లేదా స్థిరీకరించడం చేయాలని సిఫార్సు చేసింది. మూడు బ్యారేజీలలోనూ సీకెంట్ పైల్స్ కూలిపోవడంతో పాటు, బ్యారేజీల పై భాగంలో , కింది భాగంలో రంధ్రాలు ఉన్నట్లు గుర్తించారు. దాదాపు 14 నెలల పాటు లోతైన అధ్యయనం.. పరీక్షలు నిర్వహించిన తర్వాతే ఎన్డీఎస్ఏ ఈ సమగ్ర నివేదికను సమర్పించింది. బ్యారేజీల నిర్మాణం చేపట్టే ముందు చేయాల్సిన భూసార పరీక్షలు సరిగా చేయలేదని నివేదికలో పేర్కొన్నారు. అలాగే, అన్నారం, సూచిస్తోంది.

# పహల్గాం నరమేధం టాప్ 5 అప్డేట్స్

**పాకిస్తాన్ :** దేశ వ్యాప్తంగా అందరిని కదిలించిన పహల్గాం ఉగ్రకిరాతక ఘటనకు సంబంధించి.. పరిణా మాలు చాలా వేగంగా సాగుతున్నాయి. ఒకటి తర్వాత ఒకటి చొప్పున చోటు చేసుకున్న పరిణా మాల నేపథ్యంలో ఈ రోజు టాప్ 5 అప్డేట్స్ లోకి వెళితే.. గురువారం బిహార్ లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేయటం తెలి సిందే. పహల్గాం నరమేధానికి తగిన మూ ల్యం చెల్లించాల్సి ఉంటుందని.. ఈ కిరాత కంలో పాల్గొన్న ఆ ఉగ్రవాదులు భూమ్మీద ఎక్క డ దాక్కున్నా పట్టుకుంటామని..వారు కలలో కూడా ఊహించలేని శిక్షలు విధిస్తామని స్పష్టం చేయటం తెలిసిందే. వారికి అంత మొంది ంచేందుకు ఎంతవరకైనా సిద్ధమని ఆయన



పేర్కొన్నారు. 1. వాడి ఇంటిని పేల్చేశారుప్రధాని నరేంద్ర మోడీ మాటలకు తగ్గట్లే..పహల్గాం ఉగ్రదాడిలో హస్తం ఉందని భావిస్తున్న ము గ్గురు లష్కరే తోయిబా ఉగ్రవాదుల్లో ఒకరి ఇం టిని ఐఈడీతో పేల్చేసినట్లుగా ఆర్మీ వర్గాలు వెల్లడి ంచాయి. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్ర వాదుల్లో ఒకరిగా అనుమానిస్తున్న దక్షిణ కశ్మీర్ లోని త్రాల్ కు చెందిన ఆసిఫ్ ఫౌజీ అలియాస్ ఆసిఫ్ షేక్ అనే వ్యక్తి ఇంటిని ఐఈ డీతో ధ్వంసం చేశారు. 2. పిలిచి మరీ వద్దని చెప్పిన నీరజ్ చోప్రాబెంగళూరులో నిర్వహించే ఒక ఈవెంట్ కు పాక్ జావెలిన్ స్టార్ నదీమ్ కు నీరజ్ చోప్రా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం గురువారం జరిగింది. ఎప్పుడైతే పహ్లాగాం ఉగ్రఘటన చోటు చేసుకుందో.. ఆ కార్య్ర కమానికి పాక్ జావెలిన్ ఆటగాడ్ని రావొద్దని చెప్పినట్లుగా నీరజ్ చోప్రా వెల్లడించారు. ఎన్ సీ క్లాసిక్ జావెలిన్ ఈవెంట్ కు పాక్ క్రీడాకారుడ్ని వద్దని చెప్పినట్లుగా నీరజ్ చోప్రా వెల్లడించారు. ఏ సందర్భంలో అయినా తనకు దేశమే ప్రథమ ప్రాధాన్యమని నీరజ్ స్పష్టం చేశారు. 3. పాక్ మీడియా ప్రతినిధికి అమెరికా అధికార ప్రతినిధి బ్రూస్.

# రూ.లక్ష దాటిన బంగారం డిసెంబర్ నాటికి ఎంతకు పెరుగుతుందంటే



**హైదరాబాద్:** బంగారం ధరలు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం లక్ష రూపాయల దగ్గర అటుఇటు కదలాడుతోంది. ఈ పెరుగుదల చూస్తుంటే, ఈ సంవత్సరం చివరినాటికి రూ. 1.20 లక్షల నుంచి రూ. 1.25 లక్షలకు చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటూ బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. అసలు బంగారం ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? ఏయే కారణాలు బంగారం రేటును ప్రభావితం చేస్తున్నాయి? ఇలా పెరుగుతూ పోవడమే తప్ప తగ్గే అవకాశం లేదా? పూర్తి వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం.ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కొన్ని నెలల క్రితం వరకు సామాన్యులకు అందుబాటులో ఉన్న బంగారం, వెండి ఇప్పుడు మాత్రం కొనేందుకు ఆలోచించాల్సిన పరిస్థితి. పెళ్లిళ్ల సీజన్ కావడ ంతో బంగారం కొనుగోలు చేసే వారి సంఖ్య పెరుగుతోంది. అయితే.. బంగారం ధరలు మాత్రం ఏ మాత్రం తగ్గడం లేదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.బంగారం ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు:ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి పరిస్థితులు నెలకొన్నాప్పుడు చాలా మంది ఇన్వెస్టర్లు సురక్షితమైన పెట్టుబడి మార్గంగా బంగారాన్ని ఎంచుకుంటారు. దీనివల్ల డిమాండ్ పెరిగి ధర పెరుగుతుంది. అలాగే ప్రపంచంలో ఎక్కడైనా యుద్ధాలు లేదా రాజకీయ అస్థిరత్వం ఏర్పడినప్పుడు ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకోవడానికి భయపడి బంగారంలో పెట్టుబడి పెట్టడానికి మొగ్గు చూపుతారు.అలాగే డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడినప్పుడు బంగారం దిగు బడి ఖరీదుగా మారుతుంది. దీనివల్ల దేశీ యంగా బంగారం ధర పెరుగుతుంది. దాంతో పాటు ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు ప్రజలు తమ డబ్బు విలువను కాపాడుకోవడానికి బంగారం కొనుగోలు చేస్తారు. ఇది కూడా ధరల పెరుగుదలకు దారితీస్తుంది.ప్రపంచంలోని వివిధ దేశాల సెంట్రల్ బ్యాం కులు బంగారం నిల్వలను పెంచుకు ంటున్నాయి. ఇది కూడా బంగారం ధర పెరుగుదలకు ఒక కారణం. ము ఖ్యంగా భారతదేశంలో పెళ్లిళ్లు, పండుగల సమ యంలో బంగారం కొనుగోలు చేయడం ఆనవాయితీ. ఈ సమయాల్లో డిమాండ్ పెరగడం వల్ల ధరలు పెరుగుతాయి.బంగారం ధరలు తగ్గే అవకాశం ఉందా?బంగారం ధరలు ఎల్ల ప్పుడూ చెప్పడానికి లేదు.

# సింధు నదుల నీటిని ఆపడానికి భారత్‌కు ఎంత సమయం పడుతుంది

**పాకిస్తాన్ :** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, భారత్ పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పేందుకు ఐదు కీలక నిర్ణ యాలు తీసుకుంది. భద్రతా వ్యవహారాలపై క్యాబి నెట్ కమిటీ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణ యం సింధు జల ఒప్పం దాన్ని నిలిపివేయడం. పాకిస్తాన్ ఉగ్రవాదానికి మద్దతునిస్తూ ఉంటే.. ఈ ఒప్పందాన్ని అమ లు చేసేదే లేదని భారత్ తేల్చిచె ప్పింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం పాకిస్తాన్‌కు పెద్ద దెబ్బ గా చెప్పొచ్చు. పాకిస్తాన్‌లోని సింధ్, పంజాబ్ ప్రావిన్సుల్లో 90 శాతం సాగు భూమి నీటి అవసరాల కోసం సింధు జల ఒప్పందం ద్వారా లభించే నీటి మీదనే ఆధారపడి ఉంటుంది. ఒకవేళ చీనాబ్, జీలం, సింధు వంటి నదుల నీటిని భారత్ ఆపేస్తే పాకిస్తాన్‌లో తీవ్ర సంక్షోభం ఏర్పడవచ్చు. నీరు నిలిచిపోతే పాకిస్తాన్‌లోని సాగు భూములు ఎండిపోవడమే కాకుండా, తాగునీటికి కటకట ఏర్పడుతుంది. విద్యుత్



ప్రాజెక్టులు కూడా తీవ్రంగా నష్టపో తాయి. భారత్ తీసుకున్న ఈ చర్య పాకిస్తాన్‌ను ఆర్థికంగా మరింత దిగజార్చే అవకాశం ఉంది. అయితే, సింధు జల ఒప్పందాన్ని రద్దు చేయడం అంత ఈజీనా.. భారత్ ఒక్క రాత్రిలో మూడు నదుల నీటిని ఆపగలదా.. ఈ మూడు నదులు నీటిని నిలిపేందుకు భారత్ కు ఎంత సమయం పడుతుంది.. లాంటి ప్రశ్నలకు సమాధానం ఈ కథనంలో తెలుసుకుందాం. వాస్తవానికి భారత్, పాకిస్తాన్ 1960లో సింధు నదీ వ్యవస్థలోని నీటి వినియోగం మీద ఇక ఒప్పందం కుదు ర్చున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం సట్లెజ్, బియాస్, రావి నదుల నీటిని భారత్ ఉపయో గించు కోవచ్చు. అదే సమయంలో జీలం, చీనాబ్, సింధు నదుల నీటిపై పాకిస్తాన్ వాడుకుంటుంది. సింధు జల ఒప్పందంలో భారత్ పాకిస్తాన్‌తో చేసుకున్న ఒప్పందంలో మొత్తం నదీ నీటిలో కేవలం 20 శాతం మాత్రమే తన వద్ద ఉంచుకుంది. శాంతి కోసం భారత్ 80 శాతం నీటిని పాకిస్తాన్ వినియోగానికే వదిలేసింది.ంధు జల ఒప్పందాన్ని నిలిపివేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయం స్పష్టంగా జీలం, చీనాబ్, సింధు నదుల నీటిని పాకిస్తాన్ ఇకపై ఉపయోగి ంచుకోకుండా అడ్డుకోవడమే. అయి తే, ఇది అంత సులభమా అంటే ఏమాత్రం కాదు. ఈ నీటిని ఒక్క రాత్రిలో పాకిస్తాన్‌కు చేరకుండా ఆపడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రస్తుతం భారత్ వద్ద లేవు. ఒకవేళ భారత్ డ్యామ్‌లు నిర్మించడం ద్వారా లేదా నీటిని నిల్వ ప్రమాదం ఉంది.

# యూకే వీసా దరఖాస్తుల్లో భారీ తగ్గుదల విద్యార్థులపై తీవ్ర ప్రభావం

**యూకే:** యూకే వీసా దరఖాస్తుల సంఖ్యలో భారీ పతనం నమోదైంది. మార్చి 2025తో ముగిసిన సంవత్సరంలో కేవలం 772,200 దరఖాస్తులు మాత్రమే రాగా, అంతకు ముందు ఏడాది మార్చి 2024తో ముగిసిన సంవత్సరానికి 1.24 మిలియన్ల దరఖాస్తులు వచ్చాయి. ఇది 37 శాతానికి పైగా తగ్గుదల. నికర వలసలను తగ్గించడమే లక్ష్యంగా యూకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త ఇమ్మిగ్రేషన్ నిబంధనలు ఈ తగ్గుదలకు ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ భారీ తగ్గుదల నేపథ్యంలోనూ యష్ దుబాల్ వంటి నిపుణులు మాత్రం ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవడానికి మంచి సమయం అని సూచిస్తున్నారు. ముఖ్యంగా స్కిల్డ్ వర్కర్ వీసాకు దరఖాస్తు చేసుకునే వారికి ఇది అనుకూల సమయం అని, ఈ వీసా జారీపై




ఎలాంటి పరిమితి లేదని వారు పేర్కొం టున్నారు.వీసా దరఖాస్తుల్లో తగ్గుదల విద్యార్థి వీసాలపైనా స్పష్టంగా కనిపిస్తోంది. స్పాన్సర్డ్ స్టడీ వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య 417,000గా నమోదైంది, ఇది అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 11 శాతం తక్కువ. సాధారణంగా ఆగస్టు, డిసెంబర్ నెలల్లో దర ఖాస్తులు ఎక్కువగా ఉండే సీజనల్ ట్రెండ్స్ ఇంకా ఉన్నప్పటికీ, జనవరి 2024లో ప్రవేశపెట్టిన కొత్త నిబంధనలు, ముఖ్యంగా విద్యార్థుల డిపెండెంట్లను తీసుకెళ్లడాన్ని పరిమితం చేయడం, దరఖాస్తుల సంఖ్యను మరింతగా ప్రభావితం చేసింది.

అయితే అన్ని వీసా కేటగిరీలలో తగ్గుదల కనిపించలేదు. ఫిబ్రవరి 2022 , ఆగస్టు 2023 మధ్య హెల్త్ అండ్ కేర్ వర్కర్ వీసా దరఖాస్తులు విపరీతంగా పెరిగాయి. కేర్ వర్కర్లను షార్టేజ్ ఆక్యుపేషన్ లిస్ట్‌లో చేర్చడం దీనికి ప్రధాన కారణం.మొత్తం మీద చూస ంకుంటే యూకే ప్రభుత్వం తీసుకున్న కఠినమైన ఇమ్మిగ్రేషన్ చర్యల కారణంగా గతంతో పోలిస్తే వలస లేదా ఉన్నత విద్య కోసం యూకేను ఎంచుకునే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. ఇది యూకే యొక్క లేబర్ మార్కెట్ , విద్యా రంగంపై చూడాలి.

# పాక్ ఉప ప్రధాని బలుపు మాటలు

**జమ్మూకశ్మీర్:** ఒక దారుణం జరిగినప్పుడు.. అందులో తమ హస్తం లేదన్న విషయాన్ని స్పష్టం చేయాలని భావించే వేళలో ఏం చేస్తారు? ఎలా వ్యవహ రిస్తారు? లాంటి ప్రశ్నలకు సమాధానాలు అందరికి ఇట్టే అర్థమవుతాయి. పహల్గాంలో సాగిన ఉగ్రదాడి ఎంత దారుణమన్న విషయం ప్రపంచం మొత్తానికి అర్థమవుతున్న వేళ.. ఆ విషయంలో తాము ఎలా స్పందించాలన్న విషయంలో పాక్ వ్యవహరిస్తున్న తీరు చూస్తే.. భారతీయుల రక్తం మరిగేలా చేస్తుందని చెప్పాలి.పహల్గాంలో చోటు చేసుకున్న ఉగ్రదా డితో తమకు సంబంధం లేదంటూ చెబుతోంది పాకిస్థాన్. ఇలాంటి వేళలో.. గాయపడిన భారతీ యుల మనసుల్ని ఊరడించేలా వ్యవహ రించాల్సిన కనీస బాధ్యత పాకిస్థాన్ మీద ఉంటుంది. అందుకు భిన్నంగా ఆ దేశ పాలకుల తీరు ఉండటం గమనార్హం. తాజాగా పాకిస్థాన్ ఉప ప్రధాని చేసిన వ్యాఖ్యల్ని విన్నప్పుడు.. భారతీయుల రక్తం మరిగిపోయేలా ఉందని చెప్పాలి.పహల్గాం ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్



ఉందన్న అనుమానాలకు బలం చేకూరే పరిణామాలు చోటు చేసుకుం టున్నా యి. ఇదిలా ఉంటే.. తాజా పరిణామాలపై ఆ దేశ ఉప ప్రధాని ఇషాక్ దార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులు స్వాతంత్ర్య సమరయోధులంటూ పిచ్చి ప్రేలాపనులు చేయటం గమనార్హం. ఇస్లామాబాద్ లోని మీడియాతో మాట్లాడిన దార్ 'ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్ లో పహల్గాం జిల్లాలో దాడికి పాల్పడిన వారు స్వాతంత్ర్య సమరయోధులై ఉంటారు' అంటూ అనుచిత వ్యాఖ్యలు భారతీ యుల రక్తం మరిగేలా చేస్తున్నాయని చెప్పక తప్పదు. ఈ సందర్భంగా సింధూ జలాల ఒప్పం దాన్ని నిలిపివేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంపై స్పందిస్తూ.. ఈ ఏకపక్ష నిర్ణయాన్ని తాము అంగీకరించమన్న ఆయన.. చర్యకు ప్రతిచర్య తప్పదంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ తరహా పాలకులకు కచ్చితంగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అందుకు భారత్ సిద్ధం కావాల్సిన సమయం ఆసన్న మైందని చెప్పక తప్పదు.ఇదిలా ఉండగా.. పహల్గాం కిరాతక చర్య నేపథ్యంలో పాక్ తో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేస్తున్నట్లుగా భారత్ ప్రకటి ంచిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని న్యూ ఢిల్లీ పాకిస్థాన్ కు అధికారికంగా సమాచారం ఇచ్చేసింది. భారత నీటి వనరుల కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ.. పాక్ అధికారి సయిద్ అలీ ముర్తుజాకు లేఖ పంపారు. జమ్మూకశ్మీర్ ను లక్ష్యంగా చేసుకొని పాకిస్థాన్ సీమాంతర ఉగ్ర వాదాన్ని కొనసా గిస్తోంది. ఈ భద్రతాపరమైన అనిశ్చితులు తమ హక్కులను ప్రత్యక్షంగా ప్రభావితం చేసు న్నట్లుగా పేర్కొంటూ.. గతంలో చేసుకున్న ఒప్పందాన్ని తక్షణమే నిలిపేస్తు స్పష్టం చేశారు.

# ఇండియా-అమెరికా విమాన ప్రయాణం ఇక మరింత భారం..



**అమెరికా :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన హేయమైన ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థి తులు సాధారణ ప్రజల విమాన ప్రయాణాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్ తీసుకున్న దౌత్యపరమైన నిర్ణయాలకు కౌంటర్‌గా, పాకిస్తాన్ ప్రభుత్వం భారతీయ విమానయాన సంస్థలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం వల్ల పశ్చిమ దేశాలకు, ముఖ్యంగా అమె రికా, కెనడా, యూరప్ , ఇతర ప్రాం తాలకు వెళ్లే విమానాల ప్రయాణ సమయం పెరగడమే కాకుండా, టిక్కెట్ ధరలు కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.పాకిస్తాన్ గగనతలం మూసివేతతో భారతీయ విమాన సంస్థలు సుదీర్ఘ ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయా ణించాల్సి వస్తుంది. దీనివల్ల విమానాల ప్రయాణ వ్యవధి పెరుగుతుంది, అధిక ఇంధనం అవసరమవుతుంది. నిర్వహ ణపం మైన సమస్యలు తలెత్తుతాయి. ఇవన్నీ చివరికి ప్రయాణీకులపై అధిక ఛార్జీల రూపంలో భారం మోపనున్నాయి. గతంలో 2019లో బాలాకోట్ వైమానిక దాడుల తర్వాత పాకిస్తాన్ ఇదే విధంగా తన గగనతలాన్ని మూసివేసినప్పుడు, భారత విమానయాన సంస్థలు రూ. 700 కోట్ల కంటే ఎక్కువ నష్టాన్ని చవిచూశాయి.పాకిస్తాన్ తాజా నిర్ణయం ఉత్తర అమెరికా, యూకే, యూ రప్, మధ్యప్రాచ్యం, పశ్చిమ ఆసియా, మధ్య ఆసియా , కాకసస్ ప్రాంతాలకు వెళ్లే భారతీయ విమానాలపై ప్రభావం చూపుతుంది. అయితే, ఇతర దేశాలకు చెందిన విమానయాన సంస్థలు పాకిస్తాన్ గగనతలం గుండా భారత్‌కు రాక పోకలు సాగించడానికి అనుమతి ఉన్నందున, వారికి ఇది ప్రయోజనకరంగా మారనుంది. ఢిల్లీ, లక్నో, అమృత్‌సర్ వంటి ఉత్తర భారత విమానాశ్రయాల నుండి బయలుదేరే విమా నాలు గుజరాత్ లేదా మహారాష్ట్ర మీదుగా దారి మళ్లి, ఆ తర్వాత యూరప్, ఉత్తర అమెరికా లేదా పశ్చిమ ఆసియా వైపు వెళ్లాల్సి ఉంటు ంది.భారతదేశంలోని ప్రముఖ విమానయాన సంస్థలైన ఎయిర్ ఇండియా, ఇండిగో ఈ పరిస్థి తిపై తమ ప్రయాణీకులకు సమాచారం అందించాయి. పాకిస్తాన్ గగనతలం మూసివేత కారణంగా తమ విమాన సేవలకు అంత రాయం కలుగుతుందని ఎయిర్ ఇండియా తెలి పింది. ఇండిగో కూడా తమ ప్రయా ణీకు లకు ప్రత్యామ్నాయంగా రీబుకింగ్ లేదా రీఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఇండిగో ఇప్పటికే ఢిల్లీ నుండి బాకు , టిబిలిసి వెళ్లే తన సాయంత్రం విమానాల వ్యవధిని గంటన్నర వరకు పొడిగించింది, అలాగే ఢిల్లీ-అల్మాటీ విమానాన్ని రద్దు చేసింది. 2019లో పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసివేసినప్పుడు, చాలా విమానాల ప్రయాణ సమయం కనీసం 70-80 నిమిషాలు పెరిగింది. ఢిల్లీ నుండి చికాగో వెళ్లే ఎయిర్ ఇండియా విమానాలు ఇంధనం నింపుకోవడానికి యూరప్‌లో ఆగాల్సి వచ్చింది. మరోవైపు, ఢిల్లీ నుండి ఇస్తాంబుల్ వెళ్లే ఇండిగో విమానం ఇంధనం కోసం ఖతార్‌లోని దోహాలో ఆగింది. ప్రస్తుతం భారత్ , పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఈ ప్రతిష్టంభన పరిస్థితి.. భారతీయ విమాన సేవ లపై దాని ప్రభావం రాబోయే కొద్ది రోజుల్లో మరింత స్పష్టంగా తెలియనుంది. ఈ నేపథ్యంలో ప్రయాణీకులు తమ విమాన సమాచారాన్ని ఎప్పటికప్పుడు శ్రేయస్కరం.

# అండమాన్ నికోబార్ దీవుల్లో సత్తా చాటిన కూటమి..



**అండమాన్ :** అండమాన్ నికోబార్ దీవుల్లో బీజేపీ.. టీడీపీ.. జనసేన కూటమి సత్తా చాటి ంది. విజయపురం మున్సిపల్ ఛైర్ పర్సన్ గా టీడీపీకి చెందిన అభ్యర్థి తాజాగా విజయం సాధించారు. ఈ మున్సిపాలిటీకి 2022-23లో ఎన్నికలు జరిగాయి. ఆ సందర్భంగా ఏ పార్టీకి అధిక్యం లభించలేదు. దీంతో.. బీజేపీ.. టీడీపీ సభ్యులు కూటమిగా ఏర్పడి ఏడాదికి ఒకరు చొప్పున ఛైర్ పర్సన్ గా ఉండాలన్న నిర్ణయం తీసుకు న్నారు. ఈ ఒప్పందంలో భాగంగా రెండేళ్లు జరిగింది. తొలి ఏడాది బీజేపీ సభ్యుడు.. ఆ తర్వాత ఏడాది టీడీపీ సభ్యుడు ఎన్నికయ్యారు. అయితే.. మూడో ఏడాది మాత్రం అక్కడ చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ సభ్యుడు ఛైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నిర్వహించిన ఎన్నికల్లో టీడీపీ సభ్యుడు హమీద్ ఛైర్ పర్సన్ గా గెలుపొందారు. బీజేపీ.. ఇండిపెండెంట్ సభ్యుడి మద్దతుగా ఆయన విజయం సాధించారు.మొత్తం 24 ఓట్లలో హమీద్ కు 15 ఓట్లు సాధించారు. దీంతో.. కాంగ్రెస్ కు చెందిన ప్రస్తుత మున్సిపల్ ఛైర్ పర్సనర్ సుదీప్ రాయ్ శర్మ ఓటమిపాలు కాగా.. టీడీపీ సభ్యుడు ఛైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. మన మున్సిపల్ చట్టానికి.. అండమాన్ నికోబార్ లోని మున్సిపల్ చట్టానికి కాస్త తేడా ఉంది. ఇక్కడ మున్సిపల్ చట్టం ప్రకారం ఏ పార్టీకి అధిక్యం ఉన్నా లేకున్నా ప్రతి ఏడాది ఛైర్ పర్సన్ స్థానానికి ఎన్నికలు నిర్వహిస్తారు.ఈ నేపథ్యంలో ఇక్కడ ప్రతి ఏటా ఎన్నికలు అనివార్యం. టీడీపీ సభ్యుడి ఎన్నికలో కీలక పాత్ర పోషించిన వారందరికి అండమాన్.. నికోబార్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు మాణిక్యరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందిస్తూ.. ప్రజాసంక్షేమమే ఎజెండాగా టీడీపీ పని చేస్తుందని వ్యాఖ్యానించారు.

# తీవ్ర హింసాత్మకంగా మారిన వివాహం

**బహద్రాబాద్:** డైరెక్ట్ గా మేటర్ లోకి వెళ్లిపోతే హరిద్వార్ లో జరిగిన ఓ దిగ్భ్రంతికర సంఘటనలో వధూ వరుల కుటుంబాల మధ్య హింసాత్మక ఘర్షణ చెలరేగడంతో.. ఎంతో సంతోషంగా, సంబరంగా జరగాల్సిన వివాహం కాస్తా గందరగోళంగా మారింది. ఈ ఘటనలో సుమారు 20 మంది గాయపడ్డారు.. వివాహం కూడా రద్దైపోయింది.. వధువు వేదికపై ఎదురుచూస్తుంది!అవును... హరిద్వార్ లోని బహద్రాబాద్ లో సోమవారం రాత్రి హోటల్ లో ఓ వివాహం జరగనుంది. ఈ సమయంలో మొరాదాబాద్ నుంచి వరుడి వివాహ ఊరేగింపు స్థానిక హోటల్ కు చేరుకుంది. తర్వాత సాంప్రదయ రిబ్బన్ కట్ వేడుక జరుగుతుండగా.. మరోపక్క రెండు



కుటుంబాల మధ్య మాటల వాగ్వాదం ప్రారంభమైంది. దీనికి అక్కడున్నవారి నోటి దురతే కారణం అని అంటున్నారు.

ఇందులో భాగంగా... ఇరు కుటుంబాల మధ్య తొలుత వాగ్వాదం మొదలైన సమయంలో.. వరుడి తరుపు సభ్యులు కొందరు వధువు తరుపు మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని.. దీంతో పరిస్థితి మరింత దిగజా రిందని చెబుతున్నారు. దీంతో... వ్యవహారం చినికి చినికి గాలివానగా మారి భౌతిక దాడ ులు, రాళ్లు విసురుకోవడాల వరకూ వెళ్లిందని తెలుస్తోంది. ఈ సమయంలో రెండు వైపుల నుంచి సుమారు 20 మందికి పైగా అతిథులు గాయపడ్డారని అంటున్నారు. ఇందులో భాగంగా... వరుడి వైపు నుంచి 8 నుంచి 10 మంది.. వధువు వైపున వారు కనీసం 10 నుంచి 12 మంది గాయపడ్డరని.. వారికి వైద్య సహాయం అవసరమని నివేదికలు చెబుతున్నాయి. అయితే... ఈ వ్యవహారం తెలియక వధువు వేదికపైనే ఎదురుచూసిందని చెబు తున్నారు. ఈ ఘర్షణలో వివాహ కార్యక్రమానికి వేదికగా నిలిచిన చవిచూసింది.

# గులాబీ అంబాసిడర్ లతో ర్యాలీగా వరంగల్ సభకు..

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ 27వ తేదీన వరంగల్లో నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు బీఆర్ఎస్ పార్టీ హంగామా మొదలుపెట్టింది. గతంలో ఎన్నడు లేని విధంగా కనివిని ఎరుగని విధంగా సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ నిర్వహించాలని భావించిన బీఆర్ఎస్ అందుకు వరంగల్ ను వేదికగా చేసుకుంది. సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ హంగామావరంగల్ లోని ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభను నిర్వహించి, ఈ బహిరంగ సభ ద్వారా మాజీ సీఎం, గులాబీ అధినేత కెసిఆర్ మళ్లీ ప్రజాక్షేత్రంలోకి దిగడానికి రంగం సిద్ధం చేస్తుంది. బి ఆర్ ఎస్ నిర్వహించే సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు హైప్ క్రియేట్ చేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు



బీఆర్ఎస్ నేతలు. ఇప్పటికే ఎడ్లబండ్లతో ర్యాలీగా ఎల్కతుర్తి లో నిర్వహించే సభకు రావాలని ముఖ్య నేతలు గ్రామ గ్రామాన ప్రచారం చేస్తున్నారు. ఎడ్లబండ్లతో నియోజకవర్గాలలో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఇక ఇదే సమయంలో గతంలో ఎంతో ప్రత్యేకంగా నిలిచిన అంబాసిడర్ కార్లతో ర్యాలీగా బి ఆర్ ఎస్ బహిరంగ సభకు వెళ్లాలని అంబాసిడర్ కార్లను సిద్ధం చేస్తున్నారు. 100 గులాబీ అంబాసిడర్ కార్లతో భారీ ర్యాలీబీఆర్ఎస్ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సందర్భంగా రవి యాదవ్ అనే యువనేత 100 అంబాసిడర్ కార్ లను సేకరించి, ఆ కార్లకు రిపేర్లు చేయించి, వాటన్నిటికీ గులాబీ రంగు వేయించి, కెసిఆర్ స్టిక్కర్లు అంటించి ర్యాలీగా వరంగల్ బహిరంగ సభకు వెళ్లాలని సిద్ధం చేశారు. 100 అంబాసిడర్ గులాబీ రంగు కార్లు రోడ్డుపై వెళు ంటే అది ప్రజలలో గులాబీ పార్టీకి ఉన్న ఇమేజ్ ని తెలియజేస్తుందని ఆ నేత భావిస్తు న్నారు. బీఆర్ఎస్ సింబల్ ప్రజల మనసులో నా టుకుపోయేలా కార్ల ర్యాలీతెలంగాణ రాష్ట్రంలో సింబల్ అంబాసిడర్ కారు,

## ఐపీఎస్ పీఎస్సార్ ఆంజనేయులకు సీఐడీ కోర్టు షాక్



**విజయవాడ:** ఏపీలో సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ముంబై నటి కాదంబరీ జెత్వానీపై వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొం టున్న కేసులో ఆయన్ను సీఐడీ అరెస్టు చేసి విచారణ చేస్తోంది. ఇందులో ఆయన పలు కీలక విషయాలు వెల్లడించినట్లు తెలు స్తోంది. ఇప్పటికే రిమాండ్ లో ఉన్న ఆయన్ను తమ కస్టడీకి ఇస్తే మరిన్ని విషయాలు రాబడతామని సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ పై విజయవాడ కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది.ముంబై నటి కాదంబరీ జెత్వానీపై వేధింపుల వెనుక ఎవరున్నారు ? ఆమెను వేధించేందుకు కుట్ర ఎక్కడ జరిగింది, దాన్ని ఎలా అమలు చేసారనే విషయాలపై మాజీ ఇంటెలిజెన్స్ ఛీఫ్ అయిన పీఎస్సార్ ఆంజనేయులు నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు తమ కస్టడీకి ఇవ్వాలని విజయవాడ కోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన విజయవాడ కోర్టు.. మూడు రోజుల పాటు కస్టడీకి అప్పగిస్తూ ఇవాళ ఆదేశాలు ఇచ్చింది.వచ్చే ఆది వారం, సోమవారం, మంగళవారాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పీఎస్సార్ ఆంజనేయులుపై విచారణ జరిపేందుకు సీఐడీకి అనుమతిస్తూ విజయవాడ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రస్తుతం విజయవాడలోని జిల్లా జైలులో ఉన్న పీఎస్సార్ ఆంజనేయుల్ని సీఐడీ రేపు అదుపులోకి తీసుకోనుంది. ఇప్పటికే ఈ కేసులో అప్రూవర్ గా మారిన మరో ఐపీఎస్ విశాల్ గున్నీ ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా పీఎస్సార్ ను ప్రశ్నించే అవకాశాలున్నాయి. ఇందులో జగన్ సీఎంవో పాత్రపై సీఐడీ మరిన్ని వివరాలు రాబట్టే అవకాశం ఉంది.

## నేటి నుంచి మఠంపల్లిలో పెద్దపండుగ తిరునాళ్లు



**మఠంపల్లి :** దక్షిణ తెలంగాణలోనే అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలోని శుభవార్త దేవాలయం 29 వసంతాలు పూర్తయిన సందర్భంగా వార్షిక మహోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. 26 వరకు జరిగే వేడుకలకు దేవాలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. వేడుకల్లో భాగంగా విచారణ గురువు మార్టిన్ పసల ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఆరు గంటలకు నవదిన జపములు, దివ్యబలిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు సమష్టి దివ్యబలిపూజను పీఠాధిపతులతో నిర్వహించనున్నారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై మరియమాత విగ్రహాన్ని ఊరేగిస్తారు. అదేవిధంగా శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో

ఈ నెల 26 నుంచి 29 వరకు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎద్దుల బండలాగుట బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గాదె జయభరతరెడ్డి తెలిపారు.

## సిక్కింలో విరిగిపడిన భారీ కొండచరియలు..



**సిక్కిం:** ఈశాన్య భారతదేశంలోని ఉత్తర సిక్కింలో ప్రకృతి వైపరీత్యం కారణంగా పెద్ద సంఖ్యలో పర్యాటకులు చిక్కుకుపోయారు. మున్షితాంగ్ ప్రాంతంలోని లాచెన్–చుంగ్‌తాంగ్ రోడ్డు, లెమా/బాబ్ వద్ద గురు వారం భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఈ విపత్తు సంభవించింది. గాంగ్టక్ నుండి చుంగ్తాంగ్ వరకూ సుమారు 100 కి.మీ. ప్రాంతంలో నిరంతర వర్షాలు కురుస్తున్నందున పరిస్థితి మరింత దిగజారింది. దీంతో ఆయా ప్రాంతాలకు సందర్శకులకు అనుమతిని రద్దు చేశారు అధికారులు.కొండచరియలు విరిగిపడిన కారణంగా ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు 1,000 మంది పర్యాటకులు చిక్కుకుపోయారని పోలీసు అధికారులు ధృవీకరించారు. కఠినమైన వాతావరణ పరిస్థితులు, కొండచరియలు విరిగిపడటం వల్ల చుంగ్‌థాంగ్‌లో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. దాదాపు 200 పర్యాటక వాహనాలు చిక్కుకుపోయాయి. దీంతో అధికారులు ప్రయాణికులను సమీపంలోని గురుద్వారాకు తరలించి బస చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకూ ఉత్తర సిక్కింకు పర్యాటకులను పంపవద్దని అధికారులు అన్ని టూర్ ఆపరేటర్లను ఆదేశించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పరిస్థితులు మెరుగుపడే వరకు సందర్శకులు, స్థానికులు నివాసితులు అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో 208 మంది పాకిస్థానీయులు



**హైదరాబాద్:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల సీఎంలకు కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ప్రత్యేకంగా ఫోన్ చేసి మాట్లాడారు. భారత్‌లో ఉన్న పాకిస్థాన్ పౌరులు వెంటనే వెళ్లిపోవాలని, పాక్ పౌరులను అనుమతించేది లేదని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు.పాక్ దేశస్తులను గుర్తించండి..రాష్ట్రంలో పాక్ దేశస్తులను వెంటనే గుర్తించి వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ఉన్న పాకిస్థానీయులపై పోలీసులు ఇప్పటికే ఫోకస్ పెట్టారు. అందుకు సంబంధించి వివరాలను కూడా సేకరించారు. తాజా సమాచారం ప్రకారం హైదరాబాద్ నగరంలో 208మంది పాకిస్థానీయులు ఉన్నట్లుగా తేల్చారు. మరో 48 గంటల్లో పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లిపోవాలని సూచించారు.

## పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు వేదిక బాల భవన్



**నిజామాబాద్ :** పిల్లల్లో దాగిఉన్న సృజనా త్మకతను వెలికితీసేందుకు బాల భవన్ ఒక వేదిక అని డీఈఓ అశోక్ అన్నారు. శుక్రవారం నగరంలోని బాల భవన్ లో నిర్వహించిన ప్రత్యేక వేసవి శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ హాజరై నటరాజ విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారి మానసిక ఉల్లాసానికి జిల్లా బాలభవన్ పని చేస్తుందన్నారు. సంవత్సరం పొడువునా పుస్తకాలతో కుస్తీ పడుతున్న పిల్లలకు ఈ శిక్షణ ఆటవిడుపన్నారు. వారికి నచ్చిన అంశాల్లో వారు శిక్షణ తీసుకోవచ్చున్నారు. బాలభవన్ ఇన్చార్జి సూపరింటెండెంట్ మల్లాది ఉమా బాల, రివార్డ్స్ ప్రత్యేక వేసవి శిక్షగా తరగతుల ఇన్ చార్జిగా వ్యవహరిస్తున్న రిటైర్డ్ బాలభవన్ సూపరింటెండెంట్ విఠల్ ప్రభాకర్, బాలభవన్ శిబ్బంది సేవలను డీఈవో అభినందించారు. మెజీషియన్ జాదూ యుగంధర్ రంగనాథ్ చూపిన ఇంద్రజాల అంశాలు విశేషంగా ఉన్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలభవన్ సిబ్బంది వెంకట లక్ష్మి, పుష్పలత, లక్ష్మణ్, శ్వేత, శ్రీలత, లలిత, నమ్రత, సోనాలి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఎడ్లబండ్ల ర్యాలీలో ఎర్రబెల్లి దయాకర్ రావు



**హైదరాబాద్:** రైతును రాజును చేసింది కేసీఆర్ అయితే రైతు వెన్నెముక విరిచింది కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బోగస్ మాటలు చెప్పి ప్రజలను బోల్తా కొట్టించిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలం దేవన్నపేట 65వ డివిజన్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహాల్లో భాగంగా నిర్వహించిన ఎడ్లబండి ర్యాలీకి మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు.వాళ్ళను ఓడించాలిఈ నెల 27న జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఎడ్లబండ్ల ర్యాలీ చేపట్టిన గ్రామాల్లో ప్రచారం చేసిన ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మోసపూరిత కాంగ్రెస్ మాటలు విని తాము మోసపోయామని ప్రజలు అంటున్నారన్నారు. కేసిఆర్ ఒక విజన్ తో పని చేస్తే ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవగాహన లోపంతో ఉందన్నారు. బోగస్ మాటలు చెప్పి ప్రజలను బోల్తా కొట్టించిన ఈ కాంగ్రెస్ పార్టీని భవిష్యత్ ఎన్నికల్లో ఓడించాలన్నారు.భూముల రేట్లు పెంచి మనలను అభివృద్ధి చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం అయితే, ఆ భూముల రేట్లు మొత్తం పడిపోయేలా చేసి నాశనం చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రానున్న స్థానిక ఎలక్షన్లో మన సత్తా చాటాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 27 న జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు.ఈసారి ఎన్నికలొస్తే బీఆర్ఎస్ 100 స్థానాల్లో గెలుస్తుందన్నారు.గొప్ప విజన్ ఉన్న నాయకులు ఇద్దరే ఇద్దరుఈ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఒక గొప్ప విజన్ ఉన్న నాయకుడు కెసిఆర్ అని కొనియాడారు.నాకు తెలిసి ఇద్దరే గొప్ప విజన్ ఉన్న నాయకులు నాడు ఎన్టీఆర్, ఇప్పుడు కేసీఆర్ అన్నారు. నాడు ఎన్టీఆర్ ప్రజల సంక్షేమం కోసం పథకాలు పెట్టారన్నారు.ఎన్టీఆర్, కేసీఆర్ ప్రజా సంక్షేమానికి పని చేశారువాటి కొనగింపుగా రైతులకోసం సాగునీరు కరెంట్ కోతలు లేకుండా రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు భీమా పెట్టిన గొప్ప నాయకులు కెసిఆర్ అన్నారు. ఫింఛన్లు పెట్టింది ఎన్టీఆర్ అయితే, దాన్ని పెంచి ఆసరా అందించిన ఘనత కెసిఆర్ ది అన్నారు. పింఛన్లు ఎగ్గొట్టేది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు.తండాలను గ్రామపంచాయతీలు చేసిన మహెూన్నతమైన వ్యక్తి మన కేసీఆర్ అని కొనియాడారు.రైతు బంధు ఎగ్గొట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంకెసిఆర్ ముందు చూపుతో తండాలను గ్రామపంచాయతీలు చేస్తే ఈ ప్రభుత్వం కనీసం ఆ గ్రామపంచాయతీ బిల్లులు చెల్లించడానికి కూడా ముందుకు రావడం లేదన్నారు. రైతుబంధు ఎగ్గొట్టిన ఈ మోసపూరిత ప్రభుత్వాన్ని నీలదీయండి అని ఎర్రబెల్లి పిలుపునిచ్చారు. ప్రజలు ఏదో ఈ మోసపూరిత హామీలకు మోసపోయి కాంగ్రెస్ కు ఓటేసారని వారికి అర్థమైందన్నారు.వారిని కూడా చైతన్యవంతం చేసి రైతులకు జరుగుతున్న నష్టానికి మనం అండగా నిలిచి ప్రతి ఒక్కరిని ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్నది మన ప్రభుత్వమే అని, కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేసే దిశగా మనందరం కష్టపడాల్సిన బాధ్యత ఉందన్నారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు.ఈ రజతోత్సవ మహాసభను విజయవంతం రావు.

## కేశినేని నానికి 100 కోట్ల పరువునష్టం నోటీసులిచ్చిన కేశినేని



**విజయవాడ:** విజయవాడలో కేశినేని సోదరుల మధ్య వివాదం మరింత ముదిరింది. ఇప్పటికే విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఇలాంటి తరుణంలో విశాఖలో కూటమి ప్రభుత్వం ఉర్సా క్లస్టర్స్ కు చౌకగా చేసిన భూకేటాయింపుల వెనుక కేశినేని చిన్ని ఉన్నారంటూ నాని చేసిన ఆరోపణలు సంచలనం రేపాయి. దీనిపై స్పందించి ఉర్సా క్లస్టర్స్ కు భూకేటాయింపుల్ని చిన్ని సమర్థించుకున్నారు. అంతే కాదు తనపై ఆరోపణలు చేసిన సోదరుడు నానికి పరువు నష్టం నోటీసులు పంపారు. ఉర్సా క్లస్టర్స్ కు విశాఖలో కేటాయించిన భూమిని రద్దు చేయాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు కేశినేని నాని గతంలో లేఖ రాశారు. ఇందులో కేశినేని చిన్నితో ఉర్సా క్లస్టర్స్ ప్రమోటర్స్ కు ఉన్న సంబంధాన్ని ప్రస్తావించారు. ఇప్పుడు ఇదే అంశంపై చిన్ని తన సోదరుడు నానికి 100 కోట్ల మేర పరువునష్టం నోటీసులు పంపారు. ఐదు రోజుల్లోగా తనపై చేసిన ఆరోపణలకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే 100 కోట్ల రూపాయల మేర పరువునష్టం దావా వేయనున్నట్లు అందులో కేశినేని చిన్ని నానిని హెచ్చరించారు.అయితే ఈ నోటీసుల్ని నాని లైట్ తీసుకున్నారు. నువ్వు 100 కోట్లకు కాదు లక్ష కోట్లకు పరువు నష్టం దావా వేసినా ప్రజల సంపద దోచుకునే వారి పై నా పోరాటం ఆగదు అంటూ కేశినేని నాని ఇవాళ ట్వీట్ చేశారు. అంతే కాదు కేశినేని చిన్ని తనకు పంపిన పరువు నష్టం దావా నోటీసుల్ని కూడా ఎక్స్ లో పోస్టు చేశారు. విజయవాడ సిట్టింగ్ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నుండి తనకు ఇప్పుడే లీగల్ నోటీసు అందిందని, ఆయన పరువు నష్టం కోసం రూ.100 కోట్లు డిమాండ్ చేశారని తెలిపారు.ఇవన్నీ తాను గౌరవనీయ ముఖ్యమంత్రికి రాసిన బహిరంగ లేఖలో చట్టబద్ధమైన ప్రశ్నలు లేవనెత్తినందున ఇచ్చారన్నారు. విజయవాడ ప్రజలకు 10 సంవత్సరాలు పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించే గౌరవం తనకు లభించిందని, మరియు తాను జవాబుదారీతనం, పారదర్శకత, నిజాయితీతో పాలన చేశానని గుర్తుచేశారు. .సీఎం చంద్రబాబుకు రాసిన లేఖలో ప్రతి మాటకు నేను కట్టుబడి ఉన్నానని తెలిపారు.ఇది కేవలం లీగల్ నోటీసు కాదని, ఇది విమర్శలను బెదిరించడానికి, మౌనంగా ఉంచడానికి, నోరు మూయించడానికి స్పష్టమైన ప్రయత్నమని కేశినేని నాని తెలిపారు. కానీ తాను మౌనంగా మాత్రం ఉండనన్నారు. ప్రభుత్వ కార్యాలయం ప్రజా పరిశీలనతో వస్తుందని, భూ లావా దేవీలు, పేర్ల దుర్వినియోగం, ఆరోపించిన అక్రమాల గురించి ప్రశ్నలు లేవనెత్తినప్పుడు, సమాధానాలు ఆశించబ డతా యన్నారు. బెదిరింపులు కాదన్నారు.తాను ఈ నియోజకవర్గానికి గర్వంగా సేవ చేసానని కేశినేని నాని తెలిపారు. తాను దేని కోసం నిలబడ్డానో తనకు తెలుసని, తాను ఇప్పుడు దేనికి వ్యతిరే కంగా నిలబడుతున్నానో కూడా తెలుసని వెల్లడించారు. తాను భయంతో కాదని, వాస్తవాలతో మౌనంగా కాదు, బహిరంగంగా స్పందిస్తానన్నారు. ఖచ్చితంగా, రాజీతో కాదన్నారు. నిజం బెదిరింపులకు భయపడదని, తాను కూడా భయపడనన్నారు.

## ‘నుదిటిన బొట్టు కడిగేసి అల్లాహ్ అని వేడుకున్నాం’



**కాశ్మీర్:** పహల్గాం ఉగ్రదాడితో కళ్లముందే తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి బాధ వర్ణనాతీతంగా మారింది. ఆ భయానక దృశ్యాలను తలచుకుంటేనే ఒళ్లు గగుర్పొడుస్తోంది. కుటుంబంతో హాయిగా కాశ్మీర్ అందాలను చూసొద్దామని వెళ్లిన తమకు దేవుడు మోయలేని శిక్ష విధించాడని రోదిస్తున్నారు. ఉగ్రమూకల మారణహెూమంలో మృతి చెందిన ఏ కుటుంబాన్ని కదిపినా కంట కన్నీళ్లే కనిపిస్తున్నాయి. అలాంటి కథే విశాఖ వాసి చంద్రమౌళిది కూడా. ఆయన మరణాన్ని కళ్లముందే చూసిన ఆయన బంధువులు ఏం చెప్పారు?జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో విశాఖపట్నానికి చెందిన జేఎస్ చంద్రమౌళి ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నిలిపింది. ఆయన భౌతిక కాయానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు బుధవారం నివాళులు అర్పించారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సైతం నివాళులు అర్పించారు. అయితే ఉగ్రవాదులు తమను చుట్టుముట్టినప్పుడు జరిగిన భయానక దృశ్యాలను అక్కడి నుంచి ప్రాణాలతో బయటపడిన ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.‘నుదిటిన బొట్టు ఉంటే హిందువులం అని.. మమ్మల్ని చంపేస్తారని అక్కడ చెరువులోని నీటితో మా ముఖాలు కడిగేసుకున్నాం. అల్లాహ్ నామం జపించాం. తుపాకీ కాల్పులకు గుండె అదిరింది. చంపేస్తారేమో అని అనుకున్నాం. అని పహల్గాం దాడిలో ప్రాణాలతో బయటపడిన విశాఖకు చెందిన సుచిత్ర ఓ ప్రముఖ న్యూస్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. చంద్రమౌళి కుటుంబంతో పాటు శశిధర్, అప్పన్న కుటుంబాలు ఈ నెల 18న కాశ్మీర్ విహారయాత్రకు బయలుదేరారు. ఈ నెల 25న అందరూ విశాఖకు తిరిగి రావాల్సి ఉంది. కానీ దురదృష్టవశాత్తూ ఏప్రిల్ 22న పహల్గాం దాడిలో చంద్రమౌళి ప్రాణాలు కోల్పోవడం వాళ్లు జీర్ణించుకోలేక పోతున్నారు.చంద్రమౌళిని ఉగ్రవాదులు చుట్టుముట్టినప్పటి దృశ్యాలను శశిధర్ భార్య సుచిత్ర వెల్లడించారు. ‘ఉగ్రవాదులు కాల్పులు మొదలు పెట్టగానే భయపడి టాయిలెట్స్ వెనుక దాక్కున్నాం. అక్కడ ఓ వ్యక్తి అక్కడున్న ఫెన్సింగ్ కింద నుంచి దూరి పారిపోవడం గమనించాం. అలా చేస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని భావించాం. నాకు ఫెన్సింగ్ కింద నుంచి రావడం తెలియకపోతే చంద్రమౌళినే సహాయం చేశారు. ఆ తర్వాత ఆయనొక వైపు, మేం మరో వైపు పరిగెత్తాం. చంద్రమౌళిని ఉగ్రవాదులు చుట్టుముట్టినప్పుడు నేను సమీపంలోనే ఉన్నాను. కానీ తలతిప్పే ధైర్యం చేయలేదు. అప్పుడే చంద్రమౌళిని కాల్చేశారు. ఆయన్ను చూస్తే పడుకుండిపోయినట్లు కనిపించారు. ఉగ్రవాదులకు భయపడి ఆయన అలా చేశారేమో అనుకున్నా. కానీ తుపాకీ కాల్చినప్పుడు బుల్లెట్ ధాటికి చెట్టు బెరడు విరిగి మా వైపు దూసుకొచ్చింది’ అని సుచిత్ర కన్నీటి పర్యంతం అయ్యారు.

## హై అలర్ట్.. ఏపీ, తెలంగాణలో భారీగా రైళ్లు రద్దు




**హైదరాబాద్:** నిత్యం రైల్వేల్లో వేల మంది ప్రజలు ప్రయాణిస్తుంటారు. ఖర్చు తక్కువగా ఉండటం కారణంగా సామాన్య ప్రజలు రైలు ప్రయాణానికే ఎక్కువ మొగ్గు చూపుతారు. అయితే తాజాగా రైల్వే ప్రయాణికులకు రైల్వేశాఖ బిగ్ షాక్ ఇచ్చింది. . ఏప్రిల్‌లో రైల్వే శాఖ అనేక రైళ్లను రద్దు చేసింది. అదే విధంగా మే నెలలో కూడా కొన్ని రైళ్లను రద్దు చేసింది. ఈ మేరకు మే నెలలో కూడా ఏపీ, తెలంగాణల మీదుగా వెళ్లే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. వివిధ కారణాల వల్ల ఈ రైళ్లను రద్దు చేస్తున్నట్లు పేర్కొంది.రద్దు అయిన రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి..రైలు నంబర్ 15030 పూణే–గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 26 ఏప్రిల్, 03 మే 2025న రద్దురైలు నంబర్ 15046 ఓఖా–గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 27 ఏప్రిల్, 04 మే 2025న రద్దురైలు నంబర్ 15065 గోరఖ్‌పూర్–పనవేల్ ఎక్స్‌ప్రెస్ 24, 25, 27, 28, 29 ఏప్రిల్, 01, 02, 04 మే 2025న రద్దురైలు నంబర్ 12590 సికింద్రాబాద్–గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 01 మే 2025న రద్దురైలు నంబర్ 12591 గోరఖ్‌పూర్–యశవంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 26 ఏప్రిల్ 2025న రద్దురైలు నంబర్ 12597 గోరఖ్‌పూర్–ఛత్రపతి శివాజీ మహారాజ్ ట. ఎక్స్‌ప్రెస్ 29 ఏప్రిల్ 2025న రద్దురైలు నంబర్ 11037 పూణే–గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 02 మే 2025న రద్దురైలు నంబర్ 11038 గోరఖ్‌పూర్–పూణే ఎక్స్‌ప్రెస్ 03 మే 2025న రద్దురైలు నంబర్ 12511 గోరఖ్‌పూర్–కొచ్చువెలి ఎక్స్‌ప్రెస్ 27 ఏప్రిల్, 01, 02, 04 మే 2025న రద్దురైలు నంబర్ 12512 కొచ్చువెలి–గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 30 ఏప్రిల్, 04, 06, 07 మే 2025న రద్దురైలు నంబర్ 12598 ఛత్రపతి శివాజీ మహారాజ్ ట.–గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 30 ఏప్రిల్ 2025న రద్దురైలు నంబర్ 15017 లోకమాన్య తిలక్ ట.–గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 27 ఏప్రిల్ నుంచి 03 మే 2025 వరకు రద్దురైలు నంబర్ 15018 గోరఖ్‌పూర్–లోకమాన్య తిలక్.

## చైనాకు షాక్.. ఇక ఇండియాలోనే ఐఫోన్ల తయారీ



**అమెరికా:** అమెరికా వర్సెస్ చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, ఒకరిపై ఒకరు భారీగా సుంకాలు విధించుకుంటుండటంతో ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులు గణనీయమైన మార్పులకు లోనవుతున్నాయి. ఈ నేపథ్యంలో టారిఫ్‌ల భారం నుండి తప్పించుకోవడానికి.. సరఫరా గొలుసులను విస్తరించడానికి టెక్ దిగ్గజం యాపిల్ ఒక కీలకమైన నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.., అమెరికా మార్కెట్‌లో విక్రయించే ఐఫోన్‌ల తయారీ మొత్తాన్ని భారత్‌కు తరలించాలని కంపెనీ యోచిస్తోంది.వివిధ ఆంగ్ల మీడియా కథనాల ప్రకారం.., యాపిల్ తన అమెరికా మార్కెట్ కోసం ఉద్దేశించిన ఐఫోన్ల ఉత్పత్తి ప్రక్రియను పూర్తిగా భారత్ కేంద్రంగానే జరిగేలా వ్యూహాలు రచిస్తోంది. 2026 నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం.., అమెరికా వెలుపల తయారవుతున్న ఐఫోన్‌లలో దాదాపు 80 శాతం చైనాలో ఉత్పత్తి అవుతుండగా, భారత్ వాటా కేవలం 14 శాతం మాత్రమే ఉంది.అయితే చైనా నుంచి అమెరికాకు ఐఫోన్లను దిగుమతి చేసుకుంటే దాదాపు 145 శాతం వరకు అధిక సుంకాలు చెల్లించవలసి వస్తోంది. ఈ అధిక వ్యయం యాపిల్‌పై ఆర్థిక భారాన్ని పెంచుతోంది. దీని కారణంగా అమెరికా మార్కెట్‌లో చైనా , భారత్‌లో తయారయ్యే ఐఫోన్‌ల ధరల మధ్య భారీ వ్యత్యాసం ఏర్పడుతోంది. ఈ పరిస్థితిని అధిగమించి సుంకాల భారం తగ్గించుకోవడానికి యాపిల్ తన తయారీ కేంద్రాన్ని పూర్తిగా భారత్‌కు మార్చాలని యోచిస్తోంది. ఇది కార్యరూపం దాల్చితే భవిష్యత్తులో అమెరికా మార్కెట్‌లో ‘మేక్ ఇన్ ఇండియా’ ఐఫోన్‌లే దర్శనమిస్తాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటిసారి ఎన్నికైనప్పటి నుంచి చైనాతో వాణిజ్యపరమైన విభేదాలు తీవ్రమయ్యాయి. దీని ఫలితంగా యాపిల్‌తో సహా అనేక బహుళజాతి సంస్థలు చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకొని, బలమైన ప్రత్యామ్నాయ తయారీ కేంద్రాల కోసం అన్వేషణ ప్రారంభించాయి.

# బి ఆర్ ఎస్ రజతోత్సవ మహా సభ వేళ ట్రాఫిక్ మళ్ళింపు



**ఉమ్మడి వరంగల్** :ప్రయాణికులకు మరియు వాహన దారులకు పోలీస్ వారి విజ్ఞప్తిప్రయాణికులకు తెలియజేయునది తేది 27-04-2025 రోజున ఎల్కతుర్తి గ్రామం మరియు మండలంలో భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహా సభ ఉన్నందున మధ్యాహ్నం 12.00 గంటల నుండి రాత్రి 12.00 గంటల సమయం లో ట్రాఫిక్ ఆంక్షలు విధించనైనది. ఇట్టి సమయంలో ప్రయాణికులకు మరియు వాహన దారులకు ఇబ్బంది కలగకుండా దారి మల్లించనైనది. ప్రయాణికులు మరియు వాహన దారులు ఈ క్రింద సూచించిన దారులలో ప్రయాణించి సహకరించాలి. దారి మళ్ళింపులు I కరీంనగర్ నుండి హన్మకొండ, వరంగల్ వయా: పరకాల క్రాస్ రోడ్ (హుజురాబాద్), ఉప్పల్, కమలాపూర్, అంబాల, ముచ్చర్ల క్రాస్ రోడ్ నూతనంగా వేసిన రోడ్ నుండి ఓ ఆర్ ఆర్ II). వరంగల్, హన్మకొండ నుండి కరీంనగర్.వయా: హన్మకొండ, ముచ్చర్ల క్రాస్ రోడ్ నూతనంగా వేసిన రోడ్ నుండి ఓ ఆర్ ఆర్, అంబాల, కమలాపూర్, ఉప్పల్, పర్కాల్ క్రాస్ రోడ్ (హుజురాబాద్), కరీంనగర్.III ). సిద్దిపేట నుండి హన్మకొండ వయా : సిద్దిపేట, జనగాం, హన్మకొండ. IV). హుస్నాబాద్ నుండి హన్మకొండ వయా : హుస్నాబాద్, తరిగొప్పుల, హన్మకొండ V). హుస్నాబాద్ నుండి హన్మకొండ వయా: ముల్కనూర్, కొత్తకొండ, వేలేరు, మల్లికుదుర్ల, క్యాతంపల్లి, పెద్ద పెండ్యాల, హన్మకొండ. VI). హన్మకొండ నుండి హుస్నాబాద్ వయా: హన్మకొండ, పెద్ద పెండ్యాల, క్యాతంపల్లి, మల్లికుదుర్ల, వేలేరు, కొత్తకొండ, ముల్కనూర్ మీదుగా వాహనాలను మల్లించడం జరుగుతుందని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ వెల్లడించారు.

# అధికారులకుఎలనో క్రిస్టియన్ల మీద అంత ప్రేమ




**పులివెందుల :** పులివెందులలోని అధికారులకుఏలనో క్రిస్టియన్ ల మీద అంత ప్రేమ? పులివెందులలో క్రిస్టియన్లు అయితే చాలు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఉచితంగా ఫ్లెక్సీలు కట్టుకోవచ్చు మైక్ పర్మిషన్ లేకుండా సువార్తలు చేసుకోవచ్చు అనుమతులు లేకుండా చర్చిలో నిర్మించుకోవచ్చు ఇంకా అవసరమైతే ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి చర్చిలు కూడా నిర్మించుకోవచ్చు అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన చర్యలు మాత్రం శూన్యం మిగతా మతాలకు ఇటువంటి సదుపాయాలు ఎందుకు అధికారులు కల్పించడం లేదు ఈ లోగుట్టు పెరుమాళ్ళకే ఎరుక! అంటూ ప్రజలు వాపోయారుద

# సీఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి ఉదారత్వం



**గుడిపల్లి:** గుడిపల్లి మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన, దోస పాటి కర్ణయ్య, నాలుగు సంవత్సరాల క్రితం ప్రమాదవశత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో,తన ఎడమ కాలుని కోల్పోయాడు. భార్య ముగ్గురు చిన్నారులు కలిగిన కర్ణయ్య, కుటుంబ పోషణ భారమై, కృత్రిమ కాలు పెట్టించుకోలేక, నాలుగు సంవత్సరాలుగా ఒంటి కాలపై జీవనం కొనసాగిస్తున్నాడు.స్థానికుల సమాచారం మేరకు, అతని ఇంటి వద్దకు చేరుకున్న సిఎస్ ఫౌండేషన్ గోలిగిరి,ఆయన కుటుంబ పరిస్థితులు చూసి చలించి పోయి. నీకు నేనున్నా నంటూ భరోసానిస్తూ, తన కాళ్లపై తన నిలబడి ఆత్మ విశ్వాసంతో, జీవనం కొనసాగించేలా, నేడు అతనికి తన సొంత ఖర్చులతో కృత్రిమ కాలును అమర్చి తన ఉదరత్వాన్ని చాటుకున్నారు. తనకు తన కుటుంబానికి,అండగా నిలిచిన,గోలి గిరి గారికి,కర్ణయ్య కుటుంబ సభ్యులు,మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, మద్దిమడుగు అచ్యుత్ కుమార్, పోలే మహేందర్, దోసపాటి ధనరాజ్, మల్లయ్య, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడు కుటుంబానికి ఆర్థిక సాయం



. **కొండపాక మండల్:** ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన సెంట్రింగ్ మేస్త్రి బురుజు కింది కనుకయ్య కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ సెంట్రింగ్ సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబాని కి ఆర్థిక సహాయం గా 5000 రూపాయలు,50 కిలోల బియ్యం కనకయ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కాటమయిన బాలయ్య,కొండపాక మండల అధ్యక్షులు జక్కుల కిషన్, వల్ల గల కరుణాకర్, లచ్చొళ్ళ భూమయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఉగ్ర దాడి నిరసిస్తూ జామ మసీద్ ముందు నిరసన తెలిపిన మైనారిటీ నాయకులు



**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 25:** జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చేగుంట మండల మైనార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని జామ మసీదు వద్ద కమిటీ అధ్యక్షులు (సదర్ )ఆధ్వర్యంలో ఉగ్ర దాడిని నిరసిస్తూ నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు ఉగ్రవాదులు ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని, అటువంటి వారిని ప్రభుత్వం పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు. దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం మరింత కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షకీల్, రహీముద్దీన్, అలీ, అన్వర్, జలీల్, అజీం, నయీమ్, హుసేని, ఇలియాస్, జమీల్, ఖలీల్ ఆరిఫ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గాదె రామారావు ను పరామర్శించిన జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు కల్లూరు కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు



**సత్తుపల్లి ఏప్రిల్ 25:**ఖమ్మం జిల్లా వేంసూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె ప్రసాద్ తండ్రిగారైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదె రామారావు ను పరామర్శించిన ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ మరియు కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత గుండె వైద్య శిబిరం



**నేరేడుచర్ల :**నేరేడుచర్లలో మెగా ఉచిత వైద్య శిబిరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యోతి హాస్పిటల్, మిర్యాలగూడ వారి సౌజన్యంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎడవల్లి అశోక్ రెడ్డి ప్రారంబించారు.ఈ శిబిరంలో గుండె, గ్యాస్ట్రో, కిడ్నీలో రాళ్లు, మోకాళ్ళ నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలపై ప్రముఖ వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామస్వామి,జ్యోతి హాస్పటల్ యాజ మాన్యం డాక్టర్ మువ్వ రామారావు మాట్లాడుతూ "ప్రస్తుతం గుండెపోటు వల్ల మరణాలు అధికమవుతున్నాయి. అలాంటి పరిస్థుతుల్ని ముందుగానే గుర్తించి సరైన వైద్యం అందించగలిగితే గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. ప్రజలు ఈ క్యాంపులను ఉపయోగించుకొని ఆరోగ్య పరిరక్షణలో ముందుండాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి,కోశాధికారి యూసుఫ్, -జోన్ చైర్మన్, చల్లా ప్రభాకర్ రెడ్డి - చార్టర్ ప్రెసిడెంట్, కొణతం సీతారాంరెడ్డి - డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు, హాస్పటల్ యాజమాన్యం %ాఖ% సైదా, లయన్స్ క్లబ్ సభ్యులు గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిలకరాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి,బసవ కోటేశ్వరరావు, మరియు లాయర్ విశ్వనాథం ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి "భూ భారతి"

### -సిద్దిపేట ఆర్డీవో సదానందం





**, చేర్యాల, జనగామ నియోజకవర్గం:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని రైతు వేదికల్లో భూ భారతి -ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్డీవో సదానందం, ఎంపీడీవో మహబూబ్ అలీ, ఎమ్మార్వో సమీర్ అహ్మద్ ఖాన్, లతో కలిసి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకటాచారి, హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్వేతా వెంకటాచారి,మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలను తొలగించి, రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందన్నారు.అనంతరం ఆర్డీవో సదానందం మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం దిశగా ఈ భూ భారతి చట్టంలో ఎలాంటి అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందని, అదే ఈ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రథమంగా ఈ చట్టంలోని సెక్షన్ - 4(4) ప్రకారం.. ఎవరైనా రైతుల భూమికి సంబంధించి రికార్డులో లేకున్నా, తప్పుగా ఉన్నా, రికార్డు వేరే పేరు మీద ఉన్నా కానీ, లేదంటే సర్వే నంబర్ మారిపోయినా, అటువంటి సమస్య కలిగిన వారు తహసీల్దార్ లకు దరఖాస్తు చేసుకొని, ప్రతిపక్ష వ్యక్తిపై అప్పీల్ చేసుకుంటే, ఈ మేరకు వారిని విచారించి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.అలాగే ఈ చట్టం ద్వారా సేల్ డీడ్ కింద పూర్తి వివరాలను ప్రస్తావించవచ్చని, భూముల సర్వే మ్యాపు, సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని, రెండంచెల అప్పీల్ పద్ధతి భూ భారతిలో ఉందని, భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31వ రోజు స్వయంచాలికంగా (ఆటోమేటిక్) మ్యుటేషన్ జరుగుతుందని, నిషేధిత భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూ భారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని వెల్లడించారు.ఈ అవగాహన సదస్సులో, ఆర్డీఓ సదానందం , ఎంపిడిఓ మహబూబ్ అలీ, తహసీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్ , ఆర్ ఐ బొంగురం రాజేందర్, ఏఈఓ రవళి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



**చేర్యాల, జనగామ నియోజకవర్గం:** చేర్యాల పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అంత్యోదయ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసంలో 5శాతం ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం లో 150 రోజుల పనిదినాలు కల్పించాలనీ అయన డిమాండ్ చేశారు,ఈ రోజు వికలాంగుల సంఘం చేర్యాల మండలం అధ్యక్షులు తుమ్మలపల్లి అనిల్ ఆధ్వర్యంలో చేర్యాల మండలం లోని వికలాంగులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని మరియు మేము చేసే పోరాటాలకు సీపీఎం పార్టీ గా మాకు మద్దతు తెలియజేయాలని,కొరుతు స్థానిక సిపిఎం పార్టీ కార్యాల యం కు వచ్చి జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి కి వినతి పత్రం అందజేశారు,అనంతరం వారిని ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. 16నెలల పాలనలో వికలాంగులకు ఇచ్చిన ఎ ఒక్క హామీని ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు.రాష్ట్ర బడ్జెట్లో వికలాంగుల పెన్షన్స్ పెంపు కోసం నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు.కొత్తగా దరఖాస్తు చేసిన 24.85లక్షల పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, 25శాతం అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి వికలాంగునికి యూనిక్ డిసెబుల్డ్ ఐడి కార్డు జారీ చేయాలని డిమాండ్ చేశారు. 21రకాల వైకాల్యాలు కలిగిన వారికి సర్టిఫికెట్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఆయుష్మాన్ భారత్‌లో వికలాంగులను చేర్చాలని అయన డిమాండ్ చేశారు.ఇందిరా మహిళా శక్తి పథకంలో 5 శాతం వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. చేర్యాల లో వారికీ కమ్యూనిటీ భవనం నిర్మించాలనీ అయన డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో CPM సిద్దిపేట జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట్ మావో,CPM చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, బోయినీ మల్లేశం, తాడూరు నర్సింలు, యాడారం బ్రమ్మయ్య, వికలాంగు లు తదితరులు పాల్గొన్నారు

# ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి అనిల్ కుమార్



**తిరుపతి జిల్లా:**ప్రజల హక్కుల కోసం పోరాడే వేదికల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, నిజంగా ప్రభావవంతంగా పనిచేసే సంస్థలు మాత్రం అరుదు. అలాంటి సంస్థల్లో అగ్రగామిగా నిలుస్తోంది ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్. ఈ సంస్థ గవర్నమెంట్ అధికారులకు ఇబ్బందులు కలిగించకుండా, ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా తటస్థంగా పనిచేస్తోంది. ఆర్.టి.ఐ చట్టం ద్వారా సమాచారం పొందడం ద్వారా సామాన్య ప్రజానీకానికి స్వచ్ఛమైన పాలన గురించి అవగాహన పెంచే దిశగా ఈ సంస్థ నిరంతరం కృషి చేస్తోంది. ప్రజల హక్కులను సమర్థవంతంగా కాపాడటంలో, ప్రభుత్వ పాలనలో పారదర్శకత తీసుకురావడంలో ఈ సంస్థ పాత్ర ఎంతో గొప్పది.ఇది అధికారుల పనితీరుపై దాడి చేయడం కాదు, గానీ వారి విధుల్లో ఉండే లోపాలను పద్ధతిగా వెల్లడించి, ప్రజల సమస్యలకు శాస్వత పరిష్కారం చూపించే ప్రయత్నం. ప్రభుత్వ శాఖలు, అధికారులు, మరియు ప్రజల మధ్య వారధిగా నిలబడి ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ పని చేస్తోంది.ఈ సంస్థ వెనుక ఉన్నదీ ఒక స్పష్టమైన లక్ష్యం సమాజానికి సమాన న్యాయం అందించాలి. ప్రతి పౌరునికి గౌరవం కలిగే విధంగా పాలన జరగాలి" అనే ధ్యేయంతో ముందుకెళ్తోంది.పలు సంఘటనల్లో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఈ సంస్థ, వాటిని పరిష్కరించే దిశగా గవర్నమెంట్ యంత్రాంగాన్ని కార్యాచరణలోకి తేవడంలో విజయవంతమైంది. ఇది సంస్థ విశ్వసనీయతకు నిదర్శనం.పారదర్శకత, న్యాయం, సామాజిక బాధ్యత అనే విలువలతో ముందుకెళ్తున్న ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ఇంకా మరెన్నో జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఆశయంతో సాగు తోంది అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరణి కోట నాగ శ్రీనివాస అనిల్ కుమార్ ఒక ప్రకటన లో తెలియజేశారు.

# మర్రి మంద గ్రామంలో కన్నుల పండుగగా...... శ్రీలక్ష్మి హరిగ్రీవ స్వామి విగ్రహ ప్రతిష్ట.......





**ఏర్పేడు మండలం.:**తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మర్రి మంద గ్రామంలో గురువారం సాయంత్రం నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ హరి గ్రీవ స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్టాపన, మహా కుంభాభిషేక మహోత్సవ ఆహ్వాన కరపత్రాలను గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వన్యకుల క్షత్రియ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ జి పాలెం తేజోవతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గిరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహాసంకల్పంతో ఎంతో అరుదైన ఆలయాన్ని నిర్మించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వన్నె కుల క్షత్రియ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ తేజో వతి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోనే ఎంతో అరుదైన అద్భుతమైన శ్రీలక్ష్మి హరిగ్రీవ దేవస్థానంలో గ్రామ దేవత అయిన బంగారమ్మ, శ్రీ వాంఛ కల్ప లత గణపతి, శ్రీ వైద్యనాథ సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలను ప్రతిష్టించడం మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగే మహాకుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతం చేసి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు కలతూర్ గోపాల్ రెడ్డి, చిన్నా మునిరెడ్డి, ఏకాంబర రెడ్డి, బలరామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి, కేశవులు , మురళీకృష్ణ రెడ్డి, ఉమాపతి రెడ్డి, ప్రసాద్ రెడ్డి, శిల్పారెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



**సత్తుపల్లి ఏప్రిల్ 25:**సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాశ్మీర్లో జరిగిన ఉగ్ర ఉన్మాదానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ లష్కర్ ఏ తోయిబా సంస్థకు చెందిన కొంతమంది ముష్కరులు పర్యాటక కేంద్రం జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్ గావ్ లో పర్యాటకులను టార్గెట్ చేసుకుంటూ ఐడి కార్డుల ఆధారంగా 28 మందిని అత్యంత దారుణంగా హతమార్చి ఇందులో కొందరిని భార్య పిల్లల ముందే అత్యంత దారుణంగా హతమార్చి ముంబై దాడులను తిరిగి పునరావృతం చేసిన పరిస్థితి ఏర్పడిందన్నారు .దీనంతటికీ బిజెపి తమ హిందూ మతోన్మాదం జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ విధానాలే నేటి ఉన్మాదానికి కారణమని అన్నారు .దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా ఏ ఉన్మాదాన్ని అయినా కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకించి తీరుతుందని దాన్ని రెచ్చగొట్టి పెంచి పోషించే విధానాలను కేంద్రంలో ఉన్న బిజెపి ఓట్ల కోసం దేశవ్యాపితంగా మైనర్ గా ఉన్న ముస్లింలపై క్రిస్టియన్ లపై ఆదివాసీలపై చేస్తున్న దాడుల ను ప్రతీకార చర్యగా ఈ దాడి జరిగిందన్నారు. ఈ విధానాల వల్ల మరిన్ని దాడులు జరిగే ప్రమాదం ఉందని లౌకిక శక్తులు అభ్యుదయవాదులు దీన్ని ముక్తకంఠంతో ఏ మత ఉన్మాదాన్ని అయినా ఖండించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతమండల కమిటీ సభ్యులు అయినంపుడి సనందన్ రావు,ఎలగం కృష్ణయ్య ,ఎలగం రాములు ,కువారపు లక్ష్మణరావు ,రేసు లక్ష్మి ,రేగుల గంగులు ,నారాయణమ్మ ,ముత్తి నారాయణమ్మ, అరవింద్ ,వెంకటరమణ, రాజమ్మ ,వెంకమ్మ ,పూజ భద్రం పాల్గొన్నారు


# అక్రమార్కులకు అండగా..

# టౌన్ ప్లానింగ్.!?

## నోటీసులతో చేతులు దులుపుకుంటున్న అధికారులు.!

## నిర్మాణ పనులు కొనసాగుతున్న.. మాకు పట్టవున్నట్లు వారి తీరు.!

**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 25 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వ అధికారులుగా బాధ్యతలను గుర్తెరిగి వ్యవహరించాల్సిన అధికారులే వారి బాధ్యతను విస్మరించి అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలోనైతే వారిని అదుపు చేసే వారు లేరని ప్రజలు మండిపడుతున్నారు. గాజులరామారం సర్కిల్ 26 పరిధిలో నైతే పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు వారికి వస్తున్న వేతనం కంటే విచ్చలవిడిగా అక్రమ సంపాదనకు పాల్పడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. మహదేవపురంలోని నవీన్ వైన్స్ సమీపంలో ఒక నిర్మాణదారుడు G+2 నిర్మాణానికి అనుమతి తీసుకొని, ఆపై G+4, భారీ పెంట్ హౌస్ నిర్మాణం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు ఇది అక్రమ నిర్మాణం తెలిసినప్పటికీ పనులు ఆపేందుకు ముందుకు రావడం లేదు.



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION — TG-bPASS

TG-bPASS - BUILDING PERMIT ORDER

To,

Smt. MADDIRALA BHAGAWATH GEETHA
W/o M. SHEKAR
PLOT NO. 155, SRI KRISHNA NAGAR COLONY, SURARAM VILLAGE,
QUTHBULLAPUR MANDAL, MEDCHAL-MALKAJGIRI DIST.

| | |
|---|---|
| Application No / Permit No | 437106/GHMC/16317/2024 |
| Permit No. | 437106/8652/GHMC/2024 |
| Date | 03-10-2024 |

Sir/Madam,

**Sub:** Greater Hyderabad Municipal Corporation - Construction of Individual Residential Building consisting of Stilt for Parking + 2 Upper Floor to an extent of 167.22 Sq.Meters (200.0 Sq.Yds)situated at Plot No: T-66, Locality: MAHADEVAPURAM RESIDENTIAL PROJECT PHASE-III, Survey No: 329/4 & 329/5, Gajularamaram(V), Gajularamaram Circle 26, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist) - Building Permission-Instant Approval issued - Reg

**Ref:**
1. Your Application dated: 03-10-2024
2. G.O.Ms.No.168, MA&UD, dt.07-04-2012 and its time to time amendments.

Your application for individual Residential building permission submitted in the reference cited has been sanctioned based on the Self Certification given by you as detailed below and subject to conditions mentioned therein:

| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT DETAILS | | | |
| 1 | Name | Smt MADDIRALA BHAGAWATH GEETHA | | |
| B | SITE DETAILS | | | |
| 1 | Survey No | 329/4 & 329/5 | Plot No | T-66 |
| 2 | Approved LRS | LRS/1407/699/C-15/NZ/GHMC/2008 | | |
| 3 | Street/Road | N/A | Locality | MAHADEVAPURAM RESIDENTIAL PROJECT PHASE-III |
| 4 | Village Name | Gajularamaram | | |
| 5 | Circle Name | Gajularamaram Circle 26 | | |
| 6 | Mandal Name | Quthbullapur | | |



పీపుల్స్ న్యూస్
www.peoplesnews.in
25 Apr 2025 - Page 3

మహదేవపురంలో
అక్రమ నిర్మాణం.!

అనుమతి G+2 నిర్మాణం G+4, పెంట్ హౌజ్. నోటీసులు ఇవ్వగలం.. నిర్మాణ పనులను ఆపలేం అంటున్న టౌన్ ప్లాన్.

### నోటీసుతో చేతులు దులుపుకున్న అధికారులు..!

అనేక ఫిర్యాదులు అందిన మేరకు మహదేవపురంలోని నవీన్ వైన్స్ సమీపంలో జరుగుతున్న అక్రమ నిర్మాణానికి ఎట్టకేలకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక నోటీసును అందజేసి చేతులు దులుపుకున్నారు. వాస్తవానికి నిరంతరాయంగా అక్రమ భవనం పనులు జరుగుతున్నప్పటికీ వారు ఆ పనులను నిలిపివేయకుండా నోటీసు అందజేసి, తదుపరి తమకేం సంబంధం లేనట్లు వ్యవహరిస్తు న్నారు. మొదటి నోటీసు అందజేసినప్పుడే అధికారులు అక్రమ నిర్మాణదారు డుతో కుమ్మక్కైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అధికారులు రెండవ నోటీస్ ఇచ్చేందుకు సిద్ధపడటం లేదని ప్రజలే అనుకుంటున్నారు.

### డిమాలేషన్ కు ప్రపోజల్ పెట్టాం !



మహదేవపురంలో జరుగుతు న్న అక్రమ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులను వివర ణ కోరగా ఆ నిర్మాణానికి డెమోలేషన్కు పంపించామని తప్పించుకునే మాటలు మాట్లాడుతున్నారు. వాస్తవానికి ఒక నోటీస్ అందజేసి డెమో లేషన్ టీంకు ఏ అధికారి ప్రపో జల్ చేయరు. అక్రమార్కులకు అండగా ఉండేందుకే డిమాలేషన్కు పంపించామని అధికారులే ప్రచారం చేయడం విడ్డూరంగా ఉంది. బాధ్యత కలిగిన అధికారులుగా జీతభత్యాలు తీసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి సహకరించాల్సిన వారు, ప్రభుత్వ నిధికే గండిపడేలా అక్రమ భవనాలు దగ్గర డబ్బులు వస్తువులు చేయడం వారి అవినీతికి నిదర్శనంగా కనిపిస్తుందని పలువురు వాపోతున్నారు. ఇంత జరుగుతున్న అధికారుల్లో ఇలాంటి చలనం లేకపోగా మరి తప్పించుకునే ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణం పై ఉక్కు పాదం మోపి ప్రభుత్వం నిధికి రాబడి పెంచేలా టిడిఆర్ ల రూపంలోనైనా పన్నులు వసూలు చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.



# దేశ రక్షణ మన భవిష్యత్తు సురక్షితంగా ఉండాలి అంటే బీజేపీని బలోపేతం చేయాలి

### కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి









**సరూర్ నగర్, ఏప్రిల్ 25, (పీపుల్స్ న్యూస్ ) :** దేశ రక్షణ మన భవిష్యత్తు సురక్షితంగా ఉండాలి అంటే భారతీయ జనతా పార్టీ నీ బలోపేతం చేయాలని స్థానిక కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అన్నారు. కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి ఖండిస్తూ చలించిపోయి మేము సైతం చేయూతను అందించాలి అన్న ఉద్దేశంతో శుక్రవారం సరూర్ నగర్ డివిజన్ అధ్యక్షులు నరసింహారెడ్డి మిట్టపల్లి ఆధ్వర్యంలో కార్పొరేటర్ ఆకుల శ్రీ వాణి సమక్షంలో బిజెపి లోకి శ్రావణి, దీప, స్వాతి, అనిల్, మాధవి, కమల సులోచన , ఇతరులు బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జై బాబు, పున్నాగోవర్ధన్, కబీర్ దాస్, నరసింహమూర్తి, ఎంఎన్ రావు, శ్రీశైలం గౌడ్, మహిళా మోర్చా నాయకురాలు శ్రావణి, సీత , ఇతర కార్యకర్తలు భాస్కర్,దిలీప్, వెంకటేష్, సురేష్ గౌడ్, రాజేష్, సందీప్, రమేష్, బి. రమేష్, కిషోర్ గౌడ్, బి. శ్రీకాంత్ , ఇతరులు పాల్గొన్నారు.

# పహాల్గమ్ లో జరిగిన దారుణ ఘటన దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి లోను చేసింది

### ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆర్గనైజేషన్ సభ్యులు జిటి. శ్యామ్




**వనపర్తి, ఏప్రిల్ 25, (పీపుల్స్ న్యూస్ ) :** పహాల్గమ్ లో జరిగిన దారుణ ఘటన దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి లోను చేసిందని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆర్గనైజేషన్ సభ్యులు జిటి. శ్యామ్ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన క్రూరమైన తీవ్రవాదుల దాడిలో 28 మంది అమాయక భారతీయులు ఇద్దరూ విదేశీయులు ప్రాణాలు కోల్పోయిన వారికి ఘన నివాళులర్పించి మరణించిన కుటుంబ బాధితులకు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి బాధిత కుటుంబ సభ్యులకు, మానసిక ధైర్యం తెలుపుతూ మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని రెండు నిమిషాల పాటు నివాళులు అర్పిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే బాధిత కుటుంబాల వారిని ఆదుకోవాలని కోరుతూ జమ్మూ కాశ్మీర్ లో ఇతర పర్యటక ప్రాంతలలో తీవ్రవాదులు భవిష్యత్తులో ఇటువంటి దుశ్చచర్యలకు పాలు పడకుండా దేశ భద్రతా పట్ల పటిష్ఠ మైన భద్రత చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రెసిడెంట్ సి. విశ్వం బాబు , వైస్ ప్రెసిడెంట్ గద్వాల ఆంజనేయులు, జిల్లా జనరల్ సెక్రటరీస్ గొర్ల శైలన్ కుమార్, ఏం. రాజు నాయక్ , సెక్రటరీస్ విఘ్నేశ్వర చారి, వీరపాగా సత్యం , మందడి శ్రీరామ్, జిల్లా ప్రచార కార్యదర్శి గంధం శివకుమార్ , పాల్గొన్నారు

# ఛలో వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్.



**అడ్డగుట్ట, ఏప్రిల్ 25, (పీపుల్స్ న్యూస్ ) :** ఛలో వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ 25సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు సంబంధిన గోడ పోస్టర్ ను శుక్రవారం అడ్డగుట్టలోని పలు ప్రాంతాల్లో గోడలకు కార్పొరేటర్ పార్టీశ్రేణులతో కలిసి అతికించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్




మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల కోసం పుట్టిన బిఆర్ఎస్ పార్టీ 25ఏళ్ల పండుగకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, సత్తయ్య గౌడ్, వసంత, మోహన్, రామస్వామి, నర్సింగ్, దేవయ్య, అల్లా బక్షీ, శ్రీరామ్ నాయక్,శంకర్, రామప్ప, నిఖిల్ పాల్గొన్నారు.

# పార్కులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్







**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 25, (పీపుల్స్ న్యూస్ ) :**
పార్కులు అన్యాక్రాంతం కాకుండా కనీసం చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ . ప్రగతి నగర్ లోని సర్వేనెంబర్ 178, 179 నందు దాదాపు రెండు ఎకరాల పైచిలుకు స్థలంలో పార్క్ ఉండేది. కానీ ప్రగతి సెంట్రల్ పాఠశాల వారు పార్కు స్థలాన్ని దశాబ్ద కాలంగా సొంత స్థలం లాగా ప్లే గ్రౌండ్ , బస్సులు ,టూ వీలర్స్ పార్కింగ్ గా వాడకంపై గత 2021 లో ఫిర్యాదు చేయగా అప్పటి కమిషనర్ పార్క్ స్థలానికి కాంపౌండ్ వాల్ , వాకింగ్ ట్రాక్ , గేటు పెట్టారన్నారు. గత సంవత్సర కాలంగా మళ్లీ ప్రగతి సెంట్రల్ స్కూల్ కు చెందిన బస్సులు ,టూ వీలర్స్ పార్క్ చేసుకోవడమీ కాకుండా, గతంలో కమిషనర్ గోపి అభివృద్ధిలో భాగంగా గేటు , వాకింగ్ ట్రాక్ వేసి అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్ మొత్తం ధ్వంసం చేయడమే కాకుండా పార్కులో మొత్తం మట్టితో నింపడం ,మళ్లీ అక్రమ పార్క నందు ప్రగతి సెంట్రల్ స్కూల్ వాహనాలు పార్క్ చేయడమే కాకుండా మెయిన్ గేటు




విరగొట్టడం , వినియోగంపై చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా పార్కును వినియోగించుకుంటున్న ప్రగతి సెంట్రల్ స్కూల్ పై చర్యలు తీసుకొని, పార్కు అభివృద్ధి చేయాలనీ ఆకుల సతీష్ డిమాండ్ చేశారు ప్రస్తుత నిజాంపేట కమిషనర్ తక్షణమే




స్పందించి సిమ్మింగ్ పూల్ ని వాడకంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ల స్వామి, అరుణ్ రావు, మధు, శివ కురుమూర్తి, రాజు, రవి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# పహాల్గామ్ దాడికి నిరసనగా జర్నలిస్టులు ర్యాలీ

### పాల్గొన్న జూబ్లీహిల్స్ జర్నలిస్టులు




**జూబ్లీ హిల్స్ : ఏప్రిల్ 25 (పీపుల్స్ న్యూస్)**కాశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యటనలో ఉన్న భారతీయులపై ఉగ్ర మూకలు చేసిన దాడిని ఖండిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో విధులు నిర్వహిస్తున్న వివిధ పత్రికల, టీవీ చానల్స్ జర్నలిస్టులు యూసఫ్ గూడా లోని కృష్ణ కాంత్ పార్కు దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉగ్రవాదుల చేతులలో అమరులైన 28 మంది భారతీయులను స్మరిస్తూ మౌనం పాటించారు. అనంతరం జర్నలిస్టులు మాట్లాడుతూ భారతీయులను పొట్టను పెట్టుకున్న ఉగ్రవాదులను విడిచిపెట్టకూడదన్నారు. ఇలాంటి సమయంలో రాజకీయ పార్టీలు, దేశంలో అధికారంలో ఉండే ప్రభుత్వాలు ఏకతాటిపై నిలిచి భారతదేశంలో ఇకపై ఉగ్ర ఛాయలు లేకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. తమను చంపొద్దు అంటూ కాళ్లు పట్టుకొని నరరూప రాక్షసుడును వేడుకున్న విడిచి పెట్టకుండా అతి కిరాతకంగా భార్య పిల్లలు ఎదుటే భర్తలను చంపడం ఉగ్రవాదుల పిరికితనం ఉన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో దేశ ప్రజలకు మరింత భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రముకులకు ఆర్థిక వనరులను అందిస్తున్న పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వేణు గోపాల్, ప్రసన్నకుమార్, సాయిరాం ప్రసాద్, హబీబ్, ఈశ్వర బాబు, కో పిల్ల శ్రీనివాస్, మహమ్మద్ జాకీర్ హుస్సేన్, ప్రశాంత్, శ్రీధర్ గౌడ్, సురేష్ శాసనాల, మురళీకృష్ణ , జమీల్ తో పాటు మరి కొందరు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

### ర్యాలీలో పాల్గొన్న సిఎం తదితరులు

**హైదరాబాద్,ఏప్రిల్25:**పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ ముక్తకంఠంతో నినదిస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పాక్ పై దౌత్యపరమైన దాడికి తెరలేపింది. దేశం మొత్తం పాక్ కు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది. ముష్కరుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఎంపి ఒవైసీ, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పర్యాటకులపై దాడి చేసి చంపడం తీవ్రమైన ఘటన.. అందరం ఒక్క–టై తీవ్రవాదంపై పోరాడాలి.. భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మద్దతు ఇవ్వాల్సిన సమయం ఇది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలి.. పార్టీలకు అతీతంగా పని చేయాలి.. తీవ్రవాదాన్ని అంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# వరుసగా రెండోరోజూ అదేపరిస్థితి

### నష్టాల్లో ముగసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై,ఏప్రిల్25:**భారత స్టాక్ మార్కెట్ సూచీలు వారాంతం శుక్రవారం)రెడ్ లో ముగిశాయి. మార్కెట్లు– నష్టాలతో ముగియడం వరుసగా ఇది రెండోరోజు. నిఫ్టీ 207.35 పాయింట్లు నష్టపోగా, సెన్సెక్స్ 588.90 పాయింట్లు పతనమైంది. అయితే, ఇవాళ ఐటీ స్టాక్స్ మెరుగ్గా రాణించడం విశేషం. ఐటీ– మినహా, మిగతా అన్ని రంగాలలో.. మీడియా, మెటల్, పీఎస్‌యూ, –టెలికాం, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, రియాల్టీ 2 నుంచి 3 శాతం క్షీణించాయి. బిఎస్ఈ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 2.5 శాతం నష్టపోయాయి. యాక్సిస్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, టెంట్ నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. లాభపడిన వాటిలో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్ఫోసిస్, టీ–సీఎస్, –టె–క్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఉన్నాయి. కొత్త డెరవేటివ్ సిరీస్ మొదలైన మొదటి రోజు మార్కెట్లు– బలహీనంగా ముగిశాయి. ప్రధానంగా భారత్ – పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా మార్కెట్లో నష్టాలు కనిపించాయి.

# పాక్ హ్యాకర్ల పన్నాగం

### ఆర్మీ కాలేజీ వెబ్‌సైట్ హ్యాక్

**న్యూఢిల్లీ,ఏప్రిల్25:**పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే ప్రయత్నంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. సింధు జలాల సరఫరాను కూడా నిలిపివేసింది. భారత్ తీసుకునే నిర్ణయాలతో పాకిస్తాన్ అతలాకుతలం అవుతోంది. అయితే ఇంత జరుగుతున్నా పాకిస్తాన్‌కు మాత్రం బుద్ధిరావటం లేదు. పాడు పనులు చేస్తూనే ఉంది. పాకిస్తాన్‌కు చెందిన కొందరు హ్యాకర్లు .. ఆర్మీకి చెందిన కాలేజీ వెబ్ సైట్‌ను హ్యాక్ చేశారు. ఆర్మీ వర్గాల సమాచారం ప్రకారం.. ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ–కి చెందిన ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వెబ్ సైట్‌ను పాకిస్తాన్‌కు చెందినట్లు–గా భావిస్తున్న కొందరు హ్యాకర్లు హ్యాక్ చేశారు. అంతేకాదు.. ' యూ ఆర్ హ్యాక్డ్ ' అంటూ వెబ్ సైట్ హోం పేజీలో ఓ మెసేజ్‌ను కూడా వదిలారు. అందులో 'టీ–మ్ ఇంసేన్ పాక్' అని ఉంది. ఈ నేపథ్యంలో ఆర్మీ వర్గాలు అప్రమత్తం అయ్యాయి. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీ–ం సాయం తీసుకుంటామని స్పష్టం చేశాయి. గతంలోనూ టీ–మ్ ఇంసేన్ పాక్ గ్రూపు సైబర్ దాడులకు పాల్పడినట్లు– తెలుస్తోంది. భారత ప్రభుత్వ, ఇతర వెబ్ సైట్లను హ్యాక్ చేయడానికి ఈ గ్రూపు ప్రయత్నించింది. 2023 జీ20 సమ్మిట్ సమయంలోనూ ప్రభుత్వ వెబ్ సైట్‌ను టార్గెట్ చేసినట్లు– తెలుస్తోంది. తరచుగా సైబర్ దాడులకు పాల్పడుతూ విఫలం అవుతూ వస్తోంది.

# శాంతిభద్రతలపై రాజీలేదు

### డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**కాకినాడ,ఏప్రిల్25** శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా.. పార్టీతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. కూటి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అలాగే సంక్షేమకార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకువెళ్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వ నాయకులమంతా సమన్వయంతో.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, మహిళలకు కుట్టు–మిషన్లు పంపిణీ చేశారు. పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రికి పునాదిరాయి వేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలో పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్లు– మంజూరు చేశామన్నారు. 30 పడకల ఆస్పత్రిని 100 పడకలకు పెంచుతున్నట్లు– చెప్పారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

# కేంద్ర నిర్ణయానికి సంపూర్ణ మద్దతు

### ప్రధాని మోడీతో సిఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ,ఏప్రిల్25** పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకునే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటుందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖుస్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖుస్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటు–ను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ– ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు– కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.

# కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 25:**కొల్లేరుపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన జరపాలని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి జస్టిస్ బీఆర్. గవాయి ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంపై తనిఖీ జరపాలని కేంద్ర సాధికార కమిటీకి సూచించింది. కొల్లేరులో ప్రైవేటు భూములను నోటిఫై చేయడంపై ప్రైవేటు మత్స్యకారుల సంఘం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొల్లేరు ప్రస్తుత స్థితిపై నివేదిక అందించాలని సీఈసీకి ఆదేశాలు ఇచ్చింది.

# ఆయిల్ ఫామ్ పంటతో రైతుకు మరింత ఆదాయం

**శంకరంపేట్ ఏప్రిల్ 26** ఆయిల్ పామ్ పంట సాగుతో రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని లివ్ పామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్ అన్నారు. శుక్రవారం గొట్టిముక్కుల గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి, మొక్క జొన్న, పత్తి పంటల్లో స్వల్పకాలికంగా ఆదా యాన్ని పొందుతున్నప్పటికీ దీర్ఘకాలికంగా రైతు ఆదాయం పెరగాలంటే తప్పనిసరిగా ఆయిల్పామ్ సాగుతోనే సాధ్యమని తెలి పారు. ప్రభుత్వం డ్రిప్ కు మరియు మొక్కలకు అధిక మొత్తంలో రాయితీలను ఇవ్వడం వలన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టాలని తెలిపారు.ఆయిల్ పామ్ పంట సాగు చేయడం వలన నాటిన మూడు సంవత్సరాల తరువాత నుండి 35 సంవత్సరాల వరకు నిరంతరాదాయం ప్రతి నెల కి



పొందవచ్చు. పంట సాగుకు ప్రభుత్వ రాయితీలు అనగా పంట సాగుకు కావాల్సిన డ్రిప్ ఎకరాకి %బాజ/జా% వాళ్ళకి 100% సబ్సిడీ. %దీజ / రాజ% వాళ్ళకి 90 % సబ్సిడీ అందించడం జరుగుతుంది. అలానే పంట సాగుకు ఒక ఆయిల్ పామ్ మొక్క కేవలం 20 రూపాయలకు మాత్రమే సబ్సిడీ లో పొందవచ్చు.ఏ పంటకి లేని విధంగా ఎకరానికి 4200 రూపాయలు ప్రతీ సంవత్సరం ఉద్యాన శాఖ అంతర పంటల సాగుకు అందిస్తుంది. పంట ఫలసాయం మధ్య దళారీలు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కంపెనీ వారిచే నేరుగా కొనుగోలు చేసిన తర్వాత 10 రోజుల్లో పేమెంట్ రైతుల ఖాతాలో నేరుగా జమ చేయబడుతుందని అంతర పంటల ద్వారా ఆదాయం (వరి తప్పించి ఏ పంట అయినా అంతర పంటగా వేసుకోవచ్చు) పొందవచ్చని తెలిపారు. సదస్సులో వ్యవసాయ విస్తరణ అధికారి వినీత్, సెక్రటరీ సంగమేశ్వర్ మరియు రైతులు పాల్గొన్నారు. ఆయిల్ పామ్ పంట పైన అసక్తి గల రైతులు సంప్రదించవలసిన నంబరు

# వికారాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది

**- కట్టుకున్న భార్య ను దారుణంగా హత్య చేసిన భర**

**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 26 పరిగి :** వికారాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది.వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో తన భార్య ను దారుణంగా హత్య చేసి తన ఇంట్లోనే ఆమెపై పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటన వికారాబాద్ జిల్లా దారూర్ మండలం రాజాపూర్ లో చోటుచేసుకుంది.ఇట్టి విషయాన్ని గమనించిన స్థానికులు,వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని




తన భార్యను ఎందుకు హత్య చేశాడని కోణంలో దర్యాప్తు చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు.విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తమన్నారు.పోలీసులు

# పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో

**- పరిగి లో భారీ ర్యాలీ - నిందితులను వెంటనే శిక్షించాలి**

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహెమూద్ అలీ**

**ఏప్రిల్ 26 పరిగి :** పట్టణలో పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ, దోషులను వెంటనే శిక్షించాలని కోరుతూ పరిగి ముస్లిం మత పెద్దల కమిటీ ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని జామియా మస్జిద్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు.మృతులకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..అనంతరం పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహెమూద్ అలీ, మాట్లాడుతూ..శాంతియుతమైన వాతావరణం కలిగిన కాశ్మీరులోనే కాకుండా దేశంలో




ఉగ్రవాదులు మతాల మధ్య చిచ్చు రేపడమే లక్ష్యంగా ఈ దుశ్చర్య కు పాల్పడినట్లు తెలిపారు.అన్ని మతాల వారు అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉండడం తీవ్రవాదులకు నచ్చక ఈ అరాచకానికి పాల్పడుతు న్నారని ఆయన మండి పడ్డారు.ఈ దుర్ఘటనలో చనిపోయిన అమాయకుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. కాశ్మీరులో పర్యాటకులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటువంటి ఘటనలు పునావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పరిగి మస్జిద్ కమీటి ప్రెసిడెంట్ అబ్దుల్ మోయిజ్, వైస్ ప్రెసిడెంట్ సమీ పటేల్, ట్రెజరర్ పాషాబాయ్, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలి, మునీర్, సయ్యద్ అయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆర్థిక అభివృద్ధికి కొనుగోలు కేంద్రాలు తోడ్పాటు

**శంకరంపేట ఏప్రిల్ 26** రైతుల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యంగా పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేది ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలని పెద్ద శంకరంపేట పిఎసిఎస్ చైర్మన్ సిద్ధ సంజీవరెడ్డి అన్నారు శుక్రవారం పెద్ద శంకరంపేట మండలం చీలపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారుఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు గిట్టుబాటు ధరను అందించి పంటలను కొనుగోలు చేస్తామని దొడ్డు రకం వడ్లకి ప్రభుత్వ మద్దతు ధర.2320/మరియు జొన్నలకు 3371 రూపాయలతో కొనుగోలు చేస్తామని



పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్ నారాయణ గౌడ్ దాచ సంగమేశ్వర్ పెరుమాండ్ల గౌడ్ పిఎసిఎస్ సీఈవో రవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# గాగిల్లాపూర్ లో వ్యవసాయ కళాశాల స్థాపనకు స్థల పరిశీలన

**శంకరపట్నం/ ఏప్రిల్ 25** మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంలో సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయతలపెట్టిన నేపథ్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనూ చౌదరి, సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి అలుగు వర్షిని, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శుక్రవారం ఆ గ్రామాన్ని సందర్శించి స్థల పరిశీలన చేశారు. కళాశాలకు కేటాయించిన స్థలం చుట్టూ తిరిగి ఎక్కడెక్కడా భవన నిర్మాణాలు చేపట్టాలో, ఎక్కడెక్కడ ఎలాంటి వసతులు కల్పించాలనే విషయమై చర్చించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులతో మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలకు పాలనాపరమైన అనుమతులు లభించాయని, మే మాసంలో భూమి పూజ చేసేలా భవన నిర్మాణాల పనులు చేపట్టేందుకు వెంటనే టెండర్లు పిలిచి వెనువెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. అంతే కాకుండా నిర్దేశిత గడువులోగా భవన నిర్మాణాలు పూర్తిచేసేలా చూడాలన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్, బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి కి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కృతజ్ఞతులు తెలిపారు.బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ లో వ్యవసాయ కళాశాల స్థాపనకు దాదాపు వంద ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లతో కళాశాల భవనాలు, భవన సముదాయాలు నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, భవన నిర్మాణాలకు తొలి విడతగా రూ.47 కోట్ల రూపాయలు మంజూరు చేయనున్నది. గతంలో 2023-24 విద్యా సంవత్సరంలో సిద్ధిపేట డిగ్రీ కాలేజీలో నాలుగేళ్ల బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సును ప్రారంభించారు.



ఆ తర్వాత అక్కడే అగ్రికల్చర్ డిపార్ట్ మెంట్ కింద మరో కాలేజీ మంజూరు కావడంతో, దాన్ని జగిత్యాలలోని సాంఘిక సంక్షేమ మహిళా కాలేజీకి మార్చారు. ఈ కళాశాలను కోరుట్లలోని ప్రభుత్వ భవనంలో కొనసాగించారు. అయితే అప్పటి ప్రభుత్వం వ్యవసాయ కళాశాలను మంజూరు చేసిందే తప్ప దానికి యూనివర్సిటీ గుర్తింపును కల్పించే విషయాన్ని పూర్తిగా విస్మరించింది. దీంతో వ్యవసాయ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కళాశాలకు యూనివర్సిటీ గుర్తింపు లేక, ఏ యూనివర్సిటీ అటానమస్ కింద పరీక్షలు రాయాలో తెలియని సందిగ్ధంలో విద్యార్థులు కొట్టుమిట్టాడే వారు. ఇలాంటి తరుణంలో సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ మహిళా కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను గురుకులాల కార్యదర్శి అలగు వర్షిణి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో ఆయన చొరవ తీసుకొని కమిటీ వేసి వ్యవసాయ కళాశాలకు కాలేజీ గుర్తింపునకు అవసరమైన అన్ని



చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. కమిటీ సిఫారసుల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజేటీఎస్ఏయూ) ఈ కళాశాలకు గుర్తింపు ఇచ్చింది. ఈ క్రమంలోనే కోరుట్లలో కొనసాగుతున్న వ్యవసాయ కళాశాలను మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు బెజ్జంకి మండలానికి తరలించిన విషయం తెలిసిందే.

ఈ స్థల పరిశీలనలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గ దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఎఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులుచెప్యాల శ్రీనివాస్ గౌడ్, బైరి సంతోష్,నర్సయ్య, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బండారి రమేశ్ పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ వాకర్స్ ఔదార్యం.



**బత్తిని మహేష్ కుటుంబానికి 25వేలు అందజేత**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 25 :** సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన క్యాన్సర్ బాధితుడు బత్తిని మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, నిరుపేద కుటుంబం కాగా బత్తిని మహేష్ కుటుంబం బజారున పడకూడదన్నలక్ష్యంతో సుల్తానాబాద్ వాకర్స్ తమ ఔదార్యాన్ని చాటి చెప్పి, బత్తిని మహేష్ కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా 25 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండునుశుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్,కొమురవెల్లి భాస్కర్, చొప్పరి సుమన్, రిటైర్డ్ హెచ్ఎం రాజేంద్ర ప్రసాద్, మల్లేశం, ఉల్లంగుల శ్రీనివాస్, కొలిపాక రవీందర్, కందు నూరి కుమార్, కామని వెంకటేష్, నిట్టూరి శ్రీనివాస్, రామకృష్ణ, వేణు, ఎలిగేటి రమేష్, స్వామి, జాన్వి, పరుశరాములు, దూడం లింగమూర్తి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ




**సుల్తానాబాద్, ఏప్రిల్ 25 :** పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శ్రీ ధర్మశాస్త్ర గోశాల, హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.మృతులకు సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅ తిథిగా బిజెపి కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ మంగళవారం పహల్గాం లో హిందూ పర్యటకులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, మనదేశంలో ఉంటూ సంఘవిద్రోహ చర్యలకు పాల్పడేవారికి భారత దేశంలో ఉండే అర్హత లేదని అన్నారు. హిందువులందరూ ఏకధాటిపైకి వచ్చి సమస్యను పరిష్కరించుకోవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర గోశాల అధ్యక్షులు బండారి సూర్య,బిజెపి మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, తుమ్మ రాజ్ కుమార్, గుండ రవీందర్,పెదోట పృథ్వీరాజ్, సంపత్, చందు, ఎల్లంకి రాజన్న, ప్రణయ్ , రాకేష్, వంశీ , శ్రీనివాస్ , శ్రీకాంత్ ,నిశాంత్, క్రాంతి, భాగ్యలక్ష్మి, రమాదేవి, కళావతి ,అలేఖ్య ,అఖిల, సృజన, స్పందన, పూజిత, హిందూ వాహిని ఉయ్యకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి జూనియర్ బాల, బాలికల సాఫ్ట్ బాల్ పోటీలు

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 25:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాల మైదానంలో ఈనెల 27 ఆదివారం సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల,బాలికల సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి భాష బోయిన వాసు తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు హాజరుకావాలని,క్రీడాకారులు 1-1-2008 నుండి 31-12-2010 మధ్య జన్మించిన వారై ఉండాలని అన్నారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు మే నెల 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు



జగిత్యాల జిల్లా స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

# గులాబీ పండుగను విజయవంతం చేయాలి



**రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ఏప్రిల్ 25:** ఈ నెల 27 వ తేదిన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే 25 వసంతాల గులాబీ పండుగను విజయవంతం చేయాలని గులాబీ జెండాను గుండెకు హత్తుకుందామని,ఊరు, వాడా ఉప్పెనలా కదిలి ఓరుగల్లు మహా సభను విజయవంతం చేద్దామని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్క్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 24ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రస్థానాన్ని రజతోత్సవ సభలో చర్చించడం జరుగుతుందని కనీవినీ ఎరుగని రీతిలో పండగ వాతావరణంలో కుంభమేళా తరహాలో కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రామగుండం నియోజకవర్గం నుంచి ఐదు వేల మంది,ఈ సభకు తరలి వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్న సమయంలో బషీర్బాగ్లో రైతుల మృతికి నిరసనగా ఆనాడు డిప్యూటీ స్పీకర్ గా ఉన్న కెసిఆర్ తన పదవికి రాజీనామా చేసి, పార్టీ ని స్థాపించి 14 ఎళ్ల అలుపెరని పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికి నెంబర్ వన్ గా నిలిచింది అని ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కుతుందన్నారు. పదేళ్ల ప్రగతి ప్రస్థానం వెనక్కి పోయిందని తెలంగాణ ప్రజలు దిగాలు పడుతున్నారని, అని కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని తెలంగాణ ప్రజలంతా కోరుతున్నట్టు ఆయన తెలిపారు. రామగుండం నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కార్మికులు అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలి వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఈ విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మురళీధర్ రావు, గోపు అయులయ్య యాదవ్, రవీందర్, శ్రీనివాస్, కృష్ణవేణి, శ్రీనివాస్, జనగామ కవితా, సరోజిని,తోట వేణు, శ్రీనివాస్ ,అచ్చవేణు,తిరుపతి, శ్రావణ్, వెంకటేష్ , జక్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరి రంగన్ సేవలు నిరుపమానం

## నివాళి అర్పించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్25:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ చైర్మన్, పద్మ విభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ మృతి పట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. భారతీయ అంతరిక్ష పరిశోధనా రంగంలో కస్తూరి రంగన్ విశేష సేవలు అందించారని ఆయన గుర్తు చేసుకున్నారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో చైర్మన్గా, ముఖ్యంగా పిఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ ప్రయోగాల్లో ఆయన పోషించిన పాత్ర దేశం మరిచిపోదని సిఎం పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, జేఎన్యూ వైస్ ఛాన్సలర్గా, కేంద్ర ప్రభుత్వ అంతరిక్ష విభాగం కార్యదర్శిగా, ప్రణాళికా సంఘం సభ్యుడిగా అనేక పదవుల్లో విశేష సేవలు అందించిన డాక్టర్ కస్తూరి రంగన్ మృతి దేశానికి లోటని, ఒక గొప్ప ఖగోళ శాస్త్రవేత్తను దేశం కోల్పోయిందని సిఎం రేవంత్ పేర్కొన్నారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని సిఎం రేవంత్ ప్రార్థించారు. వారి కుటు-ంబ సభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతిని తెలియజేశారు.

# ప్రశాంతంగా జరుగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు

**జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి**

**పెద్దపల్లి ప్రతినిధి,ఏప్రిల్ 25 :** జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:00, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్స్ లలో ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి %ఢ% ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని , ఎస్.ఎస్.సి కు 1 పరీక్షా కేంద్రం, ఇంటర్మీడియట్ కు 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. సందర్శించారని తెలిపారు. 10వ తరగతి పరీక్షకు 2 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా ఒక్క విద్యార్థి హాజరయ్యారని, ఇంటర్ పరీక్షకు 496 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 444 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాల్ ప్రాక్టీస్ జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మ్యాచ్ స్వరూపాన్నే మార్చి పడేసిన జోష్ హాజిల్‌వుడ్



ఐపీఎల్ 2025 42వ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడ్డాయి. దాదాపు రాజస్థాన్ గెలుపు ఖాయం అయిన మ్యాచ్ లో కీలక సమయంలో వికెట్లు కోల్పోయి రియాన్ పరాగ్ టీమ్ మ్యాచ్ ను కోల్పోయింది. ముందు బ్యాటింగ్ లో, ఆ తర్వాత కీలక సమయంలో సూపర్ బౌలింగ్ తో వికెట్లు పడగొట్టి ఆర్సీబీ 11 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ అందుకుంది. ఐపీఎల్ 2025 42వ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రాజస్థాన్ రాయల్స్‌ను 11 పరుగుల తేడాతో ఓడించి ఆరో విజయాన్ని అందుకుంది. ఐపీఎల్2025లో తమ హెూం గ్రౌండ్ లో ఆర్సీబీ తమ తొలి విజయాన్నినమోదుచేసింది. ఈ సీజన్‌లో చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరుకు ఇది తొలి విజయం. మరోవైపు, రాజస్థాన్ వరుసగా 5 మ్యాచ్ లలో ఓడిపోయింది. చివరి ఓవర్లలో జోష్ హాజిల్‌వుడ్ అద్భుతంగా బౌలింగ్ చేసి వరుసగా వికెట్లు పడగొట్టి ఆర్సీబీకి విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన రాజస్తాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 205 పరుగుల భారీ స్కోరు చేసింది. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్థాన్ బ్యాట్స్‌మెన్ 194 పరుగులు మాత్రమే చేయగలిగారు.మ్యాచ్‌ను మలుపు తిప్పిన జోష్ హాజిల్‌వుడ్ఆర్సీబీ ఉంచిన భారీ టార్గెట్ ఛేదించే క్రమంలో రాజస్థాన్ రాయల్స్ చివరి ఓవర్ వరకు పట్టుబిగించింది. మ్యాచ్‌లో బలమైన జట్టుగా కనిపించింది. కానీ చివరి ఓవర్లలో బ్యాటింగ్ వైఫల్యం కారణంగా వరుసగా వికెట్లు జారవిడుచుకుని మ్యాచ్ ను కోల్పోయింది. ముఖ్యంగా జోష్ హేజిల్‌వుడ్ వేసిన ఇన్నింగ్స్‌లోని 19వ ఓవర్ మ్యాచ్‌లో నిర్ణయాత్మకంగా నిలిచింది. ఆ ఓవర్‌లో జోష్ హాజిల్‌వుడ్ కేవలం ఒక పరుగు మాత్రమే ఇచ్చి ధ్రువ్ జురెల్ (47) పెద్ద వికెట్‌తో సహా రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో హాజిల్‌వుడ్ 4 వికెట్లు పడగొట్టాడు. కృనాల్ పాండ్యా రెండు వికెట్లు పడగొట్టగా, భువనేశ్వర్ కుమార్, యశ్ దయాల్ తలా ఒక వికెట్ తీసుకున్నారు.యశస్వి జైస్వాల్ తుఫాను ఇన్నింగ్స్ ఆడి రాజస్థాన్ కు గొప్ప ఆరంభాన్ని అందించాడు, కానీ మిడిల్ ఆర్డర్ దానిని సద్వినియోగం చేసుకోలేకపోయింది. యశస్వి 19 బంతుల్లో 7 ఫోర్లు, మూడు సిక్సర్లతో 49 పరుగులు చేశాడు. నితీష్ రాణా (28), రియాన్ పరాగ్ (22), సిమ్రాన్ హెట్మె యర్ (11) భారీ స్కోర్లు చేయలేక పోయారు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 16 పరుగులు చేసి ఔటయ్యాడు.టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 200 పరుగుల మార్కును దాటడంలో విరాట్ కోహ్లీ, దేవ్‌దత్ పడిక్కల్ కీలక పాత్ర పోషించారు. కోహ్లీ 42 బంతుల్లో 70 పరుగులు సాధించగా, పాడిక్కల్ కూడా వేగంగా బ్యాటింగ్ చేసి కేవలం 27 బంతుల్లోనే 50 పరుగులు చేశాడు. కోహ్లీ ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. పాడిక్కల్ 185 స్ట్రైక్ రేట్‌తో 4 ఫోర్లు, 3 సిక్సర్లు బాదాడు.చివరలో టిమ్ డేవిడ్ 23 పరుగులు, జితేష్ శర్మ 10 బంతుల్లో 20 పరుగులు సాధించారు. రాజస్థాన్ తరఫున సందీప్ శర్మ 2 వికెట్లు తీసిన అత్యంత విజయవంతమైన బౌలర్ గా నిలిచాడు. జోఫ్రా ఆర్చర్, వనిందు హసరంగా తలా ఒక వికెట్ తీసుకున్నారు

# రాజస్థాన్ రాయల్స్ పై ఆర్సీబీ థ్రిల్లింగ్ విక్టరీ



ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ వరుసగా గెలుపు ముంగిట బోల్తా పడుతోంది. ఆరంభం నుంచి అద్భుతంగా బ్యాటింగ్ చేసి విజయానికి సింగిల్ డిజిట్ పరుగులు అవసరమైన సమయంలో బోల్తా పడుతున్నారు. చివరి ఓవర్లలో లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడిపోయిన రాజస్థాన్ రాయల్స్.. మరో మ్యాచ్ ను కూడా కోల్పోయింది. ఇప్పుడు ఆర్సీబీలో చేతిలో ఆర్ఆర్ 11 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఐపీఎల్ 2025 41వ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడ్డాయి. ఆర్ఆర్ కెప్టెన్ రియాన్ పరాగ్ టాస్ గెలిచిన బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో మొదట బ్యాటింగ్ కు దిగింది ఆర్సీబీ. ఓపెనర్లు ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీలు మంచి ఆరంభం అందించారు.ఫిల్ సాల్ట్ 26 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన దేవదత్ పడిక్కలు అద్భుతమైన బ్యాటింగ్ తో హాఫ్ సెచరీ కొట్టాడు. తన ఇన్నింగ్స్ లో అతను 4 ఫోర్లు, 3 సిక్సర్లు బాదాడు. విరాట్ కోహ్లీ 70 పరుగుల ఇన్నింగ్స్ లో 8 ఫోర్లు, 2 సిక్సర్లు బాదాడు. టిమ్ డేవిడ్ 23, జితేష్ శర్మ 20 పరుగులు చేయడంతో ఆర్సీబీ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. 206 పరుగుల భారీ టార్గెట్ తో సెకండ్ బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ కు ఓపెనర్లు యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీలు మంచి ఆరంభం అందించారు. 16 పరుగులు చేసి వైభవ్ అవుట్ అయ్యాడు. మరో ఎండ్ లో ఉన్న జైస్వాల్ సునామీ రేపాడు. సూపర్ బ్యాటింగ్ తో అదరగొట్టాడు. కేవలం 19 బంతుల్లోనే 49 పరుగులు తన ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు, 3 సిక్సర్లు బాదాడు. నితీస్ రానా 28, రియాన్ పరాగ్ 22, ధ్రువ్ జురేల్ 47 పరుగులు ఇన్నింగ్స్ ఆడారు. ఆర్ఆర్ బ్యాటింగ్ సమయంలో 19 ఓవర్ బౌలింగ్ చేసిన జోస్ హాజిల్ వుడ్ వరుసగా రెండు వికెట్లు తీసుకుని మ్యాచ్ ను బెంగళూరు వైపు మార్చాడు. 18.3 బంతికి ధ్రువ్ జురేల్, 18.4 బంతికి జోఫ్రా ఆర్చర్ అవుట్ చేశాడు. 2 వికెట్లతో పాటు కేవలం 1 పరుగు మాత్రమే ఇచ్చి జోస్ హాజిల్ వుడ్ మ్యాచ్ ను మలుపు తిప్పాడు. ఆర్సీబీ అద్భుతమైన బౌలింగ్ తో ఆర్ఆర్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 194 పరుగులు మాత్రమే చేసింది. దీంతో 11 పరుగుల తేడాతో ఓడిపోయింది.

# మ్యూచువల్ ఫండ్‌ను కాలిక్యులేటర్‌తో ఎలా జత చేయాలి



నేటి ప్రపంచంలో పెట్టుబడి పెట్టడం సంక్లిష్టతతో కూడుకున్నది.. మన పెట్టుబడులపై స్పష్టత ఉండాల్సిన అవసరం ఉంది. మీ ఆర్థిక నిర్ణయాలకు మార్గనిర్దేశం చేయడానికి మరిన్ని సాధనాలు అందుబాటులో ఉన్నందున మీ సంపదను పెంచుకోవడానికి మీరు ఇకపై ఆర్థిక నిపుణుడిగా ఉండవలసిన అవసరం లేదు. రోజువారీ పెట్టుబడిదారులకు అత్యంత శక్తివంతమైన మరియు అందుబాటులో ఉండే ఎంపికలలో ఒకటి మ్యూచువల్ ఫండ్. దీన్ని డిజిటల్ ఎంఎఫ్ కాలిక్యులేటర్‌తో పాటు ఉపయోగించినప్పుడు ఈ పెట్టుబడి మీ ఆర్థిక లక్ష్యాలను ప్లాన్ చేయడంలో, కట్టుబడి ఉండటంలో మరియు ట్రాక్‌లో చేయడంలో మీకు సహాయపడుతుంది. మీరు ఇంటి కోసం పొదుపు చేస్తున్నా, పదవీ విరమణ నిధిని నిర్మిస్తున్నా, లేదా మీ పిల్లల విద్యను ప్లాన్ చేస్తున్నా, మ్యూచువల్ ఫండ్‌లు ఎలా పనిచేస్తాయో అర్థం చేసుకోవాలి. సంభావ్య రాబడిని ఎలా లెక్కించాలో తెలుసుకుంటే మీరు ఆర్థిక స్వాతంత్ర్యానికి ఒక అడుగు దగ్గరగా తీసుకెళ్లవచ్చు.మ్యూచువల్ ఫండ్‌లను అర్థం చేసుకోండిమ్యూచువల్ ఫండ్ అనేది వివిధ పెట్టుబడిదారుల నుండి సేకరించిన వృత్తిపరంగా నిర్వహించబడే డబ్బు సమూహం. నిర్వాహకులు ఈ నిధులను స్టాక్‌లు, బాండ్‌లు లేదా డబ్బు మార్కెట్ సాధనాలు వంటి వివిధ ఆస్తులలో పెట్టుబడి పెడతాడు, ఇది ఫండ్ యొక్క లక్ష్యాన్ని బట్టి ఉంటుంది.ఎంఎఫ్ కాలిక్యులేటర్ అనేది పెట్టుబడిదారులు తమ పెట్టుబడి కాలక్రమేణా ఎంత పెరుగుతుందో అంచనా వేయడానికి సహాయపడే సరళమైన, ప్రభావవంతమైన సాధనం. ఇది మీ ప్రణాళిక ప్రక్రియకు స్పష్టత మరియు నిర్మాణాన్ని తెస్తుంది.సాధారణంగా రెండు రకాల మ్యూచువల్ ఫండ్ కాలిక్యులేటర్లు ఉన్నాయి:1. కాలిక్యులేటర్‌మీరు స్థిర మొత్తాన్ని (నెలవారీగా) క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేసినప్పుడు ఉపయోగించబడుతుంది. ఇచ్చిన రాబడి రేటు ఆధారంగా, ఒక నిర్దిష్ట వ్యవధి ముగింపులో మీ పెట్టుబడి యొక్క అంచనా విలువను ఇది మీకు చూపుతుంది.2. లంప్సమ్ కాలిక్యులేటర్‌మీరు ఒకేసారి మొత్తాన్ని పెట్టుబడి పెట్టినప్పుడు ఉపయోగించబడుతుంది. ఎంచుకున్న వ్యవధిలో మీ పెట్టుబడి యొక్క భవిష్యత్తు విలువను ఇది మీకు చూపుతుంది. ముఖ్యంగా ఎంఎఫ్ కాలిక్యులేటర్లు మీకు విశ్వాసాన్ని ఇస్తాయి. ఊహించడం లేదా ఆశించడం కంటే మీరు స్పష్టమైన ప్రణాళికతో పెట్టుబడి పెడుతున్నారు. ఉదాహరణకు ప్రియ కుమార్తె కళాశాల విద్యకు నిధులు సమకూర్చడానికి 8 సంవత్సరాలలో రూ.10 లక్షలు సేకరించాలనుకుంటున్నారని అనుకుందాం. నెలకు ఎంత పెట్టుబడి పెట్టాలో ఆమెకు తెలియదు. మ్యూచువల్ ఫండ్ ప్లాట్‌ఫామ్‌ను సందర్శించి కాలిక్యులేటర్‌ను ఉపయోగించారంటే పూర్తి వివరాలు తెలుస్తాయి. ఆ ఒక్క ఇన్‌పుట్‌తో ప్రియకు ఇప్పుడు ఒక రోడ్‌మ్యాప్ ఉంది. ఆమె తన లక్ష్యాన్ని చేరుకోవడానికి ట్రాక్‌లో ఉందని తెలుసుకుని స్పష్టత ఉండవచ్చు.

# ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలనుకునే యువతకు వంశీ జీవితం నిజమైన స్ఫూర్తి



తూర్పు గోదావరి జిల్లాలోని మారుమూల గ్రామం సామాన్య కుటుంబంలో జన్మించిన వంశీ అందుకూరి జీవితం, కష్టాలను ఎదుర్కొంటూ కలల్ని సాకారం చేసుకున్న ఓ స్ఫూర్తిదాయక ప్రయాణం. ఆర్థిక సమస్యలు ఎదురైనా, విశాఖపట్నం, హైదరాబాద్‌లో విద్యను పూర్తిచేసిన వంశీ, మొబైల్ యాప్ టెస్టింగ్‌తో కెరీర్‌ను ప్రారంభించాడు. తరువాత వెబ్, మొబైల్ డెవలప్‌మెంట్‌లో నైపుణ్యం పెంచుకుని, తన కలలను నిజం చేసుకోవాలని నిర్ణయించుకుని వ్యాపార రంగంలోకి అడుగుపెట్టాడు. ఈ రోజు సాంకేతికత, మీడియా, ఆటోమోటివ్ రంగాల్లో అంతర్జాతీయ గుర్తింపు పొందిన వంశీ, యువతకు ప్రేరణగా నిలుస్తున్నాడు.టెక్ వరల్డ్‌లో ట్రెండ్‌సెట్టర్ వన్‌సీ టెక్నాలజీస్: 2018లో తన స్వంత సాఫ్ట్‌వేర్ కంపెనీని ప్రారంభించిన వంశీ, తన విజన్‌ను మరింత విస్తృతం చేస్తూ 2021లో దాన్ని వన్‌సీ టెక్నాలజీస్‌గా మళ్ళీ బ్రాండింగ్ చేశాడు. తక్కువ సమయంలోనే ఈ సంస్థ అంతర్జాతీయ స్థాయికి ఎదిగి, ప్రస్తుతం దుబాయ్, మలేషియా, థాయ్‌లాండ్, కంబోడియా, యూరప్, కెనడా, అమెరికా తదితర దేశాల్లో సేవలు అందిస్తూ.. 48కు పైగా ప్రముఖ సంస్థలకు సర్వర్ సర్వీసులు ఇస్తోంది. టెక్ రంగంలో భారత యువత ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పిన వంశీ, యువ టెక్ లీడర్‌గా గుర్తింపు పొందాడు.బ్రాండ్‌లకు గ్లోబల్ గ్లామర్ వన్‌సీ మీడియా:వంశీకి బ్రాండ్‌లను జనాలకు చేరువ చేయడంలో ఉన్న టాలెంట్ గురించి తెలిసే వన్‌సీ మీడియాని స్టార్ట్ చేశాడు. ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా జరిపిన ఈవెంట్స్‌తో అందరి చూపును తనవైపు తిప్పుకుంది:ఈ ఈవెంట్స్ ద్వారా వన్‌సీ మీడియా, బ్రాండ్‌లను ఆకర్షణీయంగా చూపడంలో, జనాలతో కనెక్ట్ అవడంలో కొత్త ఒరవడిని సెట్ చేసింది. వంశీ ఈ రంగంలో తన క్రియేటివిటీని అద్భుతంగా చూపించాడు.కార్లకు స్టైల్ రివల్యూషన్ ఏక్సిల్ ఏస్తటిక్స్:చిన్ననాటి నుంచే స్పీడ్ కార్లపై ఆసక్తితో ఉన్న వంశీ, తన ప్యాషన్‌ని వ్యాపారంగా మలిచే దిశగా అడుగులు వేశాడు. హైదరాబాదులో ప్రారంభించిన "ఏక్సిల్ ఎస్తెటిక్స్" కంపెనీ, కారు మోడిఫికేషన్ రంగంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటోంది. ప్రస్తుతం భారతదేశంతో పాటు దుబాయ్, యూరప్, అమెరికా మార్కెట్లలో విస్తరించేందుకు వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందిస్తోంది.ఏక్సిల్ ఎస్తెటిక్స్ ప్రత్యేకతలలో అడ్వాన్స్‌డ్ సస్పెన్షన్ సిస్టమ్స్, షాక్‌ప్రూఫ్ బంపర్స్, లగ్జరీ ఇంటీరియర్స్, ఆల్–టెరైన్ వెహికల్ మేకోవర్స్ వంటి హైఎండ్ కస్టమైజేషన్లు ఉన్నాయి. వంశీ తన ఇంజినీరింగ్ నైపుణ్యాన్ని స్టైలిష్ డిజైన్‌తో మిళితం చేసి, కార్ మోడిఫికేషన్ రంగంలో కొత్త ట్రెండ్‌కి ఆవిష్కర్తగా నిలిచాడు. ప్యాషన్‌ను ప్రొఫెషన్‌గా మార్చిన వంశీ, యూత్‌కి ప్రేరణగా మారుతున్నాడు. మహిళలకు అండగా "యూనిటీ డ్రైవ్" మిషన్:వ్యాపార విజయాల్లో ముందున్న వంశీ సమాజానికి సేవ చేయాలన్న ఆలోచనతో "యూనిటీ డ్రైవ్" అనే రోడ్‌షోను ప్రారంభించాడు. ఏక్సిల్ ఎస్తెటిక్స్, వన్‌సీ మీడియా సంస్థలతో కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, మహిళలను శక్తివంతంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తోంది. మహిళల్లోని ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించడం ద్వారా వారి సత్తాను ప్రపంచానికి చాటి చెబుతుందనే లక్ష్యంతో ఇది ముందుకెళ్తోంది. చదువు, మెంటార్షిప్, ఆర్థిక స్వాతంత్ర్యానికి అవసరమైన అవకాశాలు కల్పించడంలో కూడా ఇది విశేషంగా దృష్టి సారిస్తోంది.వర్క్‌షాపులు, అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచే దిశగా యూనిటీ డ్రైవ్ కొనసాగుతోంది. ఈ ఆవిష్కరణాత్మక సామాజిక ప్రయత్నం ద్వారా వంశీ కేవలం వ్యాపార విజేతగానే కాకుండా, సమాజాన్ని దిశానిర్దేశం చేసే నాయకుడిగా కూడా నిలుస్తున్నాడు. ఈ ప్రయాణం ఇప్పుడు యువతకు మాత్రమే కాదు, సామాజిక మార్పు కోరుకునే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా మారుతోంది.యువతకు స్ఫూర్తిగా వంశీ విజయం:ఒక చిన్న గ్రామం నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగిన వంశీ అందుకూరి జర్నీ, యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. వన్‌సీ టెక్నాలజీస్ ద్వారా టెక్ రంగంలో వినూత్న ఆవిష్కరణలు, వన్‌సీ మీడియా ద్వారా బ్రాండింగ్‌లో నూతన దిశ, ఏక్సిల్ ఎస్తెటిక్స్‌తో కార్ల డిజైన్‌లో స్టైల్‌కు కొత్త రూపు ఇచ్చాడు.

## 78 వేల ఏళ్లయినా కశ్మీర్ లో మి.మీ. కూడా కదల్చలేరు



క్రికెట్ కెరీర్ లో ఎందరో పాకిస్థానీ బౌలర్లను చీల్చి చెండాడిన దిగ్గజ బ్యాట్స్ మన్ సునీల్ గావస్కర్.. పహల్గాం ఘటన మీద ఉగ్రవాదులను చెడుగుడు ఆడారు.పహల్గాం.. పహల్గాం.. పహల్గాం.. నాలుగు రోజుల నుంచి ఒకటే చర్చ.. వేసవి ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు కశ్మీర్ లోని ఈ ప్రాంతానికి వెళ్లిన పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దారుణ మారణకాండతో భారత దేశం రగిలిపోతోంది.. ఏకంగా 26 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోవడంతో దేశమంతా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి.. దీనికి ప్రతీకారం ఎప్పుడా? అని ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఐపీఎల్ మ్యాచ్ లకు కామెంటేటర్ గా వ్యవహరిస్తున్న భారత దిగ్గజ బ్యాట్స్ మన్ సునీల్ గావస్కర్ ఘాటుగా స్పందించారు.వేదిక ఏదైనా.. ప్రదేశం ఎక్కడైనా సరే.. భారత దేశ ప్రయోజనాల గురించి గొంతు ఎత్తే సునీల్ గావస్కర్ పహల్గాం ఘటనపైనా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం బెంగళూరు చిన్నస్వామి మైదానంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ అనంతరం కామెంటేటర్ గా ఉన్న గావస్కర్ స్పందించారు.భారత్ కు స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏళ్ల నుంచి ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇస్తున్నవారు అంగుళం కూడా కదలించలేకపోయారని గావస్కర్ అన్నారు. ముందుముందు కూడా ఇదే పరిస్థితి ఉంటుందని పరోక్షంగా పాకిస్థాన్ కు చురకలు వేశారు.పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి గావస్కర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. భారతీయులను కలచి వేసిన ఈ ఘటన నేపథ్యంలో.. ఉగ్రవాదులు, వారికి మద్దతుగా నిలిచేవారికి గావస్కర్ ఒక ప్రశ్న వేశారు. ఏం సాధించడానికి ఇదంతా? 78 ఏళ్లలో మిల్లీ మీటర్ భూమినైనా కదల్చలేని మీరు.. మరో 78 వేల సంవత్సరాల తర్వాతైనా ఏమీ చేయలేరని వ్యాఖ్యానించారు.

## ఐపీఎల్-18 10వ ప్లేస్ కోసం ఆ 2 జట్ల మ్యాచ్..



ఒక జట్టు ఐదుసార్లు చాంపియన్.. ఐదుసార్లు రన్నరప్.. ఒక జట్టు రెండుసార్లు చాంపియన్.. ప్రస్తుతం రన్నరప్.. మరి ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రస్తుత సీజన్ లో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ అంటే ఎలా ఉంటుంది..? కనీసం వీటిలో ప్లేఆఫ్స్ చేరేది ఎవరు? అనే చర్చ నడుస్తుంది.. కానీ, దీనికి పూర్తి భిన్నమైన వాతావరణం నెలకొంది.ఐపీఎల్ ప్లే ఆఫ్స్ కు చేరేది ఎవరో ప్రస్తుతం ఓ అంచనా వచ్చేసింది. 14 మ్యాచ్ లకు గాను కనీసం 8 మ్యాచ్ లు గెలిచిన జట్లు ప్లే ఆఫ్స్ కు వెళ్తాయి. ఈ లెక్కన ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ).. 8 మ్యాచ్ లకు గాను ఆరు విజయాలు సాధించి 12 పాయింట్లతో ఉన్నాయి. ఈ మూడు జట్లు 6 మ్యాచ్ లలో కనీసం రెండు గెలిచినా చాలు ప్లేఆఫ్స్ నకు వెళ్లడం ఖాయం.

ఐదుసార్లు చాంపియన్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే), రెండుసార్లు టైటిల్ కొట్టిన సన్ రైజర్స్ (ఎస్ఆర్ హెచ్) మాత్రం ఈసారి లీగ్ లో దారుణ ప్రదర్శన కనబరుస్తున్నాయి. 8 మ్యాచ్ లకు కేవలం రెండు మ్యాచ్ లు మాత్రమే గెలిచాయి. నాలుగు పాయింట్లతో ఉన్నాయి.

తాజాగా ముంబై చేతిలో పరాజయం పాలైన ఈ రెండు జట్లు శుక్రవారం చెన్నైలోని చెపాక్ మైదానంలో తలపడనున్నాయి. పాయింట్ల పట్టికలో చెన్నై –1.392 అట్టడుగున ఉండగా.. సన్ రైజర్స్ 9వ స్థానంలో (రన్ రేట్ –1.361) ఉంది.


ఏ జట్టు గెలిచినా ఉపయోగం లేదు.. పాయింట్లతో ఒరిగేదేమీ లేదు.. బహుశా ప్రస్తుత ఐపీఎల్ లో అత్యంత అనాసక్తికర మ్యాచ్ ఇదేనేమో? దీన్నిబట్టే ఓ నెటిజన్.. "కప్ కోసం పోటాపోటీగా ఆడే జట్లను చూసుంటారు. ఈ రోజు 10వ స్థానం కోసం హెూరాహెూరీగా తలపడే టీమ్స్ ను చూస్తున్నాం" అంటూ ట్వీట్ చేశాడు.

## మీరు ఇలా ఐటీఆర్ దాఖలు చేస్తున్నారా




మీరు పాత పన్ను విధానంలో ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేస్తుంటే, పన్ను వాపసును తప్పుగా క్లెయిమ్ చేస్తుంటే జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే దీనిపై ఆదాయపు పన్ను శాఖ కఠిన చర్యలు తీసుకోబోతోంది. ఇలాంటి మోసాలను గుర్తించేందుకు %ూ×% టెక్నాలజీ సహాయం తీసుకుంటున్నారు. ఆదాయపు పన్ను శాఖ ప్రకారం.. అలా చేయడం చట్టవిరుద్ధం మాత్రమే కాదు, 200 శాతం వరకు జరిమానా, వడ్డీ, జైలు శిక్ష కూడా విధించవచ్చు.పాత పన్ను విధానంలో తప్పుడు తగ్గింపులు లేదా మినహాయింపులను చూపడం ద్వారా కొంతమంది జీతాలు పొందే ఉద్యోగులు వాపసులను క్లెయిమ్ చేస్తున్నారని ఆదాయపు పన్ను శాఖ ఇటీవల ఒక అవగాహన బుక్‌లెట్‌లో పేర్కొంది. ఇది టీడీఎస్ తర్వాత కూడా జరుగుతోంది, అయితే దాని డాక్యుమెంటరీ రుజువు అందుబాటులో లేదు.ఫారమ్ 12 ని బాధ్యతాయుతంగా పూరించండి:పాత పన్ను విధానంలో యజమాని ఫారం 12 ద్వారా ఉద్యోగి నుండి తగ్గింపులు, మినహాయింపులపై సమాచారాన్ని పొందవలసి ఉండేది. దీనితో పాటు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించడం కూడా తప్పనిసరి. దీని ఆధారంగా యజమాని తగ్గిస్తాడు.

## పవర్‌ఫుల్ బ్యాటరీ, అద్భుతమైన కెమెరాతో రియల్‌మీ



ప్రస్తుతం టెక్ ప్రపంచంలో బడ్జెట్ ఫోన్‌ల యుగం నడుస్తోంది. కొన్ని రోజుల క్రితం మోటరోలా మార్కెట్లో గొప్ప ఫీచర్లతో కూడిన బడ్జెట్ ఫోన్‌ను విడుదల చేసింది. ఈ ఎపిసోడ్‌లో ఇప్పుడు రియల్‌మే తన తాజా బడ్జెట్ స్మార్ట్‌ఫోన్ రియల్‌మే 14 భారతదేశంలో విడుదల చేసింది. ఇది పెద్ద 6000 బ్యాటరీ, 50–మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరా, 6.67–అంగుళాల కలిగి ఉంది. ఇలాంటి అనేక ఫీచర్లు జోడించారు. దాని ధర మార్కెట్లో లభ్యత తేదీ, అన్ని ఫీచర్స్ గురించి తెలుసుకుందాం. భారతదేశంలో రెండు స్టోరేజ్ వేరియంట్‌లతో ప్రారంభించింది. 8 వేరియంట్ ధర రూ.17,999 కాగా, హై–ఎండ్ మోడల్ ధర రూ.19,999. దీనితో పాటు స్మార్ట్‌ఫోన్ మూడు కలర్స్‌లో అందుబాటులో ఉన్నాయి.

## మీ జీమెయిల్‌పై హ్యాకర్ల దృష్టి యూజర్లకు గూగుల్ కీలక హెచ్చరిక




జీమెయిల్ లోని కొన్ని సాంకేతిక లోపాలను క్యాష్ చేసుకున్న సైబర్ నెరగాళ్లు దాడులకు పాల్పడినట్లు తాము గుర్తించినట్లు పేర్కొంది. గూగుల్ ఫోన్ కాల్స్, ఫాలో అప్ ఈ–మెయిల్స్ మీరు గుర్తించలేని విధంగా వారు ఏఐ సాయంతో పంపిస్తున్నారని, వినియో గదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిషింగ్ లింక్ లపై క్లిక్ చేయొద్దని హెచ్చరించింది. జీమెయిల్ పై సైబర్ దాడిని గుర్తించిన గూగుల్ వెంటనే సెక్యూరిటీ అప్ డేట్ ను రిలీజ్ చేసింది. వెంటనే జీమెయిల్ యూజర్లు తమ పాస్ వర్డ్ లను వాడటం మానేయాలని సూచించింది. పాస్ వర్డ్ ఛేంజ్ చేసుకోవాలని సూచించింది.స్కామ్ ఏంటంటే..?కొన్ని ఆన్ లైన్ రిపోర్టుల ప్రకారం సైబర్ నేరగాళ్లు జీమెయిల్ అకౌంట్లను హ్యాక్ చేసి, పాస్ వర్డ్ లను, పాస్ వర్డ్ రికవరీ ఆప్షన్లను మార్చేస్తున్నారు. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ డేంజరస్ లింక్ లపై క్లిక్ చేయొద్దని గూగుల్ హెచ్చరించింది. అయితే ఒకవేళ మీ పాస్ వర్డ్ మారిపోయినా.. రికవరీ ఫోన్ నంబర్ లేదా.. రికవరీ ఈ–మెయిల్ ద్వారా దానిని సెట్ అప్ చేయొచ్చని సూచించింది.ఎలా బయటపడిందంటే..ఈ సైబర్ దాడి ముందుగా ఈ డెవలపర్ పై జరిగింది. తన అకౌంట్ కు లీగల్ నోటీసు జారీ అయ్యిందని పేర్కొంటూ గూగుల్ నుంచి ఈ మెయిల్ వచ్చిందని, ఆ మెయల్ కింద నో రిప్లై అని కూడా రావడంతో అచ్చం ఈమెయిల్ అధికారిక మెయిల్ అనే ఆ డెవలపర్ అనుకున్నారు.

## జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్, సముద్ర తీరం, కొండల నడుమ కుమ్టాలో భారీ సెట్టింగ్






ప్రశాంత్ నీల్, జూ. ఎన్టీఆర్ కాంబినేషన్ మూవీకి, షూటింగ్ లొకేషన్ దొరికింది. కర్నాటకలోని కుమ్టా ధారేశ్వర సమీపంలోని రామనగిండి సముద్ర తీరంలో వారు స్టే చేశారు. ఈ ఇద్దరి కాంబినేషన్ లో రాబోతున్న పాన్ ఇండియా సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ పాన్ వరల్డ్ సినిమా షూటింగ్ ఉత్తర కన్నడ సముద్ర తీరంలో జరుగుతోంది. నిర్మానుష్యంగా ఉన్న రామనగిండి సముద్ర తీరంలో ఈ సినిమా కోసం భారీ సెట్ నిర్మించారు. పెద్ద తుపాకులు, ఇల్లు, హెలికాప్టర్, రైలు సెట్లు వేశారు. ప్రతిరోజూ ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిరంతరంగా షూటింగ్ జరుగుతోంది. ఇంకా చాలా రోజులు ఇక్కడ షూటింగ్ జరుగుతుందని తెలుస్తోంది.ఎన్నో ప్రదేశాలు వెతికిన తర్వాత ప్రశాంత్ నీల్ బృందానికి కుమ్టా ధారేశ్వర రామనగిండి బాగా నచ్చింది. విశాలమైన సముద్ర తీరం, పక్కనే పచ్చని కొండలు, జనసందోహం లేని ప్రశాంతమైన ప్రదేశం ఇది. ఈ కొండ కిందనే ఇప్పుడు భారీ సెట్ వేశారు.సుమారు ఒక నెల నుండి ఇక్కడ సెట్ వేసే పని జరుగుతోంది. ఇప్పుడు షూటింగ్ సూపర్ ఫాస్ట్ గా చేస్తున్నారు టీమ్. ఇక ఈసినిమాకు సంబంధించిన క్లైమాక్స్ సీన్ తో పాటు రెండు పాటల షూటింగ్ కూడా ఇక్కడే జరుగుతుందని సమాచారం.ఈ సినిమా కోసం జూనియర్ ఎన్టీఆర్ గత ఐదు నెలల్లో 18 కిలోల బరువు తగ్గి పాత్రకు సిద్ధమయ్యారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను వచ్చే ఏడాది మిడ్ వరకూ రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది.

## ప్రియదర్శి 'సారంగపాణి జాతకం' మూవీ రివ్యూ, రేటింగ్




యంగ్ హీరో ప్రియదర్శి నటించిన లేటెస్ట్ మూవీ 'సారంగపాణి జాతకం'. కమెడియన్ గా కెరీర్ ప్రారంభించిన ప్రియదర్శి ప్రస్తుతం టాలీవుడ్ లో బిజీ హీరోగా మారిపోయారు. నెలన్నర వ్యవధిలో ప్రియదర్శి నుంచి వస్తున్న రెండవ చిత్రం సారం గపాణి జాతకం. మార్చిలో ప్రియదర్శి కోర్ట్ చిత్రంలో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. దీనితో సారంగపాణి జాతకం చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. మోహన్ కృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రియదర్శికి జోడిగా రూప కొడువాయుర్ నటించారు. వెన్నెల కిషోర్, శ్రీనివాస్ అవసరాల, వైవా హర్ష, తనికెళ్ళ భరణి లాంటి నటులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రంలో ప్రియదర్శి జాతకాల పిచ్చి ఉండే యువకుడిగా నటించారు. వినోదం ప్రధానంగా రూపొందిన ఈ చిత్రం నేడు ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సారంగపాణి జాతకం చిత్రం ప్రేక్షకులని మెప్పించే విధంగా ఉందా, ఎంతమేరకు నవ్వించగలిగారు లాంటి విషయాలు రివ్యూలో తెలుసుకుందాం. సారంగపాణి(ప్రియదర్శి) కార్ సేల్స్ మ్యాన్ గా పనిచేస్తుంటాడు. అతడికి మైథిలి (రూప కొడువాయుర్) అనే అమ్మాయి మేనేజర్ గా ఉంటారు. మైథిలి అంటే సారంగపాణికి ప్రేమ ఉంటుంది. ఆమె ప్రాక్టికల్ గా, లాజికల్ గా ఉండే అమ్మాయి. సారంగపాణికి మాత్రం జాతకాలంటే పిచ్చి ఉంటుంది. మైథిలి కూడా సారంగపాణిని ప్రేమిస్తుంది. దీనితో ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అవుతారు. నిశ్చితార్థం జరుగుతుంది.

## కశ్మీర్‌లో సినిమా షూటింగ్‌లు రద్దు.. ఆ అందాలు ఇప్పట్లో చూడటం కష్టమే



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఘటనపై దేశంలోని ప్రతి పౌరుడు, కేంద్ర ప్రభుత్వం కూడా ఎంతో ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం కశ్మీర్‌లో ఆర్మీ వర్సెస్ తీవ్రవాదులు అన్నట్లు మారిపోయింది. ఈ దాడులు ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో సినిమా షూటింగ్‌ల కోసం ఇప్పటికే ప్లాన్ చేసుకున్న దర్శకులు, నిర్మాతలు వారి ప్లాన్‌ను మార్చేసుకున్నారు. కశ్మీర్‌లోని లోయలు అక్కడి సహజ సిద్ధ అందాలు అందరినీ ఆకర్షిస్తాయి. ఈ నేపథ్యంలో పెద్దఎత్తున సినిమా షూటింగ్‌లు అక్కడ జరుగుతుంటాయి. ఈ సమ్మర్ రెండు నెలలుపాటు నిరివిరామంగా పలు సినిమాల షూగింగ్‌లు జరిపించేలా పలువురు నిర్మాతలు ప్లాన్ చేశారు. ఇక తాజాగా ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో వాటిని పూర్తిగా రద్దు చేసుకున్నారు. ఇప్పటికే జమ్మూకశ్మీర్ నుంచి సుమారు 3వేల మంది పర్యాటకులు వారి ఇళ్లకు చేరుకున్నారు. చాలా మంది వెళ్లాలనుకున్న వారు తమ ప్రయాణాలను రద్దు చేసుకున్నారు. టాలీవుడ్ విషయంలో కూడా ఇదే పరిస్థితి, రాబోయే రెండు నెలలపాటు కాశ్మీర్‌లో జరగాల్సిన షూటింగులు రద్దు చేసుకున్నారు. పహల్గామ్, సమీపంలోని ప్రాంతాలలో కొన్ని సినిమాలకు షూటింగ్‌లు ప్లాన్ చేసుకోవగా.. కానీ ఉగ్రవాద దాడి నేపథ్యంలో వాటిని పూర్తి రద్దు చేసుకున్నారు. తెలుగు ఇండస్ట్రీకి చెందిన ఓ బడా హీరో సినిమా కూడా జమ్మూ కశ్మీర్‌లో చిత్రీకరించాల్సి ఉండగా..

## సాయి పల్లవి పై భారీగా ట్రోలింగ్, పహల్గాం ఉగ్రదాడిపై హీరోయిన్ ట్వీట్, మండిపడుతున్న నెటిజన్లు



కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై హీరోయిన్ సాయి పల్లవి చేసిన ట్వీట్ పెద్ద దుమారం రేపింది. నెటిజన్లుపెద్ద ఎత్తున సాయి పల్లవిపై విమర్శలు చేస్తున్నారు. ఇంతకీ ఆమె ఏం ట్వీట్ చేసింది. ? ఎందుకు విమర్శలు వస్తున్నాయి.? ట్వీట్‌లో ఆమె, 'పహల్గాం దాడి బాధ, భయం నాకు బాధ కలిగించింది. చరిత్రలో జరిగిన దారుణాల గురించి తెలిసినా, ఇలాంటి అమానుష చర్యలు చూస్తుంటే ఏమీ మారలేదనిపిస్తుంది. ఆ మృగసమూహం (ఉగ్రవాదులు) మిగిలిన చిన్న ఆశను కూడా నాశనం చేసింది' అని పేర్కొన్నారు.ట్వీట్‌ను కొందరు నెటిజన్లు ప్రశంసించగా, మరికొందరు ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ విమర్శించారు. సోషల్ మీడియాలో సాయి పల్లవిపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ ఘటన ఆమె సామాజిక బాధ్యతపై చర్చను లేవనెత్తింది. తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఆమెకు ఉన్నప్పటికీ, బహిరంగంగా మాట్లాడేటప్పుడు పర్యవసానాల గురించి ఆలోచించాలని కొందరు అభిప్రాయపడ్డారు.గతంలో కాశ్మీరీ పండిట్ల హత్యలను, పశువుల అక్రమ రవాణాదారుల హత్యలను పోల్చినందుకు సాయి పల్లవి విమర్శలను ఎదుర్కొంది. తన వ్యాఖ్యలకు వివరణ ఇస్తూ, 'మతం పేరుతో జరిగే ఏ హింసనైనా నేను ఖండిస్తున్నాను. హింస ఏ రూపంలోనైనా తప్పు' అని ఆమె చెప్పింది. 2022లో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో, 'పాకిస్థాన్‌లోని ప్రజలు మన సైన్యాన్ని ఉగ్రవాద సంస్థగా భావిస్తారు. కానీ మన దృష్టిలో వారే ఉగ్రవాదులు. కాబట్టి, దృక్కోణం మారుతుంది. మనం హింసను అర్థం చేసుకోలేదు' అని ఆమె వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలకు దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. శత్రు దేశ సైన్యంపై దయ చూపకూడదని, వారు మన దేశ శత్రువులని చాలామంది సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు.ఇప్పుడు, కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని సాయి పల్లవి తీవ్రంగా ఖండించి, మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఆమె గత వ్యాఖ్యలను గుర్తుచేసుకుంటూ అనే హ్యాష్‌ట్యాగ్‌ను ట్రెండ్ చేస్తున్నారు. దీంతో ఆమె భవిష్యత్ సినిమాలపై ప్రభావం పడుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది.

## తినడానికి తిండి లేక పస్తులున్నా, జబర్దస్త్ చమ్మక్ చంద్ర నవ్వుల వెనుక విషాద కథ



బుల్లితెరపై చిన్నస్థాయి నుంచి స్టార్ కమెడియన్ గా పేరు తెచ్చుకున్నాడు చమ్మకు చంద్ర. ప్రస్తుతం వరుస అవకాశాలతో హాస్య నటుడిగా బిజీ అయిపోయాడు చమ్మక్ చంద్ర, జబర్దస్త్'తో పాపులర్ అయిన చంద్ర.. ప్రస్తుతం కంప్లీట్ గా సినిమాలపైనే ఫోకస్ పెడుతూ వచ్చాడు. అయితే చంద్ర ఈ స్థాయికి రావడానికి చాలా కష్టాలు పడ్డాడు, ఎన్నో ఇబ్బందులు ఫేస్ చేశాడు. రీసెంట్ గా చంద్ర ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, తన కెరియర్ కి సంబంధించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించాడు. చంద్రా మాట్లాడుతూ..మాది చాలా పేద కుటుంబం.. హైదరాబాద్ వచ్చిన తరువాత ఇంటి నుంచి ఏదో పంపిస్తారనే ఆశ లేదు. అందువలన సిటీలో నా కష్టాలు నేను పడేవాడిని, అవకాశాల కోసం తిరుగుతున్నప్పుడు తిని తినక చాలా కష్టాలు అనుభవించాను. జబర్దస్త్'కి ముందు సినిమాలలో చిన్న చిన్న వేషాలు వేస్తున్నా కష్టాలు తీరలేదు. అప్పట్లో కేజీ బియ్యం 10 రూపాయలు ఉండేవి. అందువలన నేను ఆ 10 రూపాయలతో 3 కేజీల నూకలు కొనుక్కునే వాడిని.

ఆ మూడు కేజీలు పొదుపుగా వాడుకునేవాడిని అన్నారు.ఇక ఆ కష్టాలు పడలేక ఒక్కోసారి మా ఊరుకు వెళ్లిపోదామని అనిపించేది. కానీ ఊళ్లో వాళ్లు వెక్కిరిస్తారని భయం వేసింది, పట్టుదల పెరిగింది. అందుకే ఆ పనిచేయలేకపోయాను. ఆ అవమానం కంటే ఇక్కడ ఇబ్బందులే బెటర్ అనుకునేవాడిని" అలానే నెట్టుకొస్తూ.. చిన్న చిన్న వేశాలు వేసుకుంటూ కాలం గడిపాను అని అన్నారు చంద్ర. " ఇండస్ట్రీలో నాకు తెలిసినవాళ్లెవరూ లేరు. ఎవరైనా ఎంకరేజ్ చేస్తారో లేదో కూడా తెలియదు. అయినా మొండిగా వచ్చేశాను. జేబులో డబ్బులు లేకపోయినా నిరాశపడకుండా ప్రయత్నాలు చేశాను. ఒకసారి వెనక్కి వెళితే నేనేనా ఇన్ని కష్టాలు పడింది .. నేనేనా ఇక్కడివరకూ వచ్చింది అనిపిస్తూ ఉంటుంది. అప్పుడు పడిన కష్టాలు ఇప్పుడు నాకు చాలా గొప్ప జ్ఞాపకాలుగా అనిపిస్తున్నాయి. నేను అనుకున్నది కొంతవరకూ సాధించగలిగాననే సంతోషం ఉంది" అని చంద్ర అప్పటి రోజులు గుర్తు చేసుకున్నారు.

## "చౌర్య పాఠం" సినిమా రివ్యూ.. క్షణ క్షణం ఉత్కంఠ





తెలుగులో వినూత్న సినిమాలకు ఎప్పుడు ఆదరణ ఉంటుందనే విషయం తెలిసిందే. కంటెంట్ బాగుంటే పరభాష సినిమాలను నెత్తిన పెట్టుకు ఒంటారు ప్రేక్షకులు. అలాంటిది తెలుగులో కొత్తదనంతో సినిమాలు వస్తే అసలు వదిలిపెట్టారు. ఆ కోవాలో వచ్చిన సినిమానే "చౌర్య పాఠం". టైటిల్ దగ్గర నుంచి టీజర్, ట్రైలర్ ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. "చౌర్య పాఠం" నిఖిల్ గొల్లమారి దర్శకత్వంలో వచ్చిన క్రైమ్ కామెడీ థ్రిల్లర్. ఈ సినిమాలో ఇంద్ర రామ్ హీరోగా పరిచయం అవుతుండగా, పాయల్ రాధాకృష్ణ హీరోయిన్‌గా నటించారు. రాజీవ్ కనకాల, మాస్ట్ అలీ వంటి నటులు ముఖ్యమైన పాత్రల్లో కనిపించనున్నారు. దర్శకుడు త్రినాథ రావు నక్కిన ఈ చిత్రాన్ని నిర్మించారు. కామెడీ క్రైమ్ నేపథ్యంలో సాగిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. మరి ఈ సినిమా ఎలా ఉందో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం .కథ: నలుగురు దారితప్పిన వ్యక్తులు నేరాలు లేని ధనపల్లి అనే గ్రామంలో దోపిడీ చేయడానికి ఒక పథకం వేస్తారు. వారి ప్రయత్నాలు ఎలాంటి మలుపులు తిరిగాయి, ఆ గ్రామంలో వారికి ఎలాంటి రహస్యాలు ఎదురయ్యాయి అనేది కథాంశం. వాస్తవ సంఘటనల స్ఫూర్తితో ఈ కథను రూపొందించినట్లు తెలుస్తోంది.కథాంశం మరియు దర్శకత్వం: క్రైమ్ కామెడీ జానర్‌లో తెరకెక్కిన ఈ సినిమా ఆసక్తికరమైన కథాంశంతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఒక ప్రశాంతమైన గ్రామంలో చోరీ చేయడానికి ప్రయత్నించే వారి ప్రయత్నాలు ఫన్నీగా ఉండొచ్చు. కొత్త దర్శకుడు నిఖిల్ గొల్లమారి తన విజన్‌ను తెరపై ఎలా చూపించారనేది చూడాలి.నటీనటుల ప్రదర్శన: హీరోగా పరిచయమవుతున్న ఇంద్ర రామ్ ఎనర్జిటిక్‌గా కనిపించాడని టీజర్ మరియు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. పాయల్ రాధాకృష్ణ తన పాత్రకు న్యాయం చేసిందని భావిస్తున్నారు. రాజీవ్ కనకాల వంటి అనుభవజ్ఞులైన నటులు సినిమాకు మరింత బలాన్ని చేకూర్చవచ్చు.

## ఆ హీరోతో జరిగిన సంఘటనే నా జీవితానికి మచ్చ, నా పాటకి చాలా మంది నటులు అన్యాయం చేశారు..



గాన గంధర్వుడిగా గుర్తింపు పొందిన లెజెండ్రీ సింగర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తన కెరీర్ లో 40 వేలపైగా పాటలు పాడారు. అన్ని భాషల్లో బాలు పాడిన పాటలు పాపులర్ అయ్యాయి. చాలా కాలం పాటు బాలు ఇండియాలో టాప్ సింగర్ గా రాణించారు. బాలసుబ్రహ్మణ్యం ఎన్టీఆర్, ఏఎన్నార్ హయాం నుంచి పవన్, మహేష్ లాంటి హీరోల వరకు తన పాటలతో అలరించారు. ఎస్పీ బాలు తన కెరీర్ లో జరిగిన సంఘటనలను ఓ ఇంటర్వ్యూలో వివరించారు. నా కెరీర్ లో నేను అతి కొద్దిమంది నటులకు మాత్రమే గొంతు మార్చి పాడవలసి వచ్చింది. ఎన్టీఆర్, ఏఎన్నార్ లకు గొంతు మార్చి పాడేందుకు చాలా ఇబ్బంది పడ్డాను. అప్పటివరకు ఎన్టీఆర్, ఏఎన్నార్ పాటలలో ఘంటసాల గారి గొంతు జనాలకు బాగా అలవాటు అయిపోయింది. ఆ తర్వాత నేను పాడుతుంటే ఎన్టీఆర్, ఏఎన్నార్ గొంతుకు మ్యాచ్ అయ్యేది కాదు. దీనితో గొంతు మార్చి పాడేందుకు శ్రమించాను. కొన్ని రోజుల తర్వాత నాకు గ్రిప్ దొరికింది అని ఎస్పీ బాలు అన్నారు. రాజబాబు, అల్లు రామలింగయ్య లాంటి కమెడియన్లకు వారిని ఇమిటేట్ చేస్తూ ట్రై చేసేవాడిని. నాగార్జున విషయానికి వస్తే మన్మథుడు చిత్రంలో కొన్నిసార్లు మిమిక్రీ చేయాల్సి వచ్చేది. ఎందుకంటే అక్కడ చెబుతున్నది నాగార్జునే అని జనాలు నమ్మాలి. వద్దురా సోదరా సాంగ్ లో శివ అని నా ఫ్రెండ్, కాలేజీలో వాడు గ్రీకు వీరుడు అంటూ పాట మధ్యలో నాగార్జునని మిమిక్రీ చేయాల్సి వచ్చింది.చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ లకు పాడేసమయంలో ఎలాంటి ఇబ్బంది రాలేదు.

## అతనితో నా బంధం ప్రత్యేకం..సమంత ఓపెన్ కామెంట్స్



'ఏమాయ చేశావే' సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయిన సమంత.. మహేష్ బాబుతో నటించిన 'దూకుడు' సినిమాతో స్టార్ హీరోయిన్ హోదా సంపాదించింది. అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా సమంత ఎదిగారు. ఎన్టీఆర్, మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి హీరోలతో సమంత నటించారు. ఇదే సమయంలో తమిళంలో కూడా నటించి మంచి గుర్తింపు దక్కించుకున్నారు. అయితే ఆమె వైవాహిక జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంది. సమంత హీరో నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.పెళ్లైన కొన్నాళ్లకే వీరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఈ జంట విడాకులు తీసుకున్నారు.ఇదే సమయంలో సమంత కొంతకాలం మయసైటీస్ అనే వ్యాధితో బాధపడ్డారు. ఆర్యోగం సహకరించక పోవడంతో సమంత సినిమాలు చేయడం తగ్గించింది. నాగచైత్యన్యతో విడిపోయిన తరువాత చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తుందామె. విజయ్ దేవరకొండతో కలిసి నటించిన 'ఖుషి' తరువాత ఆమె మళ్లీ వెండితెర మీద కనిపించింది లేదు. బాలీవుడ్ వెబ్ సిరీస్‌లో మాత్రం ఆమె కనిపించారు.ఈ క్రమంలోనే బాలీవుడ్ 'సిటాడెల్ (హనీ, బన్నీ)' అనే వెబ్ సిరీస్‌లో నటించారు.ఈ వెబ్ సిరీస్‌లో వరుణ్ ధావన్ హీరోగా నటించాడు.ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది. హీరో వరుణ్ ధావన్‌తో ఘాటైన లిప్ లాక్ సన్నివేశాల్లో సమంత నటించారు. ప్రస్తుతం సమంత చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి.సమంత నిర్మాతగా కూడా మారబోతున్నారు. ఆమె నిర్మాతగా ఓ సినిమా తెరకెక్కుతుంది. ఇదిలా ఉంటే తాజాగా సమంత ఓ వ్యక్తి గురించి చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com